ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
మంగళవారం 22 ఆగస్టు 2017 | 16



టీడీపీ అభ్యర్థికి తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళలు

ఇంకొక్క రోజు



నంద్యాలలో టీడీపీ ప్రచార ర్యాలీ

పోలింగ్‌కు సర్వం సిద్ధం

భారీగా బందోబస్తు

అడుగడుగునా నిఘా

పారా మిలటరీ దళాల మోహరింపు

ముగ్గురు ప్రత్యేక పరిశీలకుల పర్యవేక్షణ

మొత్తం ఓటర్లు 2,19,108 మంది

నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ రేపే

ముగిసిన ప్రచార పర్వం

వ్యూహాలకు పదును పెడుతున్న ఇరుపార్టీల నాయకులు

అసంతృప్తిగా ఉన్న కిందిస్థాయి నాయకులకు ఆఫర్లే ఆఫర్లు

నంద్యాలను వీడిన జిల్లాయేతర నాయకులు, కార్యకర్తలు

పొరుగు జిల్లాలోని సరిహద్దు పట్టణాలు, గ్రామాల్లో మకాం

అక్కడి నుంచే వ్యూహాల అమలు

ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్

ప్రచారపర్వం ముగిసింది. మైకులు మూగబోయాయి. స్థానికేతర నాయకులు నంద్యాల వదిలి వెళ్లారు. ఈవీఎంల్లో తీర్పు నిక్షిప్తం అయ్యేందుకు ఒక్క రోజే సమయం. ఓటర్ల మదిలో ఏముందో..? ఎవరికి ఓటు వేస్తారో? మన గుర్తుపైనే మీట నొక్కుతారా..? ప్రధాన పార్టీల అభ్యర్థులు, నాయకుల్లోని టెన్షన్ ఇది. కొందరినైనా తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రలోభాలకు తెర తీశారు. ఈ ఒక్క రోజులో ఏం జరుగుతుందో చూద్దామంటూ ముఖ్య నాయకులు సరిహద్దు గ్రామాల్లో తిష్ట వేశారు. 7

పకడ్బందీగా ఎన్నికల విధులు

స్వేచ్ఛగా ఓటు వేయాలి

ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ

వివరాలు 2, 16లో..




6

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు

ప్రశాంతతకు భంగం కలిగించారు.. ఓట్ల కోసం రూ.కోట్లు కుమ్మరించారు

చంద్రబాబు, జగన్‌ను తరిమికొట్టండి.. పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి పిలుపు

నంద్యాలలో కాంగ్రెస్ భారీ ర్యాలీ.. తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు

విశ్వసనీయత

కలిగి ఉండాలి

ఒక్క హామీ నెరవేర్చని సీఎం

వైసీపీ అధ్యక్షుడు జగన్

2




కన్నీటి వీడ్కోలు

3 అశ్రునయనాల మధ్య కుమార్‌గౌడ్ అంత్యక్రియలు

భారీగా తరలివచ్చిన నాయకులు

నేటి నుంచి సబ్సిడీ

విత్తనాల పంపిణీ

వివరాలు 14లో..

కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

- కట్టమంచి పాఠశాలను సీజ్ చేసి.. అధినేతను అరెస్టు చేయాలి
- విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్
- శ్రీనివాసరెడ్డిపై దాడి చేసిన నాయకులను అరెస్టు చేయాలి
- రెడ్ల యువజన సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ
- ఇరు వర్గాల మధ్య వాగ్వాదం, ఘర్షణ


కలెక్టరేట్ వద్ద విద్యార్థి సంఘాలు, రెడ్ల సంఘం గొడవ, అడ్డుకుంటున్న పోలీసులు

కర్నూలు (కలెక్టరేట్): కట్టమంచి రామలింగా రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్యపై కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై సోమవారం కలెక్టరేట్ వద్ద విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రీతిబాయి తల్లిదండ్రులు, టీఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాల నాయకులు కట్టమంచి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని, పాఠశాల అధినేత జనార్దనరెడ్డిని అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. అదే సమయంలో రెడ్ల యువజన సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో పోటీ ఆందోళన చేపట్టారు. విద్యార్థి సంఘం నాయకుల దాడిలో గాయపడిన ఆంధ్రప్రదేశ్ అన్-ఎయిడెడ్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డికి మద్దతుగా నగరంలో ర్యాలీ చేపట్టారు. వినాయకఘాట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ శ్రీనివాసరెడ్డిపై దాడికి పాల్పడిన విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేయాలంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్‌కు చేరు కుంది. వారికీ, విద్యార్థి సంఘం నాయకులకు మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు జోక్యంతో సమస్య పరిష్కారమైంది. విద్యార్థి సంఘం నాయకులను అడ్డుకొని రెడ్ల యువజన సంక్షేమ సమాఖ్య నాయ కులను జేసీ-2 రామస్వామికి వినతిపత్రం ఇచ్చేందుకు కలెక్టరేట్‌లోకి అనుమతించారు. రెడ్ల యువజన సంక్షేమ సమాఖ్య నాయకులు జేసీ-2 రామస్వామికి వినతిపత్రం సమర్పించి బయటకు వచ్చే సమయంలో ఇరువర్గాల మధ్య మరోసారి ఘర్షణ తలెత్తింది. ఈ సమయంలో భజరంగదళ్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, కె.వి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధ్యక్షుడు కె.వి.సుబ్బారెడ్డి తదితరులపై విద్యార్థి సంఘం నాయకులు దాడి చేశారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకో వడంతో సమస్య సర్దుమనిగింది. చివరకు ఇరువర్గాల వారు పోలీస్టేషన్‌లో కేసులు నమోదు చేసుకున్నారు.

ప్రైవేటు పాఠశాలల బంద్ విజయవంతం

కర్నూలు(ఎడ్యుకేషన్): కర్నూలు జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సం ఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాలు చేసిన దాడికి నిరసనగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘాలు చేపట్టిన పాఠశాలల బంద్ విజయవంతంగా ముగిసిం ది. ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా సెలవును ప్రకటించి బంద్‌కు మద్దతును ప్రకటించాయి. విద్యార్థి సంఘాలు కూడా విద్యా సంస్థల బంద్‌కు పిలుపు ఇచ్చాయి. ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్, ఎస్పీని కలిసి విద్యార్థి సంఘాలపైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రెడ్ల సంఘం నాయకులు

ప్రీతిబాయి మృతిపై కమిటీ విచారణ

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో ఈనెల 19వ తేదీన విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్యపై త్రిసభ్య కమిటీ విచారణ ప్రారంభించింది. సోమవారం ఉదయం దిన్నెదేవరపాడులోని కట్టమంచి రెసిడెన్షియల్ పాఠశాలకు త్రీసభ్య కమిటీ సభ్యులు కర్నూలు డివిజన్ ఆర్డీఓ వుస్సేన్ సాహెబ్, జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరాసుల్తానా, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకుడు యు.ప్రసాద్‌రావు వెళ్లారు. పాఠశాలలో ప్రీతిబాయి ఉండే డార్మిటరీలోని గదికి వెళ్లి పరిశీలించారు. సహచర విద్యార్థులను, ఉపాధ్యాయులను సంఘటన గురించి వివరాలు అడిగారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులు రాజునాయక్, పార్వతిని విచారించారు. వారి నుంచి రాతపూర్వకంగా ఫిర్యాదు తీసుకున్నారు. నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

విద్యార్థిని మృతికి చింతిస్తున్నాం

24న రాష్ట్ర వ్యాప్త బంద్

24 గంటల్లోపు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయాలి

ఆంధ్రప్రదేశ్ అన్-ఎయిడెడ్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ప్రైవేటు విద్యా సంస్థల రాష్ట్ర నాయకుడు పుల్లయ్య

కర్నూలు (కలెక్టరేట్): కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. ఆమె మృతికి విచారిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అన్-ఎయిడెడ్ పాఠశాలల సంఘం రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య అన్నారు. ప్రీతిబాయి తల్లిదండ్రులను పరామర్శించేందుకు వచ్చిన ప్రైవేట్ విద్యా సంస్థల సంఘం నాయకులపై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయ కులు నానా దుర్భాషలాడటం, భౌతికదాడులకు పాల్పడటం అన్యాయమని అన్నారు. దాడి చేసిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టులు చేయకపోవడం బాధాకర మన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్-2 రామస్వామికి వినతిపత్రం సమర్పించారు. ఈనెల 24న రాష్ట్ర వ్యాప్త బంద్ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. శ్రీనివాసరెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అన్-ఎయిడెడ్ పాఠశాలల సంఘం నాయకుడు వాసుదేవయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ అన్-ఎయిడెడ్ పాఠశాలల సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు మాట్లాడుతూ తాము చందాలు ఇస్తేనే విద్యార్థి సంఘాలకు మనుగడ అని, అలాంటి సంఘాలు ఇలా దాడులు చేయడం హేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్, సెయింట్ జోసఫ్ విద్యాసంస్థల అనూఫ్, రవీంద్ర పాఠశాల కరస్పాండెంట్ పీవీ సుబ్బయ్య పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి: కలెక్టర్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నిక నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ తెలిపారు. సోమవారం నంద్యాలలోని ఆర్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 255 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కేంద్రాలను 20 క్లస్టర్లుగా విభజించి ఒక్కో క్లస్టర్‌కు ఒక జిల్లా స్థాయి అధికారిని ఎన్నికల పరిశీలకుడిగా నియమించామని చెప్పారు. పోలింగ్ మొత్తం వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని అన్నారు. పోలింగ్‌లో ఓటరు స్వేచ్ఛాయుతంగా ఓటు వేయాలని కోరారు. 74 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని, వీటితో పాటు గోస్పాడు మండలంలోని యాళ్లూరు, జిల్లెళ్ల, దీబగుంట్ల, సాంబవరం, నంద్యాల మండలంలో కొత్తపల్లి పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి అక్కడ ప్రత్యేక పోలీసు స్టేషన్‌లను ఏర్పాటు చేసి ఒక తహసీల్దార్‌ను నియమించామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కేంద్రం నుంచి 6 కంపెనీ పోలీసుల బలగాలను, రాష్ట్రం నుంచి 25 కంపెనీ బలగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 23వ తేదీ బుధవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. మొత్తం 2,18,855 ఓటర్లకు గాను 2,03,157 మందికి ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేశామన్నారు. మిగిలిన 15,707 మందికి ఓటర్ స్లిప్‌లు రాలేదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఏదైనా తమ గుర్తింపు కార్డును చూపించి ఓటు వేయవచ్చని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు రూ.64.05 లక్షలు, పోలీసు, ఎస్ఎస్‌టీ టీమ్ చెక్ పోస్టుల వద్ద రూ.27.78 లక్షలు, 1405 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. తనిఖీలలో మొత్తం 21 మందిపై కేసులు నమోదు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

'ఓటరు అనుమానాన్ని నివృత్తి చేసుకునేందుకే వీవీ ప్యాడ్‌లు'

పోలింగ్ కేంద్రంలో ఓటరు ఎవరికి ఓటు వేశాననే అనుమానం నివృత్తి చేసుకునేందుకే వివి ప్యాడ్ మిషన్‌లను ఏర్పాటు చేశామని ఆర్‌వో ప్రసన్న వెంకటేష్ తెలిపారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవీఎం బాక్సుపై అభ్యర్థి ముఖ చిత్రం, పార్టీ చిహ్నం, అభ్యర్థి పేరుతో కూడి ఉంటుందని చెప్పారు. ఓటరుకు ఈ అంశంపై అవగాహన కల్పించేందుకు మీడియాకు డెమో ద్వారా ఆర్‌వో ప్రసన్న వెంకటేష్ వివరించారు.

విశ్వసనీయత ఉండాలి: జగన్


చివరి రోజు రోడ్ షో ప్రచారం నిర్వహిస్తున్న జగన్

నంద్యాలటౌన్: రాజకీయాల్లో విశ్వసనీయత ఉన్నప్పుడే నాయకులపై ప్రజలకు నమ్మకం ఉంటుందని వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల భాగంగా చివరి రోజు పట్టణంలోని చాంద్‌బాడ, బైర్మన్‌వీధి, మార్కెట్, కల్పన సెంటర్, గాంధీచౌక్‌లో ప్రచారం నిర్వహించారు. గాంధీచౌక్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. చంద్రబాబు నైజం మోసం చేయడం, వెన్నుపోటు పొడవడమేనని అన్నారు. తమకు ఓటు వేయకపోతే రేషన్ కార్డు, పింఛన్ తీసివేస్తామని టీడీపీ వారు బెదిరిస్తున్నట్లు పలువురు తమ దృష్టికి తీసుకొని వచ్చారన్నారు. బాధితులకు వైసీపీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. నంద్యాలలో వరద నివారణకు టీడీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికి 3 సెంట్ల స్థలంలో ఇల్లు కట్టిస్తామని అన్నారు. దివంగత వైఎస్ఆర్ కాలంలో రేషన్ డీలర్ల వద్దకు వెళ్తే 6 రకాల నిత్యావసర వస్తువులు వేసేవారని, ఇప్పుడు ఒక్క బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదని విమర్శించారు.

అశ్రునయనాలతో కుమార్‌గౌడ్ అంతిమయాత్ర

● తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు
● పలువురు నాయకుల నివాళి

ఆదోని: ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ తమ్ముడు రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ అంత్యక్రియలు సోమవారం అశ్రు నయనాల నడుమ జరిగాయి. టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశులు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, జలవనరుల శాఖ చైర్మన్ కేఈ ప్రభాకర్, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి తిక్కారెడ్డి, జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులను, వీరభద్రగౌడ్‌ను ఓదార్చారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కార్యకర్తలు చేరుకొని తుదిచూపు చూసేందుకు పోటీపడ్డారు. నాయకులు సైతం ఒక్కొక్కరుగా వచ్చి కుమార్‌గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తమ్ముడు మృతదేహం దగ్గరే విలపిస్తున్న వీరభద్రగౌడ్‌ను వచ్చిన వారంతా ఓదార్చడం కనిపించింది. గౌడ్ కుటుంబానికి మేమున్నామంటూ కార్యకర్తలు పెద్దఎత్తున అరిచారు.

కదిలివచ్చిన జనసందోహం

తమ అభిమాన నాయకుడు కుమార్‌గౌడ్‌ను.. కడసారిగా చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. ఆదోనితోపాటు ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాలతోపాటు జిల్లా నలమూలల నుంచి టీడీపీ కార్యకర్తలు, ఆయన అభిమానులు వచ్చారు. గౌడ్ మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు.

అన్నీ తామై..: నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్‌షోలో ఉన్న ఆదోని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి తిక్కారెడ్డి, మృతుడు అన్న ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ తమ తమ్ముడు కుమార్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్న వార్త తెలుసుకున్న వీరు హుటాహుటిన ఆదోనికి చేరుకున్నారు. ఈలోగా స్థానికంగా ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, భూపాల్‌చౌదరి, కౌన్సిలర్ తిమ్మప్ప మృతుడి ఇంటి దగ్గర అవసరమైన ఏర్పాట్లు చేశారు. వీరంతా వీరభద్రగౌడ్ ఇంటి దగ్గరే ఉండి అన్నీ తామై ఏర్పాట్లు చేశారు. కుటుంబానికి అన్ని విధాల ఆసరగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమ్ముడు మృతితో కన్నీటిపర్యంతమవుతున్న వీరభద్రగౌడ్‌ను ఓదార్చుతూ అక్కడే అంతిమయాత్ర, అంత్యక్రియలు అయ్యేంత వరకు అక్కడే ఉన్నారు.




అశేష జనవాహిని మధ్య కుమార్‌గౌడ్ అంతిమయాత్ర, పాల్గొన్న మీనాక్షినాయుడు, తిక్కారెడ్డి, వీరభద్రగౌడ్

వీరభద్రగౌడ్‌ను ఓదార్చిన జడ్జి

రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్న వార్త తెలుసుకున్న అనంతపురం జిల్లా తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న ఆలూరుకు చెందిన మసాల బుజ్జప్ప ఆదివారం అర్ధరాత్రి ఆదోనికి చేరుకొని కుమార్‌గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరభద్రగౌడ్‌ను ఓదార్చారు.

అనారోగ్యంతో తమిళనాడు భక్తుడి మృతి

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి మఠంలో గత 15 ఏళ్లుగా సేవలు చేస్తున్న తమిళనాడు భక్తుడు తుకాబీ రాఘవేంద్రరావు(70) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈయన ఎటువంటి వేతనం తీసుకోకుండా రాఘవుడికి సేవలు చేస్తున్నారు. గత రెండు రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో మృతిచెందాడు. పూజారి గోపాల్‌కృష్ణ, గుంజల్లి గోపి, ఇబ్రహీంపురం రాము, హైస్కూల్ సీఎంసీ చైర్మన్ రామాంజినేయులు, రఘుల సహకారంతో ఆయన మృతదేహాన్ని తమిళనాడులోని కడులూరు గ్రామానికి ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లి బంధువులకు అప్పగించారు.

చీటింగ్ కేసులో రియల్టర్ వీసీ రమణకు జైలు, జరిమానా

కర్నూలు(లీగల్): అపార్టుమెంట్ల నిర్మాణానికి గాను బ్యాంకు నుంచి రుణం తీసుకొని ఆ తర్వాత బ్యాంకు అనుమతి లేకుండానే 8 ప్లాట్లను అమ్మివేసి బ్యాంకుకు చీటింగ్ చేసిన ప్రముఖ రియల్టర్ వీసీ రమణకు 3 సంవత్సరాల జైలుశిక్ష, రూ. 15వేలు జరిమానా విధిస్తూ కర్నూలు ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ కె.బాలకోటేశ్వరరావు సోమవారం తీర్పు చెప్పారు. స్థానిక వన్‌టౌన్ పరిధిలో అపార్టుమెంట్ల నిర్మాణానికిగాను స్థానిక మించిన్‌బజారు స్టేట్ బ్యాంక్ నుంచి నిందితుడు 2009-10 సంవత్సరాల్లో రూ.కోటి 50లక్షలు అప్పు తీసుకున్నాడు. ఆ తర్వాత నిందితుడు సదరు బ్యాంకుకు తెలియకుండానే 8 ప్లాట్లను అమ్మివేశాడు. విషయం తెలుసుకున్న బ్యాంకు మేనేజర్ 2011లో స్థానిక వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు నిందితుడిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. కోర్టులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో 3 సంవత్సరాల కారాగారశిక్ష, రూ. 15వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పాడు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ భాస్కర్‌రావు వాదించారు.

అదనపు కట్నం కోసం వేధిస్తున్నారు

● పోలీస్ ప్రజాదర్బార్‌కు పలు ఫిర్యాదులు

కర్నూలు: జిల్లా ఎస్పీ గోపినాథ్ జెట్టీ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ షేక్షావలి ప్రజాదర్బార్ నిర్వహించారు.

పోలీస్ ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులు

● తన భర్త నమ్మించి పెళ్లి చేసుకొని, బాబు పుట్టిన తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తన భర్తకు కౌన్సెలింగ్ చేసి, కాపురం చక్క బెట్టాలని శిరివెళ్ల గ్రామానికి చెందిన రమణమ్మ కోరారు.

● ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘానికి చెందిన మాజీ సీఈవో చాంద్ బాషా వేలమంది సభ్యుల నుంచి పొదుపు డబ్బులు కట్టించుకొని తిరిగి చెల్లించకుండా మోసం చేసి వెళ్లిపోయాడని, సొమ్మును రికవరీ చేసి, ప్రగతి పొదుపు ఆఫీసుకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రగతి సొసైటీ ప్రస్తుత సీఈవో షకీల, సొసైటీ సభ్యులు కోరారు.

● తమ తాత రాసి ఇచ్చిన పొలాన్ని సాగు చేసుకోడానికి కుటుంబ సభ్యులు వెళుతుండగా కొంత మంది వ్యక్తులు అడ్డుకుంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని దామగట్లకు చెందిన లక్ష్మీకుమారి కోరారు.

● తన భర్త చనిపోయిన కొద్ది రోజుల తర్వాత అత్తా మామలు ఆస్తిని ఆక్రమించుకున్నారని, వారిపై చర్య తీసుకోవాలని నంద్యాల నూనెపల్లెకు చెందిన క్రిష్ణవేణి పోలీస్ ప్రజాదర్బార్‌లో మొరపెట్టుకున్నారు.

● స్వంత స్థలం సర్వే నెంబర్‌పై డాక్యుమెంట్లు చేయకుండా తప్పు సర్వే నెంబర్‌పై డాక్యుమెంట్లు తయారు చేసి మోసం చేసిన పి. లక్ష్మీరెడ్డిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డోన్ మండలం, యాపదిన్నె గ్రామానికి చెందిన వడ్డె అంజనాదేవి కోరారు.

మట్కాడాన్‌తోపాటు మరో ఇద్దరి అరెస్టు

రూ. 1.02 లక్షలు స్వాధీనం

మంత్రాలయం: మండలంలోని మట్కా డాన్ షేక్ ఆలంబాషాతోపాటు మరో ఇద్దరు మట్కా బీటర్లను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 1.02లక్షలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ రాము వివరాలు వెల్లడించారు. మాధవరం గ్రామానికి చెందిన షేక్ ఆలంబాషా గత కొన్నేళ్లుగా మట్కాను జోరుగా నడిపిస్తున్నారు. సోమవారం గ్రామ శివారులోని నరసప్ప దేవాలయం వద్ద మట్కా డాన్ షేక్ ఆలంబాషాతోపాటు షేక్ హరూన్ బాషా, షేక్ అల్తాఫ్ బాషాలను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రూ. 1.02లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని ఎమ్మిగనూరు కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మట్కా డాన్‌ను అరెస్టు చేయడంలో కృషి చేసిన ఎస్ఐ రాజారెడ్డిని, పోలీసులను సీఐ అభినందించారు. ఈ సమావేశంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాము

వైసీపీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో తనిఖీలు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలలోని ఎస్‌బీఐ కాలనీలో ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి నివాసంలో సోమవారం ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, టూటౌన్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తెలిసిన సమాచారం మేరకు అధికారులు హుటా హుటిన గంగుల ప్రభాకర్‌రెడ్డి ఇంటికి వెళ్లి కుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి నగదు లభించకపోవడంతో అధికారులు, పోలీస్ సిబ్బంది వెనుతిరిగారు.

రామకృష్ణ విద్యాసంస్థల అధినేతను కలిసిన జగన్

● టీడీపీకి షాక్ అంటూ.. సాక్షి ఛానల్‌లో ప్రసారం ● ఖండించిన రామకృష్ణారెడ్డి
● కుటుంబాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించిన అఖిలప్రియ

నంద్యాల: వైసీపీ అధ్యక్షుడు జగన్ రోడ్ షో సోమవారం నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల రోడ్డులో జరిగింది. ఈ సందర్భంగా జగన్ వాహనం దిగి లోనికి వెళ్లి రామకృష్ణారెడ్డిని కలిశారు. జగన్ వెంట వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, ముఖ్య నాయకులు ఉన్నారు. రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా స్పందించి పలకరించారు. జగన్ వెళ్తూ వెళ్తూ తమ పార్టీకి ఓటు వేయాలని కోరారు. దీనికి రామకృష్ణారెడ్డి మంచిది అన్నారు. వెంటనే ఆయనకు కండువా కప్పాలని వైసీపీ కార్యకర్తలు ప్రయత్నించారు. దీన్ని రామకృష్ణారెడ్డి తిరస్కరించారు. కానీ వెంటనే నంద్యాలలో టీడీపీకి షాక్.. వైసీపీకి రామకృష్ణారెడ్డి మద్దతు.. అంటూ సాక్షి చానల్‌లో ప్రసారమైంది. దీనిపై రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వివేకానంద ఆడిటోరియంలో ఏకంగా భారీ సమావేశాన్ని నిర్వహించి జగన్, వైసీపీ నాయకుల ప్రచారంపై విరుచుకుపడ్డారు. మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ రామకృష్ణారెడ్డితో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని దెబ్బతీయడానికి జగన్ కుట్ర పన్నారని విమర్శించారు.


రామకృష్ణారెడ్డికి బలవంతంగా కండువా కప్పాలని చూస్తున్న వైసీపీ నాయకులు


టీడీపీ తరుపున ప్రచారం చేస్తున్న శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర

‘జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు’

గడివేముల: వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామోదరం నాగశేషులు అన్నారు. సోమవారం ఆయన నంద్యాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభల్లో తీవ్ర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. నంద్యాల ప్రజలు తమ ఓటుతో వైసీపీకి, టీడీపీకి బుద్ధి చెబుతారని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

మాదిగల నమ్మక ద్రోహి చంద్రబాబు: మందకృష్ణ


మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

నంద్యాల రూరల్: మాదిగలను నమ్మించి ద్రోహం చేసిన చంద్రబాబుకు ఓటు వేయకండి అంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం పట్టణంలోని 1వ వార్డు, తగ్గుపేట వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ చేసి పెద్ద మాదిగనవుతానని నమ్మించి ఓట్లు దండుకున్నారన్నారు. మూడున్నర సంవత్సరాలు అవుతున్నా వర్గీకరణపై ఎలాంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. వైసీపీ కూడా వర్గీకరణపై ఎలాంటి హామీ ఇవ్వకపోవడంతో వారి ధ్వంద్వ వైఖరి బయటపడిందన్నారు. అందుకే మాదిగల తరుపున అభ్యర్థిని ఉప ఎన్నికలో పోటీ పెట్టామని, చెప్పుల గుర్తుకే మన ఓట్లు వేసి మనమంటే ఏమిటో ఇరుపార్టీలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

‘ఓంకారంలో మంత్రి పూజలు’

బండిఆత్మకూరు: నల్లమల అటవీ ప్రాంతంలో వెలిసిన ఓంకారంలో గంగా ఉమాసమేత సిద్ధేశ్వర స్వామివార్లను అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు దర్శించుకున్నారు. సోమవారం క్షేత్రానికి వచ్చిన మంత్రికి ఆలయ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఈవో వీరయ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామివార్లకు అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం మంత్రి కాశిరెడ్డి నాయన ఆశ్రమాన్ని దర్శించి, భక్తులకు నిత్య అన్నదానం కార్యక్రమాన్ని, సేవకుల సేవను కొనియాడారు. మంత్రికి అన్నెం నాగేశ్వరరెడ్డి కొండపైన ఉన్న ఆలయాలకు అటవీ శాఖ ద్వారా ఎదురవుతున్న సమస్యలను వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

ఓంకారంలో కలెక్టర్ పూజలు:

ఓంకార క్షేత్రంలో వెలసిన గంగా ఉమా సమేత సిద్ధేశ్వర స్వామివార్లను జిల్లా కలెక్టర్ సత్యనారాయణ సోమవారం సాయంత్రం దర్శించారు. క్షేత్రానికి చేరుకున్న కలెక్టర్‌కు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివార్లకు కలెక్టర్ అర్చనలు, అభిషేకాలు చేశారు. కలెక్టర్‌ను ఆలయ అధికారులు సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

ఉప ఎన్నికలో మద్యం ప్రభావం తగ్గింది

ఎక్సైజ్ సీఐ జయరాంనాయుడు

పాణ్యం: నంద్యాల ఉప ఎన్నికలో మద్యం ప్రభావం తగ్గిందని ఎక్సైజ్ సీఐ జయరాం నాయుడు తెలిపారు. జిల్లాలోని 204 మద్యం షాపులు, 42 బార్లు సోమవారం సాయంత్రం 6 గంటలకు సీజ్ చేసినట్లు తెలిపారు. నంద్యాల పరిధిలో 102 మద్యం షాపులు సీజ్ చేశామన్నారు. ఈనెల 27వ తేదీ నుంచి 195 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. 11600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశామన్నారు. 254 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని 34 మందిని అరెస్టు చేసి 12 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. 21 నుంచి 23వతేదీ వరకు షాపులు సీజ్ చేశామన్నారు. అలాగే ఓట్ల లెక్కింపు రోజు షాపులు మూసివేయాలన్నారు.


సీఐ జయరాంనాయుడు

మద్యం అక్రమ రవాణా నివారణకు ప్రత్యేక సిబ్బంది

ఉప ఎన్నికల సందర్భంగా మద్యం అక్రమ తరలింపు నివారణకు 6 మొబైల్ పార్టీలు, 16 చెక్ పోస్టులు, 6 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పని చేస్తున్నాయన్నారు. జిల్లా కేంద్రం నుంచి ఉప ఎన్నిక సందర్భంగా సరుకు పూర్తిగా తగ్గించడంతో షాపుల్లో సరుకులేక కొన్ని షాపులు మూసి వేశారన్నారు. మద్యం సీసాలు దొరికితే షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం స్టాకు రిజిస్టర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

‘బాలరాజు మృతి పార్టీకి తీరని లోటు’


బాలరాజు భౌతిక దేహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

గడివేముల: గడివేముల జడ్పీటీసీ సభ్యుడు బాలరాజు మృతి పార్టీకి తీరనిలోటని జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం బాలరాజు స్వగ్రామమైన దుర్వేశిలో బాలరాజు మృతదేహానికి నివాళిలర్పించారు. బాలరాజు కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాలరాజు మృతదేహానికి గడివేముల ఎంపీపీ పద్మవతమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వడ్డూ ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు అంగజాల భారతి, కృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, కృష్ణాయాదవ్, శ్రీనివాస యాదవ్, మధుసూదన్ గుప్త, సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి, రఫిక్, అనసూయమ్మ, శివరామిరెడ్డి, కరిమద్దెల ఈశ్వర్‌రెడ్డి, ఎంపీ డీవో శ్రీనివాసులు నివాళిఅర్పించారు.

‘ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు తథ్యం’

నంద్యాల (ఎడ్యుకేషన్): ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు తథ్యమని ఆర్యవైశ్య హక్కుల సాధన సమితీ నాయకులు ఆదవేని మురళీ, బింగుమళ్ల శ్యామ్‌సుందర్‌గుప్త అన్నారు. సోమవారం ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి అధ్యక్షుడు జేవీసీ ప్రసాద్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు అంగీకరించి సానుకూలంగా స్పందించటంతో ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతే ధ్యేయంగా ఆర్యవైశ్య హక్కుల సాధన సమితీ అధ్యక్షుడు టీజీ భరత్ కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రవి, పెసల శ్రీకాంత్, శ్యామ్‌సుందర్‌లాల్, కాల్వ విజయశేఖర్, సుబ్బ చంద్రుడు, రవి పాల్గొన్నారు.

అయ్యలూరులో ఇరువర్గాల మధ్య ఘర్షణ

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో సోమవారం ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు అయ్యలూరు టీడీపీ వర్గానికి చెందిన ప్రసాద్‌రెడ్డి, వైసీపీ వర్గానికి చెందిన అట్ల పరమేశ్వరరెడ్డికి పాతకక్షల నేపథ్యంలో ఈ గొడవకు దారి తీసిందన్నారు. గ్రామంలో ఇరువురు ఎదురుపడటంతో మద్యం మత్తులో ఉన్న ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి దాడులు చేసుకునే వరకు వెళ్ళిందన్నారు. టీడీపీ వర్గానికి చెందిన ప్రసాద్‌రెడ్డి ఫిర్యాదు మేరకు వైసీపీ నాయకులైన అట్ల శివరామిరెడ్డి, అట్ల పరమేశ్వరరెడ్డి, రామిరెడ్డి, బసవేశ్వరరెడ్డి, పరమేశ్వరరెడ్డి, రవిరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే వైసీపీకి చెందిన పరమేశ్వరరెడ్డిపై దాడి చేశారని ఆయన భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు టీడీపీ వర్గానికి చెందిన ప్రసాదరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఉసేన్‌బాషా, యల్లయ్య, త్రిలింగేశ్వరరెడ్డి, ప్రణవానందరెడ్డి, అమూమ్ బాష, మహేశ్వరరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పై దాడి చేశారని ఆయన భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు టీడీపీ వర్గానికి చెందిన ప్రసాదరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఉసేన్‌బాష, యల్లయ్య, త్రిలింగేశ్వరరెడ్డి, ప్రణవానందరెడ్డి, అమూమ్‌బాష, మహేశ్వరరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

‘నంద్యాల అభివృద్ధి కనబడలేదా..’

పాణ్యం: నంద్యాలలో జరిగే అభివృద్ధి పనులు ప్రతిపక్ష నేత జగన్‌కు కనపడలేదా అని ఎమ్మెల్సీ, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి అన్నారు. సోమవారం టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోరుతూ పట్టణంలోని దేవనగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కేవలం పబ్లిసిటీ కోసమే అర్థరహితమైన మాటలు మాట్లాడి పతాకశీర్షికల్లో నిలుస్తున్నారని జగన్‌ను విమర్శించారు. కార్యక్రమంలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, హెచ్ఎల్‌సీ చైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసరెడ్డి, టీడీపీ కన్వీనర్ జయరాంరెడ్డి, వంగాల శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కుండపోతగా కురిసిన వర్షం ● రోడ్లన్నీ జలమయం

నంద్యాల (కల్చరల్): నంద్యాల పట్టణంలో సోమవారం రాత్రి 8 గంటల నుంచి కుండపోతగా వర్షం కురిసింది. ఈ సందర్భంగా రోడ్లనీ జలమయం అయ్యాయి. భారీగా వర్షం పడటంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది. రాబోయే రెండు రోజులు కురిస్తే ఎన్నికలకు అంతరాయం కలుగుతుందని పోలింగ్ కూడా తక్కువ శాతం నమోదు అవుతుందని ప్రజలు అంటున్నారు.

కొత్తూరు దేవస్థాన హుండీ ఆదాయం రూ.15.12 లక్షలు

పాణ్యం: కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ హుండీని సోమవారం అధికారులు లెక్కించారు. ఆలయ ఈవో రామకృష్ణ, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రవికిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిపిన హుండీ లెక్కింపులో రూ. 15,12,421 ఆదాయం చేకూరినట్లు తెలిపారు. బంగారు, వెండి ఆభరణాలను లెక్కించాల్సి ఉంది. హుండీ లెక్కింపు కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసేవారిని గెలిపించండి

● స్వార్థపరులకు ఓటమి తప్పదు: రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ


సమావేశంలో మాట్లాడుతున్న అఖిల ప్రియ, మంత్రి సోమిరెడ్డి

గోస్పాడు: నంద్యాల అభివృద్ధికి పాటు పడుతున్న టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించి, స్వార్థపరుడైన శిల్పా మోహన్‌రెడ్డిని ఓడించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం దీబగుంట్ల గ్రామంలో ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఆమంచి కృష్ణమోహన్, బీసీ జనార్దన్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 13 సంవత్సరాలు అధికారంలో ఉన్న శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాల అభివృద్ధిని మరిచి సొంత వ్యాపారాలు చక్కబెట్టుకున్నారని, ఎమ్మెల్యే పదవి కోసం టీడీపీని వీడి వైసీపీలోకి చేరారని, ఇలాంటి వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. నంద్యాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు రూ.1500 కోట్లు కేటాయించి నందనవనంగా మారుస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధి జరగడం లేదని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె అన్నారు. 2014 ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం అమలు చేస్తున్నారని నంద్యాల ప్రజలు అభివృద్ధి వైపుగా నడవాలని అన్నారు. శిల్పా మోహన్‌రెడ్డి గెలిస్తే అభివృద్ధి 30 ఏళ్ల వెనక్కు వెళ్తుందని, మళ్లీ ప్రజలను మోసం చేస్తున్నారని, తన స్వార్థ వ్యాపారాలే తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన శిల్పా మోహన్‌రెడ్డి లేదన్నారు. నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయమని తెలడంతో వైసీపీ నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి సీఎం చంద్రబాబు నాయుడును తీవ్ర పదజాలంతో దూషిస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నంద్యాలలో టీడీపీ జెండా ఎగురుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏరాసు చంద్రశేఖర్‌రెడ్డి, శీలం భాస్కర్ రెడ్డి, ఇసుకపల్లె ఈశ్వర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు అభివృద్ధికి మలుపు: ఎమ్మెల్యే బుడ్డా


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

నంద్యాల రూరల్: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపు నంద్యాల అభివృద్ధికి మలుపు అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని కొత్తపల్లె మజరా గ్రామమైన అబాండంతండాలో ఉప ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయన వెంట నారాయణాపురం టీడీపీ నాయకుడు కంచర్ల సురేష్‌రెడ్డి ఉన్నారు. ఈ ప్రచారంలో గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రాయలసీమవాదాన్ని వినిపిద్దాం: బైరెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

నంద్యాల రూరల్: ఆంధ్రరాష్ట్ర మంతా రాయలసీమ వాదం వినిపించాలంటే నంద్యాల ఉప ఎన్నికలో రాయలసీమ పోరాట సమితి అభ్యర్థిని గెలిపించాలని ఆర్‌పీఎస్ అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కోరారు. సోమవారం ప్రచారం ఆఖరి రోజు కావడంతో ఉదయం 8 గంటలకు మండలంలోని పుసులూరు గ్రామంలో ఆయన ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారంలో ఆయన గ్రామంలోని ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచుతూ టీడీపీ, వైసీపీలు రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచాయన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, ప్రతిపక్షపాత్ర పోషించాల్సిన ప్రతిపక్ష నాయకుడు జగన్ చతికిల పడ్డడంతో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. రెండు పార్టీల నాయకులు నంద్యాల ఉప ఎన్నికలో పోటాపోటీగా ప్రచారం చేసేరే గానీ రాయలసీమ సాగునీటి ప్రాజెక్టు, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ విషయం ఎత్తకపోవడంలోనే వారి వంచన, కోస్తా భజన బయటపడిందన్నారు. ఈ ప్రచారంలో అభ్యర్థి భవనాశి పుల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ డబ్బుతో సిద్ధేశ్వరం అలుగు పూర్తి చేయవచ్చు

రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

గడివేముల: నంద్యాల ఉప ఎన్నికలో ప్రధాన పార్టీలు ప్రచారానికి పెడుతున్న ఖర్చుతో రాయలసీమ జీవనాడి అయిన సిద్ధేశ్వరం అలుగు పూర్తి చేయవచ్చని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన నంద్యాలలో ఆయన విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ మౌలిక అంశాలపై ప్రధాన పార్టీలు స్పష్టమైన ప్రకటనలు చేయలేదన్నారు. ఎన్నికల్లో ఖర్చు పెట్టే డబ్బును చందాలుగా ఇచ్చినా సిద్ధేశ్వరం అలుగు పూర్తి అయ్యేదన్నారు. ఈ సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం వల్ల రాయలసీమలో వ్యవసాయ ఉత్పాదన పెరిగి ప్రత్యేకంగా, రైతులు, రైతుకూలీలు, కౌలు రైతులు లాభం చేకూరలేదన్నారు. దీని వల్ల ఈ ప్రాంతంలో వ్యాపారాలు వృద్ధి చెంది ప్రభుత్వానికి ఆదాయం చేకూరేదన్నారు. రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలో చేసిన తప్పిదాన్ని రాబోయే సాధారణ ఎన్నికల్లో చేయకుండా ఆ నిధులతో రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం: కోట్ల సుజాతమ్మ


ప్రచారం చేస్తున్న కోట్ల సుజాతమ్మ

గోస్పాడు: రాష్ట్రంలో ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జిల్లెల్ల, గోస్పాడు, యాళ్లూరు గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్, చంద్రబాబు నాయుడు బీజేపీకి తొత్తుగా మారి ప్రత్యేక హోదా సాధించలేకపోతున్నారని, 2019 సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టుతుందని, ఆ వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఓటుకు నోటు కేసులో ఇరుక్కొని నరేంద్ర మోదీ వద్ద మోకరిల్లారని, జగన్ తన కేసులను మాఫీ చేయించుకోవడానికి బీజేపీకి బేషరతుగా మద్దతు తెలిపారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించి టీడీపీకి, వైసీపీకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఇన్‌చార్జి పుల్లయ్య, పాణ్యం ఇన్‌చార్జి భూపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోహన్ రెడ్డిని గెలిపించండి

శిల్పా కూతురు ఇంటింటి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా కుటుంబ సభ్యులు

నంద్యాల రూరల్: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కుమార్తె శిల్పా ప్రజలను కోరారు. సోమవారం పట్టణంలోని 18వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు శిల్పా మోహన్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. శిల్పా సేవా సమితి, శిల్పా సహకార్ బ్యాంక్, శిల్పా సహకార్ ద్వారా నిత్యావసర వస్తువులను అందిస్తున్నారని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వివిధ సేవా కార్యక్రమాలు శిల్పా మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు, నంద్యాల అభివృద్ధికి కృషి చేసేందుకు శిల్పా మోహన్‌రెడ్డికి ఓట్లు వేసి భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అభివృద్ధిని కోరుకునేవారంతా టీడీపీని గెలిపించాలి'

నంద్యాల: అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) అధ్యక్షుడు సతీష్‌వేమన అన్నారు. సోమవారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, అభిరుచి సేవా సమితి వ్యవస్థాపకుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో టీడీపీకి మద్దతుగా పలువురు ప్రముఖులను తానా అధ్యక్షుడు సతీష్‌వేమన కలిశారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని కలిసి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. ఇందుకు తమవంతుగా అమెరికాలో ఉన్న తెలుగు వారి కుటుంబ సభ్యులు నంద్యాల నియోజకవర్గంలో ఉన్నారని, వీరి సహకారం కూడా అందే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా టీడీపీ ప్రభుత్వం

కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా

నంద్యాల: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు టీడీపీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అనంతపురం జిల్లా కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా అన్నారు. సోమవారం ఉప ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా సలీంనగర్ ప్రాంతంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని అన్నారు. టీడీపీతోనే మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యం లభించిందన్నారు. ఉప ఎన్నికలో నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సలాం ముల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి సామ్రాట్ జగన్

● రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య
● నంద్యాలలో బహిరంగ చర్చకు సిద్ధమా..?



టీడీపీ ఎన్నికల కార్యాలయంలో మాట్లాడుతున్న వర్ల రామయ్య

బండిఆత్మకూరు: తన తండ్రి వైఎస్ఆర్ అధికారాన్ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు సంపాదించిన అవినీతి సామ్రాట్ జగన్.. తాను అక్రమార్జన చేయలేదని బహిరంగ చర్చకు రాగలరా? అని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య సవాల్ విసిరారు. సోమవారం నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తాను అవినీతికి పాల్పడలేదని నంద్యాలలోని ఏ సెంటర్‌లోనైనా జగన్ బహిరంగ చర్చకు సాయంత్రం 5 గంటల్లోగా సిద్ధం కావాలని అన్నారు. సీబీఐ 11 కేసుల్లో, ఈడీ ఆటాచ్డ్ కేసుల్లో జైలు శిక్ష జగన్‌కు పడుతుందనే ప్రశాంత్ కిషోర్ తీసుకొన్న అడ్వాన్సు కూడా వెనక్కిచ్చి వెళ్ళిపోయారన్నారు. అలాగే నంద్యాలలో జగన్ మాటలు నచ్చకపోవడంతో ఆయన నిష్క్రమించారని అన్నారు. మోదీతో దోస్తీ ఎందుకోసమో జగన్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు

● ఉప ఎన్నికలో రూ. కోట్లు గుమ్మరించారు
● టీడీపీ, వైసీపీలపై ధ్వజమెత్తిన పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి
● నంద్యాలలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని టీడీపీ, వైసీపీ నాయకులపై ఏపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం సంజీవనగర్ సెంటర్ నుంచి శ్రీనివాససెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించింది. ఉప ఎన్నిక ప్రచారం చివరి రోజున కాంగ్రెస్ నిర్వహించిన భారీ ర్యాలీకి ఆ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైన నంద్యాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ టీడీపీ, వైసీపీ నాయకులు రెచ్చగొట్టే ప్రసంగాలతో ప్రజల మధ్య విష బీజాలు నాటారని విమర్శించారు. ఉప ఎన్నికలో ఓట్లను కొనేందుకు రెండు పార్టీల నాయకులు రూ.కోట్లు గుమ్మరించి ప్రజాస్వామ్య విలువలను మంటగలిపారని ఆరోపించారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు ప్రధాని మోదీ కాళ్లు పట్టుకున్న చంద్రబాబు, జగన్‌లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వీరి ఆగడాలపై ఈసీకి ఫిర్యాదు చేశామని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించని బీజేపీకి అధికార పక్షం, ప్రతిపక్షం ఊడిగం చేస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ, వైసీపీలకు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని అన్నారు. మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ ప్రారంభమయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే వీటిలో కొన్ని పూర్తి చేసిందని, మరికొన్ని 75 నుంచి 85 శాతం వరకు పూర్తి చేసింది తెలిపారు. మిగతా పనులను పూర్తి చేసి మొత్తం తామే పూర్తి చేసినట్లుగా ప్రజలను



ర్యాలీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్న వారికి బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు. మాజీ రాజ్యసభ సభ్యుడు నర్రెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ కృష్ణ తులాభారంలో ధనవంతురాలైన సత్యభామను ఓడించి గుణవంతురాలైన రుక్మిణి దేవిని శ్రీకృష్ణుడు గెలిపించినట్లు ప్రస్తుత ఉప ఎన్నికలో ధనవంతులైన టీడీపీ, వైసీపీ అభ్యర్థులను ఓడించి సామాన్యుడు, మైనార్టీకి చెందిన విద్యాధికుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే జరిగాయని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి సాయశక్తులు కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యురాలు కమలమ్మ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మశ్రీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవకుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

'అరాచక శక్తులను సాగనంపండి'



సమావేశంలో మాట్లాడుతున్న జూపూడి ప్రభాకర్‌రావు

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి ఓటు వేసి, వైసీపీ అరాచక శక్తులను సాగనంపాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాలలో 13రోజులుగా వైసీపీ గ్లోబెల్ ప్రచారానికి పాల్పడిందన్నారు. నంద్యాలలోని దళితులంతా ఓటు అనే ఆయుధంతో జగన్, శిల్పా బ్రదర్స్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నంద్యాల ప్రాంతంలో దళితుల భూమి అన్యాయంగా లాక్కొన్న నీచ చరిత్ర శిల్పా బ్రదర్స్‌కే దక్కిందన్నారు. మాజీ మంత్రి మారెప్ప మాట్లాడుతూ వైఎస్ జగన్ అతిదారుణంగా దిగజారి నంద్యాలలో గల్లీ గల్లీ పట్టుకొని తిరుగుతున్నారని, శిల్పా సోదరులకు పదవులు, సంపాదనే ముఖ్యమని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పటికీ వర్గీకరణకు వ్యతిరేకం కాదని అన్నారు.

ప్రగతికి పట్టం కడతారు: సోమిరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కర్నూలు - ఆంధ్రజ్యోతి: జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా.. కుతంత్రాలు పన్నినా.. నంద్యాల ఓటర్లు ప్రగతికి పట్టం కట్టాలని, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇప్పటికే సిద్ధమయ్యారని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జగన్ మాట్లాడుతున్న తీరే తమ పార్టీకి ఓట్లు తెచ్చిపెడతాయని అన్నారు. శిల్పా మోహన్‌రెడ్డిపై వెల్లువెత్తుతు న్న అవినీతి ఆరోపణల వల్ల ఆయన ఓటమి తప్పదని అన్నారు. జగన్ నోరు తెరిస్తే పచ్చి అబద్దాలేనని దుయ్యబట్టారు. బీజేపీపట్ల జగన్ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని నిలదీశారు. శిల్పా సహకార రుణాలు చెల్లించవద్దని మహిళలను కోరారు. మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ అమ్మా నాన్నలు చనిపోయిన తమపై కక్షసాధింపులకు దిగుతారా? శిల్పాను జిల్లా నుంచి తరిమికొట్టే ఓటర్లు తరిమివేస్తారని అన్నారు.

దళితులు విజ్ఞతతో ఓటు వేయాలి:మంత్రి

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో దళితులు విజ్ఞత ప్రదర్శించి టీడీపీకి ఓటు వేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్ కులం, మతం, ప్రాంతాలవారిగా విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, గత 13 రోజులుగా నంద్యాలలో అరాచక ప్రసంగాలు, నేరపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి నంద్యాలలో శాంతికి బాటలు వేయాలని కోరారు. వైఎస్ఆర్ తన పాలనలో వేల కోట్ల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కకు మళ్లించి, దళితుల అభివృద్ధి విస్మరించారన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో తమ ప్రభుత్వం ద ళితుల అభ్యున్నతికి రూ.3,200 కోట్లు కేటాయించిందని అన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఏ డేవిడ్‌రాజు, మాజీ మంత్రి డాక్టర్ ప్రసాద్, పార్లమెంట్ పరిశీలకుడు గోవర్దన్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి నక్కా ఆనందబాబు

డబ్బు వద్దు.. మందే కావాలి

పాణ్యం: ఉప ఎన్నిక సందర్భంగా సోమవారం నుంచి మద్యం షాపులు సీజ్ కావడంతో అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. ఇప్పటికే జిల్లా అబ్కారీ శాఖ ఎన్నిక నోటిఫికేషన్ తేదీ నుంచి మద్యం సరఫరా తగ్గించింది. సోమవారం నాటికి కేవలం 5 నుంచి 10 బాక్సులను మాత్రమే పంపిణీ చేయడంతో షాపుల్లో మద్యం దాదాపుగా ఖాళీ అయ్యింది. దీంతో ఓటర్లకు పంచడానికి మద్యం సీసాల కొరతతో అభ్యర్థులు, నాయకులు అయోమయంలో పడ్డారని వినికిడి. నంద్యాలలో సోమవారం ఒక పార్టీ ప్రచారంలో మందుకు బదులు డబ్బులు ఇవ్వడంతో మందుబాబులు డబ్బు వద్దు మందే కావాలని భీష్మించడంతో నాయకులు తలపట్టుకున్నారని తెలిసింది. నగదు ఎక్కువ ఇచ్చినా వద్దనడం, మందే కావాలనడం విశేషం. ఇప్పుడే ఇలా ఉంటే పోలింగ్ రోజు పరిస్థితి ఏమిటని నాయకులు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచిస్తున్నట్లు సమాచారం. అయితే నంద్యాల నుంచి వెళ్లే అన్ని ప్రధాన రహదారుల్లో పోలీసు శాఖ ప్రత్యేక దళాలు ఏర్పాటు చేసి మద్యం రవాణాకు పూర్తిగా అడ్డుకట్ట వేసింది.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

● నంద్యాల ఉప ఎన్నికకు భారీగా బందోబస్తు ● అడుగడుగునా ప్రత్యేక నిఘా

● 255 పోలింగ్ కేంద్రాల్లో 2,19,108 మంది ఓటర్లు

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్‌కు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఉప ఎన్నికను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవటంతో ఎలాంటి సంఘటనలు, ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోకుండా పక్కా ప్రణాళికలతో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. నంద్యాల నియోజకవర్గంలో మొత్తం 2,19,108 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,07,778, మహిళలు 1,11,018, ఇతరులు 62 మంది, సర్వీసు ఓటర్లు 250 మంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల వివరాలు..

● నంద్యాల అర్బన్‌లో వార్డులు 42, పోలింగ్ కేంద్రాలు 159, రూరల్‌లో 20 గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలు 57, గోస్పాడు మండలంలో 17 గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలు 39, మొత్తం పోలింగ్ కేంద్రాలు 255.

ఓటర్ల వివరాలు:

● నంద్యాల అర్బన్‌లో 159 పోలింగ్ కేంద్రాలు, పురుషులు 70,359, మహిళలు 72,228 ఇతరులు 41, మొత్తం 1,42,628 మంది ఉన్నారు.

● నంద్యాల రూరల్‌లో 57 పోలింగ్ కేంద్రాలు, పురుషులు 23,300, మహిళలు 24,083, ఇతరులు ముగ్గురు, మొత్తం 47,386 మంది ఉన్నారు.

● గోస్పాడు మండలంలో 39 పోలింగ్ కేంద్రాలు, పురుషులు 14,119, మహిళలు 14,707, ఇతరులు 18, మొత్తం 28,844 మంది ఉన్నారు.

● సర్వీసు ఓటర్ల కింద డిఫెన్స్ సర్వీసులో పని చేసే ఉద్యోగులు 148 మంది(వీరిలో 136 మంది పురుషులు, మహిళలు 12 మంది ఉన్నారు). ఆర్మ్‌డ్ ఫోర్సులో పని చేసే ఉద్యోగులు 102 మంది(వీరిలో పురుషులు 72, మహిళలు 30 మంది ఉన్నారు.) మొత్తం సర్వీసు ఓటర్లు 250 మంది ఉన్నారు.

● నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,19,108.

ఒక్కో పోలింగ్ కేంద్రానికి 9 మంది సిబ్బంది

ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా కేంద్రాల వారీగా పోలింగ్ నిర్వహణకు పకడ్బందిగా, ప్రణాళికాబద్ధంగా సిబ్బందిని నియమించారు. నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల పోలింగ్‌కు ఇతర నియోజకవర్గాల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న సిబ్బందిని నియమించారు. వీరికి శిక్షణ కూడా ఇప్పటికే ఇచ్చారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి 9 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారు. ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ముగ్గురు అదర్ ప్రిసైడింగ్ అధికారులు(వోపీవోలు) విధులు నిర్వహిస్తారు.(వీరిలో ఓటు వేసిన తరువాత ఓటు వేసిన వ్యక్తి మాత్రమే 7 సెకన్ల పాటు తన ఓటును మాత్రమే చూసుకునే వీవీ ప్యాట్ యంత్రం వద్ద ఒకరు విధులు నిర్వహిస్తారు.)వీరు కాక ఒక మైక్రో అబ్జర్వర్, ఇద్దరు వెబ్ క్యాస్టర్లు, ఒక వీడియో గ్రాఫర్ విధుల్లో ఉంటారు.

255 పోలింగ్ కేంద్రాలు.. 20 సెక్టార్లుగా..

నంద్యాల నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా మొత్తం 255 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీరిని 20 సెక్టార్లుగా విభజించారు. ఒక్కో సెక్టార్ కింద ఉండే పోలింగ్ కేంద్రాలపై పర్యవేక్షణాధికారులుగా సెక్టోరల్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తారు. 20 సెక్టార్లపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి పర్యవేక్షిస్తారు.

ముగ్గురు ప్రత్యేక పరిశీలకుల పర్యవేక్షణలో..

నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఇందు కోసం ఒకరు జనరల్ పరిశీలకుడు, ఎక్స్‌పెండేచర్ పరిశీలకుడు, పోలీసు పరిశీలకులను ఎన్నికల కమిషన్ నియమించింది.

పోలింగ్ పర్యవేక్షణపై ప్రత్యేక నిఘా: పోలింగ్ రోజున ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న ఓటింగ్‌ను ప్రత్యేక నిఘా వ్యవస్థ ద్వారా పర్యవేక్షించనున్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం కేంద్రాల వారిగా వీడియో చిత్రీకరణ జరగనుంది. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు బాడీఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించే వారిని ముందుగానే గుర్తించి వారిపై మరింత కట్టుదిట్టమైన నిఘా చర్యలు తీసుకునేందుకు పోలీసు శాఖ ఇప్పటికే సమాయత్తమైంది. నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు. వెబ్ కాస్టింగ్ ప్రక్రియ మొత్తాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్షణం క్షణం పరిశీలించేందుకు వీలుగా అనుసంధాన ఏర్పాట్లను సైతం పూర్తి చేశారు.



ఈవీఎం పనితీరును వివరిస్తున్న ఆర్వో ప్రసన్న వెంకటేష్

పారా మిలటరీ దళాల మోహరింపు: నంద్యాల ఉప ఎన్నిక దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక భద్రతా చర్యలకు ఆదేశించింది. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని మొత్తం 255 పోలింగ్ కేంద్రాల వద్ద పారా మిలటరీ దళాలను మోహరిస్తున్నారు. ఎస్పీ గోపినాథ్ జెట్టి పర్యవేక్షణలో ఇతర జిల్లాలకు చెందిన ఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, మహిళా పోలీసులు, మహిళా హోంగార్డులు, పారా మిలటరీ దళాలు, ఏపీఎస్పీ దళాలు, కేంద్ర బలగాలతో పాటు షాడో పార్టీలు, మొబైల్ పార్టీలు, రోబ్ పార్టీలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, యాక్సెస్ కంట్రోల్ టీమ్స్‌లను ఏర్పాటు చేసి దాదాపు 6 వేల మందితో భద్రత చర్యలు తీసుకోనున్నారు. అనుమతి లేని వాహనాలు ఎక్కడికక్కడే నిలిపి వేయనున్నారు. ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రభుత్వం 23న అధికారికంగా సెలవు ప్రకటించింది.

సీమ ద్రోహి చంద్రబాబు

మంత్రులు దద్దమ్మలు: ఎమ్మెల్యే రోజా


మాట్లాడుతున్న వైసీపీ ఎమ్మెల్యే రోజా

నంద్యాల రూరల్/ గోస్పాడు: రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని వైసీపీ ఎమ్మెల్యే రోజా ఆరోపించారు. చాబోలు, యాళ్లూరు, జిల్లెల్ల గ్రామాల్లో ఆమె సోమవారం రోడ్‌షో నిర్వహించారు. ఎన్నికలకు ముందు 600 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తరువాత చంద్రబాబు ప్రజలను మోసం చేశారని అన్నారు. రాయలసీమ అభివృద్ధి విషయంలో వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు మంత్రులు దద్దమ్మలుగా మారి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బడా చోర్ అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలకు చంద్రబాబే సూత్రధారి అని అన్నారు. మహిళల రక్షణ చట్టాలను ప్రభుత్వం కాలరాస్తోందని, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, నంద్యాల ఉప ఎన్నికలో కోట్లాది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుని వైసీపీ సానుభూతిపరుల ఇళ్లపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డి, జక్కం నాగేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నగదు పట్టివేత

నంద్యాల (ఎడ్యుకేషన్): అయ్యలూరు చెక్‌పోస్టు వద్ద సోమవారం రూ.4,69,500 నగదును పోలీసులు, ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీతారామాపురం నుంచి నంద్యాలకు వస్తున్న నాగేశ్వరరెడ్డి వద్ద ఉన్న రూ.లక్ష, నెల్లూరు నుంచి నంద్యాలకు వస్తున్న మురారి వద్ద రూ.3,69,500 నగదును స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించినట్లు తాలుకా ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. నగదుకు ఏలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకొని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు రాజారఘువర్మ, కృష్ణమూర్తి రాజుకు అప్పగించినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

టీడీపీ విజయం తథ్యం: గంగుల

గోస్పాడు:నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని మాజీ ఎంపీ గంగుల ప్రతాప రెడ్డి అన్నారు. సోమవారం జూల్లేపల్లె గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవ్యాంధ్రను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నారని అన్నారు. అలాటి వ్యక్తిపై ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర పదజాలంతో దూషించి ప్రజలలో చులకనయ్యారని అన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న గంగుల ప్రతాప రెడ్డి

ఇక ఒక్క రోజు..!

● ప్రచారం ముగిసింది
● పోలింగ్ రేపే
● ప్రలోభాలతో ఫినిషింగ్ టచ్

కర్నూలు-ఆంధ్రజ్యోతి: ఉప సంగ్రామానికి మిగిలిన సమయం ఒక్కరోజే. 2,18,858 మంది ఓటర్లు తమ తీర్పుతో ఏడాదిన్నర పాగు కొనసాగే ప్రతినిధిని ఎన్నుకోబోతున్నారు. 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి మధ్యనే ప్రధాన పోరు సాగుతోంది. నోటిఫికేషన్‌కు ముందు రోజు నుంచే పార్టీల అభ్యర్థులు ఎవరో ప్రకటించేశారు. దీంతో నెల ముందే ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టారు. నామినేషన్ల ఉపసంహరణ 8న ముగిసింది. ఆ రోజు నుంచే ప్రచార సంగ్రామానికి ప్రధాన పార్టీలు కార్యకర్తలను నడిపించాయి. రాష్ట్ర ముఖ్య నాయకులు, మంత్రులు నంద్యాల కేంద్రంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఏ వీధికి వెళ్లిన జెండాలు పట్టిన కార్యకర్తలు, అద్దె కూలీలే కనిపించారు. డ్రమ్స్ మోతతో ప్రచారం హోరెత్తించారు. 16 రోజులు సాగిన ప్రచారానికి సోమవారం సాయంత్రం 5 గంటలకు తెర పడింది. ఇక ఓటర్ల తీర్పే మిగిలి ఉంది. ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు.



ప్రలోభాలకు సై..

ప్రచారం ముగిసింది. నంద్యాల మున్సిపాలిటీ, రూరల్, గోస్పాడు మండల పరిధిలో ఓటర్లు ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారు. అయితే నాయకులు ఓటర్లను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పోటాపోటీగా నోట్లు పంపిణీ చేశారు. ఇద్దరితోనూ డబ్బులు తీసుకున్న వారు ఎవరికి ఓటు వేస్తారోనని అభ్యర్థును భయం వెంటాడుతోంది. చివరి క్షణంలో ఓటరు మనసును తమకు అనుకూలంగా మార్చుకోవటానికి ప్రలోభాలకు తెర తీశారు. 'డబ్బులు సరే.. అందరిలాగే ఇచ్చాం. మా తృప్తి కోసం మీకు ఏం కావాలో చెప్పండి.. మీ ఇంటిల్లిపాది ఓటు మాత్రం మా గుర్తుకే వేయాలి' అని బుజ్జగిస్తున్నట్టు తెలుస్తోంది. మహిళలకు ముక్కు పుడకలు, కుట్టు మిషన్లు, ఎలక్ట్రికల్ వంట సామగ్రి ఇస్తామని ఆఫర్లు ఇస్తున్నారు. 'ఎన్నికల అధికారుల నిఘా ఉంది. మమ్మల్ని నమ్మండి. గెలిచినా గెలవక పోయినా మీకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికలు అయిపోగానే వస్తువులు మీ ఇంటికి చేరుస్తాం. మాట తప్పితే 2019 ఎన్నికల్లో మీ ముందుకు రాలేం కదా' అంటూ ఓ ప్రధాన పార్టీ అభ్యర్థి సొంత బంధువు మహిళా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామాల్లో ఎక్కువ ఓట్లు ఉన్న కుటుంబాలకు టీవీలు సైతం ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. మిగిలిన ఈ కొద్ది సమయాన్ని పూర్తిగా అనుకూలంగా మార్చుకునేందుకు వ్యూహాలు అమలు చేస్తున్నారు. అదే క్రమంలో ప్రత్యర్థి పార్టీలోని అసంతృప్తి నాయకులకు గాలం వేస్తున్నారు. వారికి బంపర్ ఆఫర్లు ప్రకటిస్తున్నారు.

సరిహద్దు పల్లెల్లో మకాం

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు స్థానికేతరులు జిల్లాను వదిలి వెళ్లాలి. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఒక వేళ ఉంటే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారానికి వచ్చిన రాష్ట్రస్థాయి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు సాయంత్రం 5 గంటలకే లాడ్జీలు ఖాళీ చేశారు. జిల్లా సరిహద్దున ఉన్న కడప జిల్లాలోని గ్రామాల్లో మకాం వేశారు. వారిపై కూడా నిఘా ఉంచాలని ఎన్నికల విశ్లేషకులు పేర్కొంటున్నారు.

మా విజయాన్ని అడ్డుకోలేరు

● భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు సోమవారం పట్టణంలోని 24వవార్డులో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. 24వ వార్డు కౌన్సిలర్ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో భూమాకు ఘన స్వాగతం పలికారు. ఓటర్ల ప్రేమాభిమానాలే తనను గెలిపిస్తాయని ఆయన అన్నారు. టీడీపీ ప్రభుత్వం నంద్యాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు చూస్తున్నారని, తనను తప్పక గెలిపిస్తారని అన్నారు. ఓటమి భయంతో వైసీపీ నేతలకు మతిస్థిమితం కోల్పోయి అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.


ఓటు అభ్యర్థిస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి

ఇక ఓటరుదే తీర్పు



పట్టణంలో టీడీపీ కార్యకర్తల ర్యాలీ



విజయోస్తు.. బ్రహ్మానందరెడ్డికి తిలకం దిద్దుతూ..



ఇది విజయహారం.. పూలమాల వేస్తున్న మహిళ



బ్రహ్మన్నా.. విజయం నీదే.. రాఖీ కడుతున్న మహిళ



టీడీపీ అభ్యర్థిపై పూలవర్షం..



గోస్పాడులో బైక్ ర్యాలీ



నమస్తే.. నమస్తే..

నంద్యాల ఉప పోరులో ప్రచారం ముగిసింది. చివరి రోజు సోమవారం అభ్యర్థులు, మద్దతుదారులు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఇన్నాళ్లూ సందడి చేసిన నేతలు, కార్యకర్తలు తరలిపోవటంతో సోమవారం రాత్రి అయ్యేసరికి నంద్యాల పట్టణ వీధులు నిర్మానుష్యంగా మారాయి. ఇక బుధవారం ఓటర్లు తమ తీర్పు వెల్లడించనున్నారు.



ఈ నడక విజయం దాకా.. ఇంటింటి ప్రచారంలో బ్రహ్మానందరెడ్డి



బ్రహ్మానందరెడ్డికి మద్దతు తెలుపుతున్న నేతలు




చంటిపాపను లాలిస్తూ..



హారతి ఇస్తున్న మహిళ



ఓటరన్నా మరువకు.. ప్రచారం చేస్తున్న మంత్రి భూమా అఖిలప్రియ



ప్రచారం ముగియటంతో ఖాళీగా కనిపిస్తున్న నంద్యాల వీధులు



మాట్లాడుతున్న పీసీసీ చీఫ్ రఘువీరా రెడ్డి

నంద్యాలలో టీడీపీ విజయం

కళ్ల ముందు కనిపిస్తోంది

- 2019 ఎన్నికల్లో వాడాల్సిన అస్త్రాలను వైసీపీ ఇప్పుడే సంధించింది
- జగన్, రోజా, చక్రపాణిరెడ్డి ప్రసంగాలతోనే టీడీపీకి 30 వేల ఓట్ల మెజార్టీ

ఆంధ్రజ్యోతి, కర్నూలు

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయం కళ్లముందు కనిపిస్తోందని మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. అక్కడ ప్రజలు టీడీపీని స్వాగిస్తున్నారని చెప్పారు. నంద్యాల ఎన్నికల ఇన్‌చార్జిగా ఉన్న మంత్రి 'ఆంధ్రజ్యోతి'కి పలు విషయాలు వెల్లడించారు.



ఆంధ్రజ్యోతితో మంత్రి కాల్వ శ్రీనివాసులు

ప్రశ్న : నంద్యాల ఉప ఎన్నిక ఇటు టీడీపీకి అటు వైసీపీకి ప్రతిష్టాత్మకంగా మారింది. అక్కడి పరిస్థితి ఏంటి?

మంత్రి : నంద్యాల ఉప ఎన్నికల దురదృష్టకర పరిస్థితుల్లో వచ్చింది. ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి మరణంతో అక్కడ ఎన్నిక జరుగుతోంది. సంప్రదాయానికి భిన్నంగా నంద్యాలలో వైసీపీ అభ్యర్థిని నిలిపింది. టీడీపీలో ఉన్న శిల్పా మోహన్‌రెడ్డిని పార్టీ మార్పించి, మరీ టిక్కెట్టిచ్చింది. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారు. నంద్యాలలో 40 ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను అధికారంలో ఉన్న మేము పరిష్కరిస్తున్నాం. రూ.1300 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఓట్ల రూపంలో సీఎం చంద్రబాబును మెచ్చుకునేలా నంద్యాల ప్రజలు విశ్వాసంతో టీడీపీని గెలిపించాలని ఉన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డికి నీరాజనం పలుకుతున్నారు.

ప్రశ్న: డబ్బు, అధికార బలంతో నంద్యాల ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే విమర్శ ఉంది. మరి.. దీనికి మీ సమాధానం?

మంత్రి : ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, ప్రచారంలో ఉన్న ప్రజాప్రతినిధులకు నంద్యాలపై ఎటువంటి సంబంధాలుండవు. ఈ విషయం అందరికీ తెలుసు. జిల్లాలో కోడ్ అమల్లో ఉంది. పూర్తిగా అధికారుల పర్యవేక్షణలో నంద్యాల ఉంది. అభివృద్ధి పనులు కూడా వారి ఆధ్వర్యంలోనే సాగుతున్నాయి. అక్కడ ఎన్నిక ఏకపక్షం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్నిరకాల సంక్షేమ పథకాలూ అమలు చేస్తోంది. వాటిని ప్రజలకు వివరిస్తూనే మేము ఓట్లడుగుతున్నాం. మా అభ్యర్థిని గెలిపించుకోడానికి మేము అక్రమాలకు పాల్పడాల్సిన అవసరమే లేదు. ఇంకొక మాట. 2019లో వాడాల్సిన అస్త్రాలను వైసీపీ ఇప్పుడే సంధించింది. నంద్యాలలో ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఇల్లిల్లూ తిరుగుతున్నారు. అయినా నంద్యాల ప్రజలను వారు మార్చలేరు. నంద్యాల అభివృద్ధిని చూడాలనీ, టీడీపీ రుణం తీర్చుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు సంసిద్ధులుగా ఉన్నారు.

ప్రశ్న:
ఇన్‌చార్జి మంత్రిగా నంద్యాల ఎన్నికల భారాన్ని సీఎం మీపై ఉంచారు. మీరు ఏ ప్రణాళిక అనుసరించారు?

మంత్రి : నేను రాజకీయాల్లోకి రావాలనుకుని రాలేదు. చంద్రబాబు నన్ను గమనించి అవకాశం ఇచ్చారు. వచ్చాను. అప్పట్నుంచి ఇప్పటి దాకా నన్ను ఆయన తన మనిషిగానే భావిస్తున్నారు. బాధ్యతలు పెడుతున్నారు. ఆయన చెప్పిన పనిచేయడం తప్ప నాకు వేరే ఆలోచన ఉండదు. నంద్యాల ఎన్నిక నాకు వచ్చిన మంచి అవకాశం. పార్టీ రుణం తీర్చుకోడానికి మరింత కష్టపడి పనిచేయడానికి నాకు మంచి అవకాశం. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అచంచలమైన నమ్మకముంది. నంద్యాలలో టీడీపీ నాయకులు మంచి టీం వర్క్ చేస్తున్నారు. అదిమంచి ఫలితాలనిస్తుంది. అదే మా ప్రణాళిక.

ప్రశ్న: 2019 ఎన్నికలకు నంద్యాల ఉప ఎన్నిక రెఫరెండం అవుతుందంటారా?

మంత్రి : మేమలా భావించడం లేదు. రెఫరెండం కానేకాదు. మూడేళ్ల చంద్రబాబు పాలనకు నంద్యాల ఉప ఎన్నిక ఆయనకు కృతజ్ఞత చెప్పేవిధంగా ఉంటుందనుకుంటున్నాం. మా పాలన పట్ల ప్రజలు చాలా సానుకూలతతో ఉన్నారు. జగన్ పరిస్థితి వికృతం. ఆయన వ్యక్తిత్వం, వ్యవహార శైలి విచిత్రంగా ఉన్నాయి. ఆయన మొదట నంద్యాల ఎన్నికల ప్రచారానికి వచ్చినపుడు సీఎం చంద్రబాబును నడి రోడ్డుపై తుపాకీతో కాల్చి చంపాలన్నారు. ఆ విషయాన్ని ఎన్నికల కమిషన్ ప్రశ్నిస్తే.. ఆవేదనతో ఆ ప్రకటన చేశానని చెప్పుకొచ్చారు. ఎన్నికల సంఘానికి వివరణ ఇచ్చిన రెండో రోజే మళ్లీ జగన్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబును ఉరి తీయాలంటాడు. అంటే ఏమిటి? మనిషిని భౌతికంగా ప్రాణాలు తీయడమే. భౌతికంగా మట్టుపెట్టడమే. ఇదే జగన్ నైజంగా కనిపిస్తోంది. ఒక పార్టీ అధ్యక్షుడి నోట ఇలాంటి మాటలు రావడం ఏ ప్రజాస్వామ్య వాదీ ఇష్టపడడు. ఆశించడు. అభిలషించడు. కాబట్టి ఇవన్నీ జగన్ తమకొచ్చే ఓట్లను పోగొట్టుకోవడమే. ఇంతెందుకు. నంద్యాలలోని మా పార్టీ కార్యకర్త నా దగ్గరకొచ్చి ఇలా అన్నాడు. 'జగన్, రోజా, చక్రపాణిరెడ్డి ముగ్గురూ టీడీపీకీ మేలుచేస్తున్నారు.. వారి మాటలతో మనకు 30 వేల ఓట్ల మెజారిటీ రావడం ఖాయం. మీరు 20 వేల మెజారిటీకి కృషి చేస్తే చాలు..' అని. నిజంగా నంద్యాలలో జరిగే చర్చ ఇదే. సీఎం ఆశించినట్టు మాకు 50 వేల మెజారిటీ వస్తుంది. ఇక మంత్రి భూమా అఖిలప్రియను వైసీపీ నాయకులు చాలా బాధాకరంగా మాట్లాడుతున్నారు. ఆమె చుడీదార్ వేసుకుని, మగరాయుడిలా తిరుగుతున్నారంటూ వ్యాఖ్యానిస్తున్నారు. పవిత్ర తిరుమల ఆలయంలోనే చుడీదార్‌తో అనుమతి ఉంది. వారి కూతురులాంటి ఆమెను అలా అనడం సబబుకాదు. దీనిపై నంద్యాల మహిళలు ఆగ్రహంతో ఉన్నారు. పెద్దఎత్తున అసహ్యించుకుంటున్నారు. అలాంటి వారికి అధికారం ఇస్తే ఎలాంటి అకృత్యాలు చేస్తారో.. అని భయపడుతున్నారు. బ్రహ్మానందరెడ్డి భారీ మెజారిటీకి ఇవి నిదర్శనాలు.

ప్రశ్న : నంద్యాలలో కాంగ్రెస్ కూడా అభ్యర్థిని బరిలో దింపింది. దీనివల్ల ఎవరికి లాభం?

మంత్రి : కాంగ్రెస్ అభ్యర్థి నంద్యాల బరిలో ఉండడం వల్ల ఎవరికీ లాభం ఉండదని నా అభిప్రాయం. అది కాంగ్రెస్‌కే నష్టం. ప్రజలు ఆ పార్టీని పట్టించుకోరు. మూడేళ్ల తరువాత ఆ పార్టీ మూలుగుతోందనుకుంటారు. కాంగ్రెస్ పెద్ద పోటీకాదు. పెద్ద ప్రభావమేమీ ఉండదు.

ప్రశ్న: నంద్యాల ఎన్నికలో భారీగా డబ్బు చేతులు మారుతుందోన్న ఆరోపణలు ఉన్నాయి.

మంత్రి: నంద్యాలలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి రాజకీయ జీవితం చూస్తే ఆయన ప్రజల బాగోగులు కాకుండా డబ్బునే నమ్ముకుని రాజకీయం చేస్తున్నారు. గత ఎన్నికల్లో కూడా ఆయన డబ్బునే నమ్ముకున్నారనే అభిప్రాయాలున్నాయి. నేను మాత్రం ఎప్పుడూ నంద్యాల ఎన్నికను చూడలేదు. ఇప్పుడైతే ఆయన ప్రజల్లో తిరగడం లేదు. ఊరూరూ తిరిగి ప్రజలను ఓట్లడగడం లేదు. ఓటరు వద్దకు వెళ్లి, ఓటు అడగలేని పరిస్థితిలో ఉన్నాడంటే మరి ఆయన పూర్తిగా ఎన్నికను వదిలేసైనా ఉండాలి.. లేదంటే డబ్బు సంచులున్నాయనే భ్రమలోనైనా ఉండాలి. నంద్యాల ఉప ఎన్నికలో డబ్బు పని చేయదు. వైసీపీకి ప్రయోజనం ఉండదు.

India's largest trade partner?

Current Affairs & GK

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these



A. Ravi Prakash Reddy
Senior Faculty

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2 6) 1 11) 1 16) 5 22) 1 28) 3
2) 1 7) 3 12) 4 17) 1 23) 3 29) 1
3) 5 8) 5 13) 3 18) 1 24) 1 30) 2
4) 3 9) 2 14) 1 19) 1 25) 4 31) 2
5) 1 10) 1 15) 1 20) 2 26) 5 32) 5
21) 2 27) 2 33) 4

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఏయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఏయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J డి) 36×10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్‌ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు


21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్పెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2 Rt$ డి) $w = i^2 t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2 R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: **198**

విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్

అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి

వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు

ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.1000

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

చిరునామా: Director of Medical Education, AP, Vijayawada

వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు

కోర్సు ఫీజు: రూ.18,000

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది

కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్

అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.

ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.

క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు

క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26

యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**‌నకు దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యుమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్

అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11

వెబ్‌సైట్: www.iitbmonash.org

జీఈఆర్ సర్వే పూర్తి: ఎంఈవో

ఉయ్యాలవాడ: మండలంలోని అన్ని గ్రామాల్లో జీఈఆర్ సర్వే పూర్తి చేశామని ఎంఈవో రఘురామిరెడ్డి సోమవారం తెలిపారు. మండలంలో నాలుగేళ్ల నుంచి పదహారేళ్ల వయసు ఉన్న 408ని గుర్తించామని తెలిపారు. వివిధ రాష్ట్రాలలో చదువు కొనసాగిస్తున్నారని తెలిపారు. మండలంలో 9 మంది పాఠశాలలకు వెళ్లని పిల్లలు ఉన్నారని, వీటి నివేదికలు ఆన్‌లైన్‌లో పొందుపరచి ఉన్నతాధికారులకు పంపామని ఆయన తెలిపారు.

రావి చెట్టుకు ప్రత్యేక పూజలు


ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

ఉయ్యాలవాడ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్న రావి చెట్టుకు మహిళలు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అమావాస్య సందర్భంగా రావి చెట్టు చుట్టూ మహిళలు 108 ప్రదక్షిణలు చేసి దారం చుట్టారు. చెట్టుకు పసుపు, కుంకుమ రాసి, కాయా కర్పూరం సమర్పించారు. భగవద్గీత చదివారు.

వైభవంగా గీతా పారాయణం


గీతా పారాయణం చేస్తున్న మహిళలు

చాగలమర్రి: మండల కేంద్రంలోని శివ రామానంద ఆశ్రమంలో వర్షం కోసం మహిళలు గీతాపారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం వరుణ దేవుడు కరుణించాలంటూ గీతా పారాయణ వ్రతం, భజన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కనకమ్మ, శివయ్య, విజయభాస్కరరెడ్డి, శివ రామ ప్రసాద్, వాసవి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ కనెక్షన్‌దారులపై కేసు

ఉయ్యాలవాడ: మండలంలోని బోడెమ్మనూరు, పెద్దయమ్మనూరు, పుచ్చకాయలపల్లె, గోవిందపల్లె, హరివరం, ఉయ్యాలవాడ గ్రామాల్లో అక్రమ విద్యుత్ కనెక్షన్లు తీసుకున్న 15 మందిపై కేసు నమోదు చేసి రూ.2లక్షలు జరిమానా విధించామని విద్యుత్ డీపీఈ, ఏడీఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం గ్రామాల్లోని తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకున్నవారిపై కేసులు నమోదు చేశారు. ఎవరైనా విద్యుత్ అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ ప్రభాకరయ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పంటల వివరాలు నమోదు


వివరాలు నమోదుచేస్తున్న వ్యవసాయ విస్తరణాధికారులు

రుద్రవరం: రైతులు సాగు చేసిన పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు సోమవారం తెలిపారు. మండలంలో సర్వే నెంబర్ల వారిగా రైతులు సాగు చేసిన పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు. పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లితే ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందని తెలిపారు. మండలంలో మిరప, పత్తి, మొక్కజొన్న, మినుము, పెసర, వరి పంటలు సాగు చేశారని తెలిపారు. మిగిలిన పంటలను కూడా నమోదు చేస్తున్నామని ఆయన తెలిపారు. అధికారులు సోమవారం పంటల వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

రేడియో ద్వారా విద్యాబోధన


ఓజీ తండాలో రేడియో ద్వారా పాటలు వింటున్న విద్యార్థులు


ఆలమూరులో..

రుద్రవరం: విద్యాశాఖలో విద్యార్థులకు కొత్త రకం బోధన సోమవారం ప్రారంభించారు. రేడియోలో మన పండుగలు అనే పాఠ్యాంశం విందాం. .నేర్చుకుందాం విద్యార్థులకు రేడియో ప్రసంగం వినిపించారు. మండలంలోని ఆలమూరు ప్రాథమిక పాఠశాల సీఆర్పీ రహంతుల్లా రేడియో పాఠాలను విద్యార్థులకు వినిపించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు రేడియో ద్వారా మన పండుగలు అనే పాఠ్యాంశం వినిపించినట్లు తెలిపారు. రేడియో ద్వారా విద్యార్థులు వినడంతో విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందని, గ్రహించే శక్తి కూడా ఎక్కువ అవుతుందని అన్నారు.

చాగలమర్రిలో..

మండలంలోని ప్రాథమిక పాఠశాలలో నిలిచి పోయిన రేడియో పాఠ్యాంశాల బోధన తిరిగి ప్రారంభించినట్లు ఎంఈవో అనూరాధ తెలిపారు. సోమవారం ఓజీ తండా పాఠశాలలో గిరిజన విద్యార్థులకు రేడియో ద్వారా విందాం.. నేర్చుకుందాం అనే అంశంపై బోధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో రేడియో ద్వారా విద్యా బోధన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎంఈవో తెలిపారు. పాఠశాల హెచ్‌ఎంలు రేడియో ద్వారా విందాం. . నేర్చుకుందాం అనే కార్యక్రమాన్ని విద్యార్థులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జైలాబ్బీన్, సీఆర్పీ అమీర్‌ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

ఆళ్లగడ్డ: జిల్లా కేంద్రంలని కట్టమంచి పాఠశాల విద్యార్థిని ప్రీతిబాయి అనుమానాస్పద మృతికి నిరసనగా ఏఐఎస్ఎఫ్ పిలుపు సోమవారం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలలు మూసివేశారు. దీంతో బంద్ ప్రశాంతంగా జరిగింది.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఈవోపీఆర్డీ శివమల్లేశ్వరప్ప

శిరివెళ్ల: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈవోపీఆర్డీ శివమల్లేశ్వరప్ప సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్యాంకులను తరచూ శుభ్రం చేసి క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.

'గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం'

రుద్రవరం: గ్రామాభిభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ నరసింహులు, కార్యదర్శి ప్రభాకర్ అన్నారు. మండలంలోని చందలూరు గ్రామంలో సోమవారం దోమల నివారణకు విధుల వెంట మందును పిచికారి చేయించారు. పారిశుధ్యం లోపించకుండా ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో చెత్త రోడ్లపై వేయకూడదని కోరారు. ప్రజలు సహకరిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని వారు అన్నారు. గ్రామంలో పారిశుధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. అనారోగ్యంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు కోరారు.

'విద్యార్థి సంఘాల దాడి అమానుషం'

చాగలమర్రి: జిల్లా ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాలు దాడి చేయడం అమానుషమని ప్రైవేటు పాఠశాలల సంఘం మండల అధ్యక్షుడు మల్లికార్జున అన్నారు. సోమవారం ప్రైవేటు పాఠశాలలను మూసివేసి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. విద్యార్థి సంఘాలు ప్రవర్తించిన తీరు శోచనీయమన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్లు అన్సర్ బాషా, సుదర్శన్‌రెడ్డి, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించండి: ఏపీఎం


మహిళలలతో మాట్లాడుతున్న ఏపీఎం గురుస్వామి

ఉయ్యాలవాడ: పొదుపు మహిళలు బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలని వెలుగు ఏపీఎం గురుస్వామి మహిళలకు సూచించారు. పొదుపు మహిళలతో సోమవారం ఆయన మాట్లాడారు. రుణాలు సకాలంలో చెల్లిస్తే వడ్డీలేని రుణాలు వర్తిస్తాయని తెలిపారు. రుణాలతో జీవనోపాధులను పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెంది కుటుంబ వికాసానికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ గోపాలకృష్ణ, అకౌంటెంట్ బాషా పాల్గొన్నారు.

'ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ చేయాలి'


మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీలత

చాగలమర్రి: ప్రతి ఇంటిని జియోట్యాకింగ్ చేయాలని ఎంపీడీవో శ్రీలత తెలిపారు. సోమవారం ఈవోఆర్డీ సుబ్బారెడ్డి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శుల సమీక్ష నిర్వహించారు. మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా పంచాయతీ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి జియో ట్యాగింగ్ చేయాలని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. పైపులైన్ల లీకేజీ, ట్యాంకులను శుభ్రం చేయడం, మురుగు కాలువల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఈవో వెంకటేశ్వర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి: ఎస్‌ఐ

దొర్నిపాడు: వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ రాంమోహన్‌రెడ్డి సూచించారు. ఆయన గణేశ్ ఉత్సవ కమిటీలతో సోమవారం సమావేశం నిర్వహించారు. విగ్రహాలను ప్రతిష్ఠించే నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. శాంతిభద్రలకు విఘాతం కల్గించే చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్నేహమంటే ఇదే

ఉయ్యాలవాడ: స్నేహమంటే ఇదే అని నిరూపిస్తున్నాయి పిల్లి, కుక్క. మండల కేంద్రం లోని సుబహాన్ బాషా కుక్కను, పిల్లిని పెంచు కుంటున్నాడు. జాతులు వేరైనా అవి కలిసే ఉంటున్నాయి. వీటికి ఏ ఆహారం పెట్టినా రెండు కలిసి తింటున్నాయి. ఒకే కప్పులో పాలు తాగుతున్నాయి.



ఒకే కప్పులో పాలు తాగుతున్న కుక్క, పిల్లి

'ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి'

చాగలమర్రి: అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎంఆర్ టీకాలు తప్పక వేయించాలని సూపర్ వైజర్ రామలింగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక 16,17 అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేశారు. గ్రామంలో 9 నెలల నుంచి 15 ఏండ్లలోపు పిల్లలను గుర్తించి టీకాలు వేస్తున్నామని, ఒకే టీకాతో రెండు వ్యాధులు నయం అవుతాయని, టీకాల వల్ల చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఆయన చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులకు టీకా

ఆందోళనలో కౌలు రైతులు

● సకాలంలో కురవని వర్షాలు ● కౌలు నష్టమేనని రైతుల ఆవేదన ● ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

ఆళ్లగడ్డ: వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసుకోవటానికి సకాలంలో వర్షాలు కురవ లేదు. దీంతో ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. అడపాదడపా కురిసిన వర్షాలకు మినుము, పెసర, కంది, మొక్కజొన్న పంటలను రైతన్నలు సాగు చేశారు. ఈ పంటలకు నీరు కావాల్సిన సమయంలో వర్షాలు కురవలేదు. రైతన్నలు సాగు చేసిన మినుము, పెసర పంటలపై కనీసం విత్తన ఖర్చు కూడా రాదన్న ఆలోచనతో వాటిని సుమారు 2వేల హెక్టార్లలో దున్నేశారు.

పత్తి సాగుకు ఎకరాకు రూ. 40వేలు కౌలు

ఖరీఫ్ సీజన్‌లో రైతన్నలు సీడు పత్తిని సాగు చేసేందుకు కౌలు రూ. 40వేలతో ఏప్రిల్ నెలలోనే ఒప్పందం చేసుకొని ముందస్తుగా డబ్బులు భూ యజమానులకు చెల్లించారు. వర్షాలు సకాలంలో కురవలేదని, కౌలు చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని కౌలు రైతులు భూ యజమానులను కోరుతున్నారు. ఇవ్వని పక్షంలో రబీ, వచ్చే ఖరీఫ్ పంటల సాగుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు

ఆందోళనలో కౌలు రైతులు

కౌలు రైతులు ఆందోళనతో ఉన్నారు. వర్షాలు లేకపోవడంతో చాలామంది రైతులు భూములను యజమానులకు తిరిగి ఇచ్చేస్తున్నారు. దిగుబడి ఆశించిన స్థాయిలో ఉండదని వారు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కౌలు రైతులు కోరుతున్నారు.



పత్తి పంట

పత్తి సాగు చేశా

ఐదెకరాల్లో పత్తి సాగు చేశా. ఈ పంటపై ఎకరాకు కనీసం రూ. 80వేలు పెట్టుబడి పెట్టాలి. అయితే పంటపై మంచి దిగుబడి వస్తే రెండింతలు ఆదాయం ఉంటుంది. లేకుంటే నష్టాలు తప్పవు.



\- వెంకటేశ్వర్లు, రైతు, దొర్నిపాడు

ఖరీఫ్ సాగు విస్తీర్ణం తగ్గింది

వ్యవసాయ సబ్ డివిజన్‌లో వర్షాలు సకాలంలో కురవలేదు. దీంతో రైతులు పత్తి సాగు చేయలేక పోయారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం తగ్గడంతో రబీ పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతాయి.



\- వరప్రసాద్, ఏడీఏ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పారిశుధ్యానికి ప్రాధాన్యం

రాముడు, ఎంపీడీవో, ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ: గ్రామాల్లో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని ఎంపీడీవో రాముడు అన్నారు. మండలానికి 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో తాగునీరు, పారిశుధ్యానికి ఖర్చు చేయాలని కార్యదర్శులకు సూచించినట్లు తెలిపారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన మరిన్ని వివరాలు..



ప్ర: వ్యక్తి మరుగుదొడ్ల పరిస్థితి ఎలా ఉంది?
జ: 17 పంచాయతీల్లోనూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ప్రజలకు సూచించాం.
ప్ర: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి గ్రామాలను దత్తత తీసుకున్నారా?
జ: మండలంలోని మూడు గ్రామాలను దత్తత తీసుకున్నాం. ఇందులో ఎంపీడీవో, ఈవోఆర్డీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు ఒక్కొక్క గ్రామాన్ని దత్తత తీసుకున్నాం. వీటిల్లో వంద శాతం వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలి.
ప్ర: గ్రామాల్లో డంప్ యార్డుల నిర్మాణం చేపట్టారా?
జ: స్థల సేకరణ జరుగుతోంది. పూర్తి కాగానే ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తాం.
ప్ర: ఫారం పాండ్స్ నిర్మాణాలు ఎలా ఉన్నాయి?
జ: వీటి నిర్మాణాలు కొనసాగుతున్నాయి.
ప్ర: గ్రామాల్లో ఏఏ అభివృద్ధి పనులు చేపడుతున్నారు?
జ: ఉపాధిహామీ, 14వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్లు వేస్తున్నాం.
ప్ర: గ్రామ కార్యదర్శుల ఖాళీలు ఉన్నాయా?
జ: నల్లగట్ల, లింగందిన్నె కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
ప్ర: ఇంటి పన్నులు వసూలయ్యాయా?
జ: వంద ఇంటి పన్నులు వసూలయ్యాయి. ఇళ్ల కొలతల ప్రకారంగా పన్నులు వసూలు చేశాం.
ప్ర: గ్రామ పంచాయతీ సచివాలయాలు పూర్తయ్యాయా?
జ: 16 పంచాయతీల సచివాలయాలు పూర్తయ్యాయి.

'టీటీడీ మాజీ చైర్మన్ ప్రసాద్ మృతి తీరని లోటు'

ఆళ్లగడ్డ: తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ ప్రసాద్ అకాల మరణం సమరసత సేవా సమితికి తీరని లోటని ఆ సంస్థ కన్వీనర్ పుల్లయ్య అన్నారు. సేవా సమితి సభ్యులు పట్టణంలోని కార్యాలయంలో సంతాప సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఆయన మృతి హిందూ ధర్మప్రచారానికి తీరని లోటని అన్నారు. సమావేశంలో సమరసత ప్రచారక్ కమిటీ సభ్యులు నాగేంద్ర, రామకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఆళ్లగడ్డ: పట్టణంలోని అభ్యుదయ కాలనీలో ఉంటున్న సావిత్రి(45) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె అంత్యక్రియల కోసం బృందావన్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ ఈప నగండ్ల శ్రీనివాసులు రూ. 2వేలు కుటుంబ సభ్యులకు సోమవారం అందించారు.

'ఉప ఎన్నికలో టీడీపీ విజయం ఖాయం'

చాగలమర్రి: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం ఖాయమని టీడీపీ నాయకులు, గ్రామ సర్పంచ్‌లు దేశరెడ్డి, నరసింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎంపీపీ కార్యాలయంలో సోమవారం వారు మాట్లాడుతూ దివంగత భూమానాగిరెడ్డి, శోభానాగిరెడ్డి ప్రజలకు ఎన్నో సేవలు చేశారని, వారి కుటుంబాన్ని గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే టీడీపీని గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం, లక్ష్మీరెడ్డి, ప్రమోద్‌కుమార్, మాబువలి, మౌలాలి పాల్గొన్నారు.

'బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలి'

రుద్రవరం: బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలని సీఆర్పీ రహంతుల్లా అన్నారు. ఆల మూరు గ్రామానికి చెందిన మహమ్మద్ అనే బడి బయటి అబ్బాయిని సోమవారం 5వ తరగతిలో చేర్పించారు. ఆయన మాట్లాడుతూ చదువుకుంటే ప్రగతి వైపు బాట వేయవచ్చన్నారు. పిల్లలతో పని చేయించడం నేరమని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పసుపు పంటల పరిశీలన

రుద్రవరం: పసుపు తోటలను ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని రెడ్డిపల్లె, రుద్రవరం, నాగులవరం గ్రామాలకు చెందిన 25 ఎకరాల్లో కొత్త రకం పసుపు తోటలను సాగు చేసినట్లు తెలిపారు. పసుపు పంటల ఎదుగుదల బాగుందన్నారు. ఎలాంటి చీడలు ఆశించలేదని ఆయన తెలిపారు. పసుపు పంటలకు ఎలాంటి ఎరువులు ఎంత మోతాదులో వేయాలో రైతులకు ఉద్యాన శాఖ అధికారి సూచించారు.



పంటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి శ్రీధర్

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఆనందో బ్రహ్మ
భవాని:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ మినీ:	మాయన్నార్
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	ఫిదా

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	30
వంకాయలు	30
బంగాళాదుంప	25
మిర్చికాయలు	40
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	20
ఉల్లిగడ్డలు	20
చిక్కుడు కాయలు	40
అల్లం	80

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రేపు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

కర్నూలు(రాజ్‌విహార్): ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు వెంకటస్వామి సోమవారం తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సిటీ కాంగ్రెస్ కమిటీ, మండలాధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి సబ్సిడీ విత్తనాల పంపిణీ : జేడీఏ

కర్నూలు(అగ్రికల్చర్): మంగళవారం నుంచి ప్రత్యామ్నాయ పంటల సాగు కింద స్వల్ప పంటల కోసం 100 శాతం సబ్సిడీతో విత్తనాలను డీసీఎంఎస్ కేంద్రాలలో అర్హులైన రైతులకు పంపిణీ చేస్తామని వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ సోమవారం తెలిపారు. కంది 80 క్వింటాళ్లు, సద్ద 112 క్వింటాళ్లు, పొద్దుతిరుగుడు 20 క్వింటాళ్లు, జొన్న 1356 క్వింటాళ్లు, కొర్ర 101 క్వింటాళ్లు, ఉలువలు 100 క్వింటాళ్ల విత్తనాలను రైతుల కోసం సిద్ధంగా ఉంచామని తెలిపారు. రైతులకు 50 ఎకరాలకు మించి ఇవ్వమని స్పష్టం చేశారు. ప్రస్తుతం సబ్సిడీపై విత్తనాలు తీసుకున్న రైతులు తప్పనిసరిగా పొలంలో విత్తాలని, విత్తనం వేయని రైతుల నుంచి ఆ విత్తన ధరను రికవరీ చేస్తామన్నారు. బయోమెట్రిక్ ద్వారా విత్తనాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఎంపీఈవో, ఏవో ధ్రువీకరించిన రైతులకే ఈ విత్తనాలను పంపిణీ చేస్తారని జేడీఏ తెలిపారు.

సైకాలజిస్టుల రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జయారెడ్డి



రాష్ట్ర సదస్సులో మట్లాడుతున్న డాక్టర్ జయారెడ్డి

కర్నూలు(హస్పిటల్): ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కర్నూలుకు చెందిన ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ శిరిగిరెడ్డి జయారెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం గుంటూరులో రాష్ట్ర సైకాలజిస్టుల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో రాష్ట్ర 13 జిల్లాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉమామహేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, గౌరవ అధ్యక్షుడిగా భాస్కరరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జయారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం విద్యాసంస్థలు తప్పనిసరిగా సైకాలజి స్టులను నియమించుకోవాలని జీవోను విడుదల చేసిందని చెప్పారు. సైకాలజిస్టులను నియమించుకుంటే విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిలు తగ్గుతాయని, ఆత్మహత్యలు ఇతర సమస్యలు పరిష్కరించవచ్చునని అన్నారు.

నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

కర్నూలు(న్యూసిటీ): దేశవ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, బ్యాంకు అప్పుల ఎగవేతదారులపై చ ర్యలు తీసుకోవాలంటూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేస్తున్నట్లు యూనియన్ కన్వీనర్ బి.నాగరాజు సోమవారం తెలిపారు. మంగళ వారం ఉదయం గాయత్రిఎస్టేట్‌లో నిర్వహించే సభకు బ్యాంకు ఉద్యోగులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బి.నాగరాజు మాట్లాడుతూ బ్యాంకులను ప్రైవేటీ కరణ చేయకూడదని, ఒక దాంట్లో ఒకటి వీలీనం చేయరాదని, దేశవ్యాప్తంగా రూ. 8లక్షల కోట్లు తిరిగిరాని అప్పులు ఉన్నాయని వాటిని వెంటనే రికవరీ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ వ్యక్తులకు బ్యాంకులు పెట్టేందుకు లైసెన్సులు ఇవ్వరాదన్నారు. దేశ సంపదంతా బడా పారిశ్రామిక చేత్తలోకి వెళ్లిపోయిందని, బ్యాంకింగ్ వ్యవస్థన కార్పొరేట్ వ్యక్తుల ఆధీ నంలోని వెళ్లకుండా బయటికి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలను రూపొందించాలని ఆయన కోరారు.

ఉత్తరాలు, మనీ ఆర్డర్లను పోస్టాఫీసుల వద్దనే తీసుకోవాలి

పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు

కర్నూలు(న్యూసిటీ): దేశవ్యాప్తంగా ఈ నెల 16వ తేదీ నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెలో ఉన్న కారణంగా ప్రజలు ఉత్తరాలను, మనీఆర్డర్లను పోస్టాఫీసుల వద్దకే వెళ్లి తీసుకోవాలని కర్నూలు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ.సుబ్బారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా స్పీడ్‌పోస్టులు, ఉత్తరాలు, రిజిస్టర్ పోస్టులను పోస్టాఫీసు దగ్గరకే వెళ్లి ఏదైనా ఐడెంటిటి కార్డు చూపించి పొందాలని ఆయన సూచించారు. ఈ విషయాన్ని గ్రామీణ ప్రాంతాల ప్రజలు గమనించాలని ఆయన కోరారు. అత్యధిక శాతం పోస్టుమెన్‌లు సమ్మెలో ఉండటంతో ఈఅంతరాయం జరిగిందని ఆయన వివరించారు.

మళ్లీ నిరాశే

- ఆరుతడి పంటలకే సాగునీరు ఇస్తూ ఐసీసీ నిర్ణయం
- నీటి విడుదలపై 28కి మరో వాయిదా


బెంగళూరులో జరిగిన ఐసీసీ సమావేశం

హాలహర్వి: తుంగభద్ర జలాశయం ఆయకట్టు రైతుల ఆశలపై బోర్డు అధికారులు, ప్రజాప్రతినిధులు మరోసారి నీళ్లు చల్లారు. ఖరీఫ్ సాగు పూర్తవుతున్న నేపథ్యంలో నీటి విడుదలపై టీబీపీ బోర్డు అధికారులు ఎలాంటి నిర్ణయం తీసు కోకపోవడంతో అన్నదాతలు అయోమయంలో పడ్డారు. సోమవారం బెంగళూరులో అకస్మికంగా ఏర్పాటు చేసుకున్న ఐసీసీ సమావేశం ఆయకట్టు రైతులకు మరోసారి చేదు అనుభవం మిగిల్చింది. కాకపోతే ఆరుతడి పంటలకే సాగునీరు ఇస్తామని, వరికి ఇవ్వలేమని తేల్చి చెప్పేశారు. ఆరుతడి పంటలకు సైతం నీటి విడుదలపై ఈ నెల 28న మరోసారి సమావేశం కావాలని కర్ణాటక పాలకులు, బోర్డు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో కర్ణాటక, ఆంధ్ర అన్నదాతలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సాగుకు అదును దాటిపోతున్నా అధికారులు తగిన నిర్ణయం తీసుకోలేదని మండిప డుతున్నారు. ఉన్న నీటిని ఏ ఏ జిల్లాలకు ఎన్ని టీఎంసీలు ఇవ్వాలి? ఆ నీరు ఎప్పుడు విడుదల చేస్తారు? ఏఏ పంటలకు ఇస్తారు? అనే విషయాల్లో ఇప్పటికీ నిర్ణయం తీసుకోకపోవడం ఏమిటని అంటున్నారు.

ఇప్పటికే కర్ణాటకలో సాగునీటి విడుదలకై అధికారులపై ఒత్తిడి తెస్తూ ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. అధికారులు మాత్రం నిర్ణయం తీ సుకోకుండా వాయిదాల మీద వాయిదాలతో సమావేశాలు నడుతుపుతున్నారు. అందు వల్ల 28వ తేదీ అయినా సరైన నిర్ణయం తీసుకొని సాగు నీరు విడుదల చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి జరుపుకోండి: ఎస్పీ

కర్నూలు: వినాయకచవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గోపినాథ్ జెట్టీ తెలిపారు. పోలీసులు అమలు చేసే నిబంధనలు పాటించి అందరూ సహకరించాలని కోరారు.

- ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వినాయక విగ్రహ మండపాలు ఏర్పాటు చేసుకోవాలి.
- విద్యుత్ సరఫరాకు, వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా మండపాలు ఏర్పాటు చేయరాదు.
- వినాయక విగ్రహ నిర్వాహకులు ముందుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కచ్చితంగా అనుమతి పొందాలి.
- విగ్రహాల వద్ద రికార్డింగ్ డాన్సులు, సినిమా పాటలు నిషేధం.
- పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు, ఆసుపత్రులకు ఇబ్బంది కలిగించేలా లౌడ్ స్పీకర్లు పెట్టరాదు.
- రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు, మైకులు ఆపి వేయాలి
- 24 గంటలు విగ్రహాల వద్ద ఒకరు విధిగా పర్యవేక్షించుకునే బాధ్యత మండపం నిర్వహకులదే.
- ఆర్గనైజర్లు పోలీసులకి అందుబాటులో ఉండి, పోలీసుస్టేషన్ ఫోన్ నెంబర్లు కలిగి ఉండాలి.
- ఏమైనా సమస్యలుంటే డయల్ 100కు గాని, దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో గాని సమాచారం అందించాలి.
- వినాయక చవితి ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు.
- శాంతియుత వాతవరణానికి భంగం వాటిల్లే విధంగా ఎవరూ ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
- మత సామరస్యానికి కర్నూలు జిల్లా ప్రతీక అని, కుల, మత విభేదాలు లేకుండా ప్రజలందరూ సోదర భావంతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకొనేందుకు గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సభ్యులు, నిర్వాహకులు, మేధావులు, మత పెద్దలు, రాజకీయ పార్టీలు, యువత, మీడియా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ తెలిపారు.

రేపు, ఎల్లుండి ప్రకృతి వ్యవసాయ ప్రత్యేకాధికారి పర్యటన

కర్నూలు(అగ్రికల్చర్): రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్ ఈనెల 23, 24వ తేదీల్లో కర్నూలు జిల్లాలో పర్యటిస్తారని వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఈనెల 23న విజయవాడ నుంచి వస్తారని ఆమె తెలిపారు. ఈనెల 24న డోన్ మండలం కొత్తకోట, ఓర్వకల్లు తదితర చోట్ల ప్రకృతి వ్యవసాయం ప్రగతిని పరిశీలిస్తారని ఏవో శేషాద్రి తెలిపారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: అనబెల్, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, లై **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** నేనే రాజు నేనే మంత్రి, లై, ఫిదా, **భరత్ కాంప్లెక్స్:** లై, నక్షత్రం, ప్రతీకారం **విక్టరీ:** బాహుబలి 2.

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రుగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▸ ....
2. డిరాబ ▸ ....
3. వియంష ▸ ....
4. క్కువఎ ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▸ ....
2. MBOB ▸ ....
3. WODO ▸ ....
4. DETI ▸ ....


రంగులు దిద్దండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను

లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను

వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

అట్టహాసంగా

28వ క్లస్టర్ లెవెల్ గేమ్స్ ప్రారంభం

హాజరైన ఏడు జిల్లాల క్రీడాకారులు
క్రీడలతో స్నేహబంధం: తహసీల్దార్ వెంకటేశ్వర్లు

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మండలంలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో 28వ క్లస్టర్ స్థాయి ఆటల పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. విద్యాలయం ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పోటీలకు తహశీల్దార్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి క్రీడాజ్యోతి వెలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తగ్గడమేగాక ఇరు ప్రాంతాల విద్యార్థుల మధ్య స్నేహబంధాలు బలపడతాయన్నారు. విద్యాలయం ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనేందుకు అనంతపురం, కడప, నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం-1, ప్రకాశం-2, పుదుచ్చేరి, కర్నూలు జిల్లాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు హాజరయ్యారన్నారు. రెండు రోజుల పాటు జరిగే కబడ్డీ, ఖోఖో, చెస్, స్కిప్పింగ్, యోగా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఆకట్టుకున్న విద్యార్థుల కవాతు, నృత్య, విన్యాసాలు:
జవహర్ నవోదయ విద్యాలయంలో 28వ క్లస్టర్ లెవెల్ గేమ్స్ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల కవాతు, నృత్యాలు, యోగా విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్‌దాసు, విద్యాలయం వైద్యులు గోపాల్‌రెడ్డి, విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం


గౌరవ వందనాన్ని అందుకుంటున్న దృశ్యం


పరిచయం చేసుకుంటున్న అధికారులు


కబడ్డీ పోటీలో తలపడ్డ విద్యార్థులు


యోగాసనాలు చేస్తున్న విద్యార్థినులు

శాంతి భద్రతలే ధ్యేయంగా పని చేయండి

● రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ఇక్బాల్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలని రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ సూచించారు. నంద్యాలలోని టౌన్ హాల్‌లో సోమవారం ఎలక్షన్ బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులతో, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ ఐజీ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగిం చుకునేలా పోలీసులు వాతావరణం కల్పించా లని అన్నారు. ఓటర్ల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని అన్నారు. పోలీసులు ఉన్నారన్న ధైర్యం ఓటర్లకు కల్పించి వారిలో భద్రత భావం పెంచాలని సూచించారు. బాధ్యతా యుతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖ కు మంచి పేరు తేవాలని సూచించారు. పోలింగ్ ఆఫీసర్ల అనుమతి లేనిదే పోలింగ్ కేంద్రంలోకి వెళ్లరాదని అన్నారు.


మాట్లాడుతున్న రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ఇక్బాల్

40 గ్రామాలు, 42 వా ర్డుల్లో ఎస్ఐల ఆధ్వర్యంలో పికెటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కేంద్ర బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తును నియమించా మని అన్నారు. ఉప ఎన్నికకు నంద్యాల టౌన్ ఇన్‌చార్జిగా చిత్తూరు జిల్లా ఎస్పీ రాజశేఖ ర్‌బాబు, నంద్యాల రూరల్ ఇన్‌చార్జిగా విశాఖ పట్నం ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, గోస్పాడు ఇన్‌చార్జిగా ప్రకాశం జిల్లా ఎస్పీ సత్య యేసుబాబును నియ మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజి డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్, ఎలక్షన్ సంఘం పరిశీలకుడు డేవిడ్ సన్, జిల్లా ఎస్పీ గోపినాథ్ జెట్టి పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాల అనుమతి నిరాకరణ: భన్వర్‌లాల్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల నియోజకవర్గం ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లు, కెమెరాలు, వీడియో కెమెరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని రాష్ట్ర ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సత్యనారాయణకు సూచించారు. సోమవారం ఆర్‌వో కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్ జెట్టి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో భన్వర్‌లాల్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార పర్వం సోమవారం సాయంత్రంతో ముగియడంతో ఇతర ప్రాంతాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు నియోజకవర్గంలో, జిల్లాలో ఎక్కడా ఉండరాదని అన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రకటనలు ఇవ్వరాదని పేర్కొన్నారు. పోలింగ్ రోజున విద్యా సంస్థలకు, దుకాణాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, కార్మికులకు సెలవు ప్రకటించాలని చెప్పారు. చెక్‌పోస్టుల వద్ద భద్రతను మరింత పెంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాన్ని వీడియో ద్వారా చిత్రీకరించి వెబ్‌కాస్టల పర్యవేక్షణ కొరకు 10 పోలింగ్ కేంద్రాలకు ఒక టెక్నికల్ వారు పర్యవేక్షిస్తారని చెప్పారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద ఆయా ప్రాంతాల్లో గట్టి పోలీసు బలగాలను మొహరింప చేయాలని పేర్కొన్నారు. నంద్యాల అర్బన్, నంద్యాల రూరల్, గోస్పాడు మండల ప్రాంతాలకు ముగ్గురు ఐపీఎస్ అధికారులు నియమించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యనారాయణ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్, ఎస్పీ గోపినాథ్ జెట్టి పాల్గొన్నారు.

పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వహించండి: కలెక్టర్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నిక విధులను అధికారులు, సిబ్బంది పకడ్బందిగా నిర్వహించాలని కలెక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. సోమవారం ఆర్‌వో కార్యాలయంలో నోడల్, సెక్టర్ల అధికారులతో కలెక్టర్ సత్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లోని అధికారులకు నిర్దేంచిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ప్రతి అధికారితో సమయస్ఫూర్తితో మెలిగి పోలింగ్ విజయవంతం చేయాలని సూచించారు. మంగళవారం ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమంలో 20 రూట్లకు 20 సెక్టార్ అధికారులు ఉంటారని తెలిపారు. వారు తమరి రూట సామగ్రిని తీసుకొని వెళ్లాలని అన్నారు. సామాన్ల సరఫరాకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వీడియో చిత్రీకరణ, వెబ్ కాస్టింగ్ ఉంటుందని, దీనికి సంబంధించి 25 మంది సాంకేతిక బృందం పర్యవేక్షిస్తారని చెప్పారు. సిబ్బంది వారు తీసుకెళ్లిన బీయూను, సీయూను, వీవీ ప్యాడ్‌ను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

'బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు'

ఆలూరు: సమస్యల పరిష్కారం కోసం బ్యాంక్ ఉద్యోగులు మంగళవారం నుంచి తలపెట్టిన సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తాలుకా నాయకుడు నారాయణస్వామి ప్రకటించారు. సోమవారం జ్యోతిబసు భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, బ్యాంకుల విలీనాన్ని రద్దు చేయాలని, బ్యాంక్ ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

వలసబాట

వర్షాభావంతో గ్రామాల్లో తగ్గిన వ్యవసాయ పనులు

మంజూరు కాని ఉపాధి వేతనాలు

పట్టణాలకు వెళ్తున్న కూలీలు



ఆటోలో వలస వెళ్తున్న ముద్దనగేరి గ్రామ కూలీలు

ఆలూరు రూరల్: వర్షాభావంతో పనులు లేక కూలీలు వలసబాట పట్టారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో చేసేదేమీలేక కుటుంబాలు గద్వాల, బళ్లారి, బెంగళూరు, గుంటూరు తదితర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ఉపాధి పనులకు వెళ్లినా పనికితగ్గ వేతనం రావడం లేదని గ్రామాల్లో కూలీ లు వలసవెళ్లారు. ప్రస్తుతం మండ లంలో ఉపాధి పనులకు 500 మందికి పైగా వెళ్తున్నారు. 18 వారాలుగా ఉపాధి కూలీలకు రూ.1.50కోట్లు బకాయి రావాల్సి ఉంది. అయితే నెలలు గడిచినా రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక పనులకు వెళ్లినా డబ్బులు నెల తరబడి అయినా బ్యాంక్ ఖాతాలో జమ కావడం లేదు. దీంతో కూలీలు పనులకు వెళ్లేందుకు మొగ్గు చూపడం లేదు. వేతనాలు రాకపోవడంతో తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలో అర్థం కావడం లేదని కూలీలు వాపోయారు. మరో వైపు గ్రామాల్లో వేసిన పంటలు వర్షాలు లేక పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయ కూలీలు కుటుంబంతో సహా వలస వెళ్తున్నారు. మండల పరిధిలోని ముద్దనగేరి, కరడిగుడ్డం, అరికెర, తుంబళబీడు, హులేబీడు, అంగస్కల్, కురువళ్లి, మణేకుర్తి, మరకట్టు తదితర పనులు చేస్తున్న కూలీలకు సౌకర్యాలు కల్పించి వేతనాలను సక్రమంగా అందజేయాలని వ్యవసాయ కూలీలు కోరుతున్నారు.

గ్రామంలో ఉపాధి లేకనే..



గ్రామంలో ఉపాధి లేకనే వలసవెళ్తున్నాం. ఉపాధి పనులకు వెళ్లినా పనికితగిన వేతనం సక్రమంగా రావడంలేదు. వర్షాలు లేకపోవడంతో పంటల పరిస్థితి కూడా బాగాలేదు. పొలం పనులకు పిలిచేవారు కరువయ్యారు. ప్రభుత్వం పట్టించుకోవాలి.

- మంగయ్య, ముద్దనగేరి

ఉపాధి వేతనాలు సక్రమంగా అందించాలి



ఉపాధి కూలీలకు వేతనాలను సక్రమంగా అందించాలి. వేతనాలు రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. పనులు చేసే ప్రదేశాల్లో తాగునీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. వలసలు వెళ్లకుండా నివారణ చర్యలు చేపట్టాలి.

- నారాయణస్వామి, సీపీఎం నాయకుడు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

తాగునీటి ఇబ్బందులు లేకుండా

ముందస్తు చర్యలు

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహినుద్దీన్



ఆలూరు రూరల్: పల్లెల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆలూరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహినుద్దీన్ అన్నారు.

ప్ర: తాగునీటి కష్టాలు ఎలా తీరుస్తారు?

జ: గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది లేకుండా ప్రణాళికబద్ధంగా సక్రమంగా నీరందిస్తాం.

ప్ర: రిజర్వాయర్లలో నీటి నిల్వ పరిస్థితి ఎలా ఉంది?

జ: ప్రస్తుతం జలాశయాల్లో పూర్తి స్థాయిలో నీరు నిల్వ చేసుకున్నాం. తాగునీటికి ఎలాంటి ఢోకా లేదు.

ప్ర: గ్రామాలకు ఎన్ని రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారు?

జ: మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నాం. నీటిని ప్రజలు వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి.

ప్ర: పైపులైన్ లీకేజీ వల్ల నీరు వృథా అవుతున్నాయి కదా?

జ: పైపులైన్ల లీకేజీలను ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తున్నాం. లీకేజీలను ముందుగానే పసిగట్టి గ్రామాలకు నిరంతరాయంగా నీటిని సరఫరా చేస్తున్నాం.

రాష్ట్ర స్థాయి

కబడ్డీ పోటీలకు ఎంపిక



ఈశ్వర్



మణికంఠ

ఆదోని(అగ్రికల్చర్): సెప్టెంబర్ 3వ తేదీ నుంచి జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పట్టణానికి చెందిన పిలిప్స్, హనుమాన్ టీంలకు చెందిన ఈశ్వర్, మణికంఠ ఎంపికయ్యారు. ఈ నెల 20వ తేదీన అండర్-19 విభాగంలో కర్నూలులో జరిగిన ఎంపికలో ఆదోనికి చెందిన వారికి అవకాశం కల్పించడం అభినందనీయమని సెలెక్షన్ కమిటీ సభ్యుడు అమర్‌ప్రకాష్, పీఈటీ రామన్న అన్నారు. జిల్లాలో 154 మంది పాల్గొనగా ఇందులో 20 మంది రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేశారు. తమ టీంలకు చెందిన వారిని సైతం ఎంపిక చేసినందుకు రాష్ట్ర స్థాయి సెలెక్షన్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

'డీజిల్ ధరను తగ్గించాలి'

ఆదోని(అగ్రికల్చర్): కర్ణాటకతో పోలిస్తే ఏపీలో డీజిల్ లీటర్ ధరపై రూ.6లు వ్యత్యాసం ఉందని మాజీ ఎమ్మెల్యే రాచోటి రామయ్య అన్నారు. సోమవారం డీజిల్ ధరలను తగ్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫ్యాక్స్ ద్వారా విన్నవించారు. పక్క పక్క రాష్ట్రాల్లోనే ఇలా ధరల్లో వ్యత్యాసం ఉండడం వల్ల కర్ణాటక రాష్ట్రానికి వెళ్లి వాహనదారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనివల్ల రాష్ట్రానికి వచ్చే ఆదాయానికి నష్టం జరుగుతుందన్నారు. ఈ విషయంపై దృష్టి సారించి డీజిల్ ధరలను తగ్గించాలని కోరామన్నారు.

ప్రజా నాయకుడిని కోల్పోయాం: మాజీ ఎమ్మెల్యే



మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్

ఆదోని టౌన్: ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ఎంతో చొరవను చూపిస్తూ ప్రజాదరణ పొందిన ఆలూరుకు చెందిన టీడీపీ యువ నాయకుడు కుమార్ గౌడ్ మృతి చెందడం ఎంతో బాధాకరమైన విషయమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాష్ జైన్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో పార్టీలోని యువతకు మార్గదర్శకుడిగా ఉంటూ ఎల్లెల్సీ బోర్డు చైర్మన్‌గా, రాష్ట్ర జలవనరుల శాఖ కమిటీ సభ్యుడిగా తన సేవలను అందించారని అన్నారు. ఇంతటి ప్రజాదరణ పొందిన నాయకుడు చిన్నయవస్సులో మృతి చెందడం వారి కుటుంబ సభ్యులుగా ఎంతో బాధపడుతున్నామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

అంత్యక్రియలకు తరలివెళ్లిన నాయకులు

చిప్పగిరి: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ అంత్యక్రియలకు సోమవారం చిప్పగిరి మండలం నుంచి టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా ఆదోనికి తరలి వెళ్లారు. జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు మీనాక్షినాయుడు, ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ వెంకటేశులు, మండల కన్వీనర్ భీమలింగప్ప, ఎంపీటీసీలు, వైసీపీ నుంచి ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు శీన, మండల కన్వీనర్ ఓబులేష్, మండల యూత్ నాయకుడు గుమ్మనూరు నారాయణ, నగరడోణ కిష్టప్ప, జనార్దన అంత్యక్రియలకు భారీగా తరలివెళ్లి కుమార్‌గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఫోరం తీర్పును బేఖాతర్ చేసిన

ఆలూరు తహసీల్దార్, సర్వేయర్లకు వారెంట్లు

కర్నూలు(లీగల్): జిల్లా వినియోగదారుల ఫోరం జారీ చేసిన ఆదేశాలను బేఖాతర్ చేసిన ఆలూరు మండల రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్లకు అరెస్టు వారెంట్లు జారీ చేస్తూ కర్నూలు జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు ఎస్.నజీరున్నిసా, సభ్యుడు శర్మ ఆదేశాలు జారీచేశారు. స్థానిక భాస్కర్ నగర్‌కు చెందిన ఫిర్యాది సయ్యద్ సుల్తానా తన భర్త పేరు మీద ఉన్న పొలాలను సర్వే చేసి సర్వే సర్టిఫికెట్‌ను జారీ చేయమని గతంలో రెవెన్యూ అధికారులను కోరింది. కాని అధికారులు సర్వే చేయకపోవడంతో ఆమె జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసు దాఖలు చేసింది. దీంతో ఫిర్యాదికి సర్వే సర్టిఫికెట్‌ను జారీ చేయమని తహసీల్దార్, సర్వేయర్లను ఆదేశిస్తూ ఫోరం ఈ ఏడాది మే 5వ తేదీన ఆదేశాలు జారీ చేసింది. అయినా కూడా సదరు తహసీల్దార్, సర్వేయర్లు ఫోరం ఆదేశాలను బేఖాతర్ చేయడంతో ఫోరం వారికి అరెస్టు వారెంట్లు జారీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

కుమార్‌గౌడ్ మృతికి పలువురి సంతాపం





వీరభద్రగౌడ్‌ను ఓదార్చుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి మసాల ఋజ్జప్ప

ఆదోని: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతికి పలువురు నాయకులు సంతాపం ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జడ్పీ చైర్మన్ రాజశేఖర్, జలవనరుల శాఖ చైర్మన్ కేఈ ప్రభాకర్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జున, తుగ్గలి నాగేంద్ర సతీమణి జడ్పీటీసీ వరలక్ష్మి నివాళి అర్పించారు. ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లోని టీడీపీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తరలివచ్చి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

'కుమార్‌గౌడ్ మృతి టీడీపీకి తీరని లోటు'



మాట్లాడుతున్న వైకుంఠం మల్లికార్జునచౌదరి

చిప్పగిరి: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి టీడీపీకి తీరనిలోటని ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం మల్లికార్జునచౌదరి అన్నారు. సోమవారం చిప్పగిరిలో ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ కుమార్‌గౌడ్ నియోజకవర్గంలో పార్టీలో మంచి నాయకుడి గా ఉంటూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారన్నారు. ఆయన అకాలమరణంతో టీడీపీకి తీరనిలోటని అన్నారు. వారి కుటుంబానికి, పార్టీకి అండగా ఉండి కుమార్‌గౌడ్ లోటును తాము తీరుస్తామని, కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. అలాగే నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 30 వేల మెజార్టీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కొండా రామాంజినీ, కొండా పెద్దన్న, మాల అంజినయ్య, ఎల్లంకి నారాయణస్వామి, పుల్లన్న, శీన, మహేష్, టీడీపీ యూత్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆదోని
5
కర్నూలు । మంగళవారం 22 ఆగస్టు 2017
ఆదోని | ఆలూరు | హొళగుంద | ఆస్పరి | హాలహర్వి | చిప్పగిరి

పాఠశాలలకు బియ్యం సరఫరా చేయాలి: ఎస్టీయూ

ఆదోని(అగ్రికల్చర్): మండలంలోని వివిధ పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకానికి బియ్యాన్ని వెంటనే సరఫరా చేయాలని ఎస్టీయూ నాయకుడు లోక్యనాయక్, నాగరాజు, ప్రసాద్ కోరారు. సోమవారం డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల నుంచి విరుపాపురం, బల్లేకల్, ఆరేకల్లు, అంబేద్కర్‌నగర్ పురపాలక పాఠశాలలకు బియ్యాన్ని పంపిణీ చేయడం లేదని అన్నారు. దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

కుమార్‌గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబునాయుడు

ఆదోని: ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సోదరుడు కుమార్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీడియాకు ప్రకటన జారీ చేశారు. టీడీపీలో చురుకుగా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న కుమార్‌గౌడ్ మృతి బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు ముద్దుబసవన్న గౌడ్ పార్టీలో సీనియర్ నాయకుడి అని, ఆయన తనయుడు కుమార్‌గౌడ్ కూడా తండ్రి తరహాలోనే పార్టీలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. సీనియర్ నాయకుడిని కోల్పోవడం టీడీపీ పార్టీకి తీరనిలోటన్నారు.

వైభవంగా బసవేశ్వరస్వామి రథోత్సవం




ఊరేగుతున్న బసవేశ్వరస్వామి రథోత్సవం, దిబ్బల సోమలింగప్ప తాతల రథోత్సవం

ఆదోని: మండలంలోని ఇస్వీ గ్రామంలో సోమవారం బసవేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. శ్రావణ మాసం చివరి వారం సందర్భంగా జోడు బసవేశ్వరస్వామికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. బసవేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు బారులుదీరారు. ఇస్వీ గ్రామ ప్రజలే కాకుండా కర్ణాటక నుంచి వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తాదులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. జోడు బసవేశ్వరస్వామిని స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు తమ మొక్కులను తీర్చుకున్నారు. సాయంత్రం 5 గంటలకు బసవేశ్వరస్వామి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. కార్యక్రమంలో సర్పంచ్ సుశీలమ్మ, ఎంపీ టీసీ రమిజాబీమగ్దూమ్, టీడీపీ నాయకులు గోవిందు, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

సోమలింగప్ప తాతల రథోత్సవం

హాలహర్వి: మండలంలోని గూళ్యం గ్రామ సమీపంలో వెలసిన దిబ్బల సోమలింగప్ప తాతల రథోత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం అమావాస్య కావడంతో ఉదయం స్వామి వారికి చుట్టుపక్కల గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తుల సమక్షంలో పల్లకోత్సవం అనంతరం రథోత్సవాన్ని ముందుకు లాగారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దిబ్బలింగ, సోమలింగ, లక్ష్మీకాంత్, చిన్నఅంబన్న పాల్గొన్నారు.

మొళగవలిల్లో నాగనాథలింగేశ్వరస్వామి

ఆలూరు: మండలంలోని మొళగవల్లి గ్రామంలో సోమవారం వైభవంగా నాగనాథలింగేశ్వరస్వామి రథోత్సవం జరిగింది. గ్రామంతో పాటు మద్దికెర, ఆలూరు, పత్తికొండ, కర్ణాటక ప్రాంతం నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకవేణమ్మ, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ రామనాథ్‌యాదవ్, ఎంపీటీసీ తిమ్మప్ప పాల్గొన్నారు.



మొళగవల్లి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

'ప్రీతిబాయి ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలి'

ఆదోని(అగ్రికల్చర్): కర్నూలు కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో ప్రీతిబాయి అనే విద్యార్థిని ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి భీమాస్ కూడలిలో ఆందోళన చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం చేరుకొని ఆర్డీవో ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, పీవైఎల్, ఏఐవైఎఫ్ నాయకులు సునీల్, షాబీర్, రవి, వీరేష్, మహేష్, నబి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య ఒత్తిళ్లతోనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందన్నారు. తల్లిదండ్రులకు వెంటనే న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.



ఆర్డీవో ఓబులేసుకు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

ప్రీతిబాయి ఆత్మహత్యకు కారణమైన కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తాలుకా నాయకుడు ఎస్కే గిరి, డివిజన్ అధ్యక్షులు నాగరాజు, మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థిని చావుకు కారణమైన పాఠశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, రవి, ఈరన్న, పురుశోత్తం పాల్గొన్నారు.

ఆస్పరిలో..

ప్రీతిబాయి విద్యార్థిని మృతికి కారణమైన కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాజు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంజయ్ మాట్లాడుతూ విద్యార్థిని మృతిపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఆలూరులో..

కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని సోమవారం తలపెట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలలు, పాఠశాలలను మూయించి వేశారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ప్రీతి అనే పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు పాఠశాల యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, శాకిర్, మునిస్వామి, బాబు, గోవర్దన్, నర్సింహ, శ్రీకాంత్ పాల్గొన్నారు.





హొళగుంద, ఆలూరులో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘం నాయకులు

'భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం'

ఆదోని(అగ్రికల్చర్): విద్యాబుద్ధులు నేర్పే పాఠశాల కరస్పాండెంట్లపై విద్యార్థి సంఘాలు భౌతిక దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదోని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, గిరిరాజు పేర్కొన్నారు. సోమవారం కర్నూలు కట్టమంచి పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా పాఠశాలల బంద్ నిర్వహించారు. స్థానిక నేషనల్ స్కూల్ హాల్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం తప్పులు చేస్తే నిజనిజాలు తెలుసుకొని విద్యార్థి సంఘాలు పోరాటాలు చేయాలేకాని దాడులు చేయడం సమంజసం కాదన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల సంఘాలు చేపట్టే బంద్‌లకు తాము ఎటువంటి దశలోనూ ప్రోత్సహించమన్నారు. దాడుల్లో పాల్గొన్న వారిపై తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, హుసేనప్ప, ముక్తుమ్‌వలి, సుబ్రహ్మణ్యం, హనుమంతరెడ్డి, నాగరాజు, రఘురామ్, సూర్యప్రకాష్, రామలింగయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గిరిరాజు

'సమస్యలు పరిష్కరించాలి'

ఆదోని(అగ్రికల్చర్): ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి తాహెర్‌ఆలి అన్నారు. సోమవారం పెద్దతుంబళంలో 7వ వార్డులో రోడ్లపైనే నిల్వ ఉన్న నీటిని డీవైఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీలు లేకపోవడంతో రోడ్లపైనే మురుగు నీరంతా నిల్వ ఉంటుందన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు మహబూబ్, ఇమ్రాన్, సునీల్, గంగాధర్, ఈరమ్మ, రహీంబీ, రమిజ పాల్గొన్నారు.

'బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు'

ఆలూరు: సమస్యల పరిష్కారం కోసం బ్యాంక్ ఉద్యోగులు మంగళవారం నుంచి తలపెట్టిన సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తాలుకా నాయకుడు నారాయణస్వామి ప్రకటించారు. సోమవారం జ్యోతిబసు భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, బ్యాంకుల విలీనాన్ని రద్దు చేయాలని, బ్యాంక్ ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

తాగునీటి ఇబ్బందులు లేకుండా

ముందస్తు చర్యలు

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహినుద్దీన్



ఆలూరు రూరల్: పల్లెల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆలూరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహినుద్దీన్ అన్నారు.

ప్ర: తాగునీటి కష్టాలు ఎలా తీరుస్తారు?

జ: గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది లేకుండా ప్రణాళికబద్ధంగా సక్రమంగా నీరందిస్తాం.

ప్ర: రిజర్వాయర్లలో నీటి నిల్వ పరిస్థితి ఎలా ఉంది?

జ: ప్రస్తుతం జలాశయాల్లో పూర్తి స్థాయిలో నీరు నిల్వ చేసుకున్నాం. తాగునీటికి ఎలాంటి డోకా లేదు.

ప్ర: గ్రామాలకు ఎన్ని రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారు?

జ: మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నాం. నీటిని ప్రజలు వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి.

ప్ర: పైపులైన్ లీకేజీ వల్ల నీరు వృథా అవుతున్నాయి కదా?

జ: పైపులైన్ల లీకేజీలను ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తున్నాం. లీకేజీలను ముందుగానే పసిగట్టి గ్రామాలకు నిరంతరాయంగా నీటిని సరఫరా చేస్తున్నాం.

రాష్ట్ర స్థాయి

కబడ్డీ పోటీలకు ఎంపిక



ఈశ్వర్



మణికంఠ

ఆదోని(అగ్రికల్చర్): సెప్టెంబర్ 3వ తేదీ నుంచి జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పట్టణానికి చెందిన పిలిప్స్, హనుమాన్ టీంలకు చెందిన ఈశ్వర్, మణికంఠ ఎంపికయ్యారు. ఈ నెల 20వ తేదీన అండర్-19 విభాగంలో కర్నూలులో జరిగిన ఎంపికలో ఆదోనికి చెందిన వారికి అవకాశం కల్పించడం అభినందనీయమని సెలెక్షన్ కమిటీ సభ్యుడు అమర్‌ప్రకాష్, పీఈటీ రామన్న అన్నారు. జిల్లాలో 154 మంది పాల్గొనగా ఇందులో 20 మంది రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేశారు. తమ టీంలకు చెందిన వారిని సైతం ఎంపిక చేసినందుకు రాష్ట్ర స్థాయి సెలెక్షన్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

'డీజిల్ ధరను తగ్గించాలి'

ఆదోని(అగ్రికల్చర్): కర్ణాటకతో పోలిస్తే ఏపీలో డీజిల్ లీటర్ ధరపై రూ.6లు వ్యత్యాసం ఉందని మాజీ ఎమ్మెల్యే రాచోటి రామయ్య అన్నారు. సోమవారం డీజిల్ ధరలను తగ్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫ్యాక్స్ ద్వారా విన్నవించారు. పక్క పక్క రాష్ట్రాల్లోనే ఇలా ధరల్లో వ్యత్యాసం ఉండడం వల్ల కర్ణాటక రాష్ట్రానికి వెళ్లి వాహనదారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనివల్ల రాష్ట్రానికి వచ్చే ఆదాయానికి నష్టం జరుగుతుందన్నారు. ఈ విషయంపై దృష్టి సారించి డీజిల్ ధరలను తగ్గించాలని కోరామన్నారు.

వలసబాట

వర్షాభావంతో గ్రామాల్లో తగ్గిన వ్యవసాయ పనులు

మంజూరు కాని ఉపాధి వేతనాలు

పట్టణాలకు వెళ్తున్న కూలీలు



ఆటోలో వలస వెళ్తున్న ముద్దనగేరి గ్రామ కూలీలు

ఆలూరు రూరల్: వర్షాభావంతో పనులు లేక కూలీలు వలసబాట పట్టారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో చేసేదేమిలేక కుటుంబాలు గద్వాల, బళ్లారి, బెంగళూరు, గుంటూరు తదితర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ఉపాధి పనులకు వెళ్లినా పనికితగ్గ వేతనం రావడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక పనులకు వెళ్లినా డబ్బులు నెలల తరబడి అయినా బ్యాంక్ ఖాతాలో జమ కావడం లేదు. దీంతో కూలీలు పనులకు వెళ్లేందుకు మొగ్గు చూపడం లేదు. వేతనాలు రాకపోవడంతో తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలో అర్థం కావడం లేదని కూలీలు వాపోయారు. మరో వైపు గ్రామాల్లో వేసిన పంటలు వర్షాలు లేక పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయ కూలీలు కుటుంబంతో సహా వలస వెళ్తున్నారు. మండల పరిధిలోని ముద్దనగేరి, కరడిగుడ్డెం, అరికెర, తుంబళబీడు, హుళేబీడు, అంగస్కల్, కురువళ్లి, మణేకుర్తి, మరకట్టు తదితర గ్రామాల్లో కూలీ లు వలసవెళ్లారు. ప్రస్తుతం మండ లంలో ఉపాధి పనులకు 500 మందికి పైగా వెళ్తున్నారు. 18 వారాలుగా ఉపాధి కూలీలకు రూ.1.50కోట్లు బకాయి రావాల్సి ఉంది. అయితే నెలలు గడిచినా రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు సౌకర్యాలు కల్పించి వేతనాలను సక్రమంగా అందజేయాలని వ్యవసాయ కూలీలు కోరుతున్నారు.

గ్రామంలో ఉపాధి లేకనే..



గ్రామంలో ఉపాధి లేకనే వలసవెళ్తున్నాం. ఉపాధి పనులకు వెళ్లినా పనికితగిన వేతనం సక్రమంగా రావడం లేదు. వర్షాలు లేకపోవడంతో పంటల పరిస్థితి కూడా బాగాలేదు. పొలం పనులకు పిలిచేవారు కరువయ్యారు. ప్రభుత్వం పట్టించుకోవాలి.

- మంగయ్య, ముద్దనగేరి

ఉపాధి వేతనాలు సక్రమంగా అందించాలి



ఉపాధి కూలీలకు వేతనాలను సక్రమంగా అందించాలి. వేతనాలు రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. పనులు చేసే ప్రదేశాల్లో తాగునీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. వలసలు వెళ్లకుండా నివారణ చర్యలు చేపట్టాలి.

- నారాయణస్వామి, సీపీఎం నాయకుడు

ప్రజా నాయకుడిని కోల్పోయాం: మాజీ ఎమ్మెల్యే



మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్

ఆదోని టౌన్: ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ఎంతో చొరవను చూపిస్తూ ప్రజాదరణ పొందిన ఆలూరుకు చెందిన టీడీపీ యువ నాయకుడు కుమార్ గౌడ్ మృతి చెందడం ఎంతో బాధాకరమైన విషయమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాష్ జైన్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో పార్టీలోని యువతకు మార్గదర్శకుడిగా ఉంటూ ఎల్లెల్సీ బోర్డు చైర్మన్‌గా, రాష్ట్ర జలవనరుల శాఖ కమిటీ సభ్యుడిగా తన సేవలను అందించారని అన్నారు. ఇంతటి ప్రజాధరణ పొందిన నాయకుడు చిన్నయవస్సులో మృతి చెందడం వారి కుటుంబ సభ్యులుగా ఎంతో బాధపడుతున్నామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

అంత్యక్రియలకు తరలివెళ్లిన నాయకులు

చిప్పగిరి: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ అంత్యక్రియలకు సోమవారం చిప్పగిరి మండలం నుంచి టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా ఆదోనికి తరలివెళ్లారు. జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు మీనాక్షినాయుడు, ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ వెంకటేశులు, మండల కన్వీనర్ భీమలింగప్ప, ఎంపీటీసీలు, వైసీపీ నుంచి ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు శీన, మండల కన్వీనర్ ఓబులేష్, మండల యూత్ నాయకుడు గుమ్మనూరు నారాయణ, నగరడోన కిష్టప్ప, జనార్దన అంత్యక్రియలకు భారీగా తరలివెళ్లి కుమార్‌గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఫోరం తీర్పును బేఖాతర్ చేసిన

ఆలూరు తహసీల్దార్, సర్వేయర్లకు వారెంట్లు

కర్నూలు(లీగల్): జిల్లా వినియోగదారుల ఫోరం జారీ చేసిన ఆదేశాలను బేఖాతర్ చేసిన ఆలూరు మండల రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్లకు అరెస్టు వారెంట్లు జారీ చేస్తూ కర్నూలు జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు ఎస్.నజీరున్నిసా, సభ్యుడు శర్మ ఆదేశాలు జారీచేశారు. స్థానిక భాస్కర్ నగర్‌కు చెందిన ఫిర్యాది సయ్యద్ సుల్తానా తన భర్త పేరు మీద ఉన్న పొలాలను సర్వే చేసి సర్వే సర్టిఫికెట్‌ను జారీ చేయమని గతంలో రెవెన్యూ అధికారులను కోరింది. కాని అధికారులు సర్వే చేయకపోవడంతో ఆమె జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసు దాఖలు చేసింది. దీంతో ఫిర్యాదికి సర్వే సర్టిఫికెట్‌ను జారీ చేయమని తహసీల్దార్, సర్వేయర్లను ఆదేశిస్తూ ఫోరం ఈ ఏడాది మే 5వ తేదీన ఆదేశాలు జారీ చేసింది. అయినా కూడా సదరు తహసీల్దార్, సర్వేయర్లు ఫోరం ఆదేశాలను బేఖాతర్ చేయడంతో ఫోరం వారికి అరెస్టు వారెంట్లు జారీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

కుమార్‌గౌడ్ మృతికి పలువురి సంతాపం





వీరభద్రగౌడ్‌ను ఓదార్చుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి మసాల బుజ్జప్ప

ఆదోని: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతికి పలువురు నాయకులు సంతాపం ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జడ్పీ చైర్మన్ రాజశేఖర్, జలవనరుల శాఖ చైర్మన్ కేఈ ప్రభాకర్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జున, తుగ్గలి నాగేంద్ర సతీమణి జడ్పీటీసీ వరలక్ష్మి నివాళి అర్పించారు. ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లోని టీడీపీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తరలివచ్చి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

'కుమార్‌గౌడ్ మృతి టీడీపీకి తీరని లోటు'



మాట్లాడుతున్న వైకుంఠం మల్లికార్జునచౌదరి

చిప్పగిరి: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి టీడీపీకి తీరనిలోటని ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం మల్లికార్జునచౌదరి అన్నారు. సోమవారం చిప్పగిరిలో ఆయన స్వగృహంలో విలేఖరులతో మాట్లాడుతూ కుమార్‌గౌడ్ నియోజకవర్గంలో పార్టీలో మంచి నాయకుడి గా ఉంటూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారన్నారు. ఆయన అకాలమరణంతో టీడీపీకి తీరనిలోటని అన్నారు. వారి కుటుంబానికి, పార్టీకి అండగా ఉండి కుమార్‌గౌడ్ లోటును తాము తీరుస్తామని, కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. అలాగే నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 30 వేల మెజార్టీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కొండా రామాంజిని, కొండా పెద్దన్న, మాల అంజినయ్య, ఎల్లంకి నారాయణస్వామి, పుల్లన్న, శీన, మహేష్, టీడీపీ యూత్ ఆంజనేయులు పాల్గొన్నారు.

20టీఎంసీలుగానే శ్రీశైలం నీటి నిల్వలు



శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైల జలాశయ నీటినిల్వలు సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి 20.9690టీఎంసీలుగా డ్యాం నీటిమట్టం 781.60 అడుగులుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 28డిగ్రీలు, కనిష్టంగా 21డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 44క్యూసెక్కుల నీరు ఆవిరైంది.

శ్రీశైలంలో 25నుంచి గణపతి నవరాత్రోత్సవాలు



గణపతిమూర్తి

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రంలో 25 నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. నవరాత్రి ఉత్సవల్లో భాగంగా 25న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం ప్రత్యేక వేదికపై మృత్తికా(మట్టి)గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి రోజువారీ విశేష క్రతువులు నిర్వహిస్తుంది. ఉత్సవాలప్రారంభ పూజల్లో 25వ తేదీ ఉదయం 8.10గంటలకు అర్చకులు, వేదపండితులు అధికారులు యాగశాల ప్రవేశం చేసి వేదస్వస్తి, శివసంకల్పం, గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవచనం, కంకణపూజ, రుత్విగ్వరణం, కంకణధారణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. తదుపరి వినాయకుడికి వ్రతకల్పపూర్వక పూజాదికాలు జరుపుతారు. సెప్టెంబర్ 3వ తేదీ వరకు కొనసాగే ఉత్సవాల్లో రోజువారీ కార్యక్రమాల్లో ఉదయం నుంచి పూజలు జరుపుతారు. చివరి రోజున ఉదయం 10గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తారు. తదుపరి మృత్తికా గణపతిని సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేస్తారు.

ఆర్జిత రుద్రహోమాల నిలిపివేత...

గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగనున్న దృష్ట్యా ఈనెల 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు భక్తులచే జరిగే ఆర్జిత గణపతి హోమం, ఆర్జిత రుద్రహోమం, ఆర్జిత మృత్యుంజయ హోమం, ఆర్జిత నవగ్రహ హోమాలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు. కాగా అమ్మవారికి జరిగే చండీహోమాలు యథావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

నవరాత్రిఉత్సవాలకు పూలు విరాళం ఇవ్వొచ్చు....

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ప్రత్యేక పుష్పాలంకరణ చేపడుతోంది. ఇందుకు భక్తులు గణపతిస్వామి వారికి వివిధ రకాల పుష్పాల(విడిపూలు)ను విరాళంగా ఇవ్వొచ్చని అధికారులు తెలిపారు. భక్తులు స్వామిసేవాగా భావించి పూలు విరాళం ఇచ్చే అవకాశం కల్పిస్తోంది. ఆసక్తిగల భక్తులు 24వ తేదీ మధ్యాహ్నంలోగా ఉద్యానవన విభాగంలో అందజేయాలని కోరారు.

సంతాప సభ



మౌనం పాటిస్తున్న దృశ్యం

శ్రీశైలంప్రాజెక్టు: మాజీ ఐఏఎస్ అధికారి, మాజీ టీటీడీ ఈవో పీవీఆర్కే.ప్రసాద్ మృతి చెందాడు. సోమవారం సున్నిపెంటలో సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిరంలో సంతాపసభను నిర్వహించారు. అనంతరం ప లువురు మాట్లాడుతూ పీవీఆర్కే.ప్రసాద్ మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు వద్ద అడ్మినిస్టేటర్‌గా పనిచేశారని, 1978-82 వరకు తిరుమల తిరుపతి దేవస్థాన ఈవోగా పనిచేసి దేవస్థాన అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. సంతాప కార్యక్రమంలో శిశు మందిర్ హెచ్‌ఎం రంగనాయకులు, చెక్కా సు బ్బారావు, సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు చెల్లూరి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులపై ఒత్తిడి తగ్గించాలి'

శ్రీశైలంప్రాజెక్టు: ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి తగ్గించాలని శ్రీశైల మండల ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు కట్టమంచి ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థి మృతికి నిరసనగా పట్టణంలో పలు విద్యాసంస్థలను బంద్ చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులకు నష్టపరిహారం ఇప్పించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు సుభాష్, లెమర్, వెంకటనాగసాయి, ఫణింద్ర, ఖాజాహుస్సేన్, వెంకటేష్ పాల్గొన్నారు.

చెంచుల వ్యవసాయానికి పెద్దపీట

- శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జేవీ.మురళి
- మేకలబండ చెంచు పొలాల్లో గడ్డి సాగుకు ప్రత్యేక చర్యలు

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని చెంచుల వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జేవీ.మురళి తెలిపారు. సోమవారం సున్నిపెంటలోని ఐటీడీఏ ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని చెంచుల పొలాల్లో బోర్ల కావాలని దరఖాస్తు చేసుకుంటే ఎన్టీఆర్ జలసిరి ద్వారా నూతన బోర్లు వేస్తామని తెలిపారు. మోటారుకు కరెంట్ సరఫరా కోసం నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. మొట్టమొదటి సారిగా సాగుచేసుకునే భూముల్లో డీప్ ప్లంబ్లింగ్ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేస్తామని పేర్కొన్నారు. అలాగే పంట కాలువలు, పైప్ లైన్ వేసుకునేందుకు ఐటీడీఏ సహకారాం అందిస్తుందని తెలిపారు. శ్రీశైలం మేకలబండలోని చెంచులు కలిగిఉన్న 67ఎకరాల్లో గడ్డి సాగుచేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, 67శాతం సబ్సిడీతో పశు సంవర్ధక శాఖ విత్తనాలు సరఫరా చేస్తుందని మిగతా 33శాతం చెంచుల గ్రామైఖ్య సంఘాల ద్వారా చెల్లించి పొలాల్లో సాగు చేస్తామన్నారు. దేవస్థాన ఈవోతో ఇప్పటికే చర్చించామని చెంచులు సాగు చేసిన గడ్డిని దేవస్థాన గోశాలకు తీసుకునేందుకు అంగీకరించారని తెలిపారు.

వేతనాలు పెంచాలి

శ్రీశైల దేవస్థానంలో సెక్యూరిటీగార్డులుగా విధులు నిర్వహిస్తున్న తమకు నూతనంగా అమలు చేస్తున్న వేతనాలు ఇవ్వాలని చెంచు సెక్యూరిటీగార్డులు ఐటీడీఏ పీవోకు విన్నవించుకున్నారు. ప్రతి సోమవారం ఐటీడీఏ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వినతుల స్వీకరణకు మూడు జిల్లాల నుంచి చెంచులు హాజరై తమ గూడేంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతులు సమర్పించారు.

చెంచుల పీవోకు విన్నవించిన సమస్యల్లో కొన్ని..

- చెంచుల వ్యవసాయ పోలాలకు ఫెన్సింగ్ లేక అడవిజంతువులతో పంట నాశనమవుతుందని పొలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు.
- తుమ్మలబయలు చెంచు గూడేంలో శిథిలావస్థకు చేరిన ఇల్లు వర్షాఇకి కారుతున్నాయని టార్‌పాల్స్ పంపిణీ చేయాలని విన్నవించారు.
- యూత్ ట్రైనింగ్ సెంటర్లలో ఈజీఎంఎం ద్వారా శిక్షణ పొందిన 36మందిలో 16మందికి సెక్యూరిటీగార్డులుగాఉపాధి కల్పించారని మిగితా వారు ఖాళీగా ఉన్నామని ఉపాధి కల్పించాలని పీవోకు విన్నవించారు.
- తుమ్మలబయలులో తాగునీటి సమస్య తీర్చాలని గూడేం వీటీడీఏ అధ్యక్షుడు నాగన్న తెలిపారు.



వేతనాలు పెంచాలని పీవోకు వినతి ఇస్తున్న సెక్యూరిటీ గార్డులు



పీవోకు వినతి ఇచ్చేందుకు వచ్చిన చెంచులు

మల్లన్నకు శాస్త్రోక్తంగా సోమవార సేవలు

శ్రీశైలం: శ్రీశైలభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో వెయ్యిదీపాలు వెలిగించి స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రబద్ధంగా సహస్రదీపార్చనసేవ నిర్వహించారు. దీపార్చనసేవలో ఆలయ అర్చకులు, వేదపండితులు ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతిపూజలు జరిపారు. తదుపరి ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారికి వెండిపల్లకీసేవ నిర్వహించారు. ప్రతిసోమవారం జరిగే కళ్యాణోత్సవానికి ముందు సంప్రదాయబద్ధంగా వెండి రథోత్సవసేవ జరపడం ఆనవాయితీ. ఈ క్రమంలో రాత్రి స్వామిఅమ్మవార్లను వెండిరథంలో అధిష్టింపజేసి ఆలయప్రదక్షిణ ద్వారా ఊరేగించారు. పల్లకీసేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి సేవలో తరించారు.

కొనసాగిన రద్దీ...

మల్లన్నసన్నిధిలో భక్తుల రద్దీ సోమవారం కొనసాగింది. ఉభయరాష్ట్రాల నుంచే కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి సైతం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. దీంతో క్షేత్రంలో భక్తుల రద్దీ మరింత పెరిగింది. భక్తుల తాకిడి దృష్ట్యా ఉభయదేవాలయ నిర్వహణలో దేవస్థానం అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లతోపాటు ఆర్జత సేవ క్యూలైన్లు సైతం భక్తులతో నిండిపోయాయి. రద్దీ నేపథ్యంలో దర్శనాలు, ఆర్జిత సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయాధికారులు ఉభయదేవాలయాలను పర్యవేక్షించారు. ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది ప్రత్యేక విధులు నిర్వర్తించారు. ఈ క్రమంలో సోమవారం సుమారు 50వేల మంది భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా.



ఆలయప్రాంగణంలో వెండి రథోత్సవం

పాఠశాల యామాన్యాన్ని కఠినంగా శిక్షించాలి'



కేజీ రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు: కర్నూలు నగరంలోని కట్టమంచి రామలింగారెడ్డి విద్యాసంస్థలో ప్రీతిబాయి అనే విద్యార్థిని ఆత్మహత్యకు కారుకులైన పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు శివశంకర్, దినేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గౌడ్‌సెంటర్‌లో కేజీ రోడ్డుపై విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రీతిబాయి ఆత్మహత్యకు పాఠశాల యాజమాన్యమే కారణమని ఆరోపించారు. కాగా విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమంగా అరెస్టులు చేయించడం అమానుషమని చెప్పారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్ :

ఆత్మకూరు పట్టణంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేశారు. ఈ నెల 19వ తేదిన కర్నూలులో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని ప్రీతిబాయి మృతదేహాన్ని చూసేందుకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిపై కొందరు విద్యార్థి సంఘాల నేతలు దాడికి పాల్పడ్డారు. దీన్ని నిరసిస్తూ.. సోమవారం అన్ని ప్రైవేట్ పాఠశాలలను మూసివేశారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆయా పాఠశాలల యాజమాన్యాలు డిమాండ్ చేశారు.

వెలుగోడు: కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రీతిబాయి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ తులసీనాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కట్టమంచివిద్యా సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతిబాయి మృతదేహాన్ని చూసేందుకు వచ్చిన ఏపీ ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిపై కొందరు దాడిచేయడాన్ని తాము ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం అమానుషమని వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు తాలుకా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు ఇమ్మాన్యుయేల్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులపై విద్యార్థి సంఘాల నాయకులు విచక్షణారహితంగా దాడికి పాల్పడటం హేయనీయమైన చర్య అని అన్నారు.

'గూడేల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి'

కొత్తపల్లి: మండలంలోని గిరిజన గూడేల్లో అపరిశుభ్రత నె లకొనకుండా పారిశుధ్య పనులను చేపట్టాలని మండల గ్రామ పంచాయతీల విస్తరణాధికారి విజయ భాస్కరరావు పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు సూచించారు. సోమవారం కొత్తపల్లి గ్రామపంచాయతీ లోని భ్రమరాంబ చెంచుగూడేన్ని స్థానిక సర్పంచ్ లక్ష్మీ దేవి, పంచాయతీ కార్యదర్శి శివలింగస్వామితో కలిసి ఆయన పరిశీలించారు.

'గ్రామైక్య సంఘాల పుస్తక నిర్వహణ మెరుగుపర్చండి'

పాములపాడు: గ్రామైక్య సంఘాల పుస్తక నిర్వహణను మెరుగుపర్చుకోవాలని వెలుగు ఫైనాన్స్ డీపీఎం రహిమాన్ వీవోఏలకు సూచించారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం మధుబాబు అధ్యక్షతన గ్రామైక్య సంఘాల పుస్తకాల నిర్వహణ, వీవోఏల పాత్ర, రుణాల రికవరీపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామైక్య సంఘాల వివరాలను ఆన్‌లైన్ చేయడంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి నెల 1కి పూర్తిస్థాయిలో వివరాలను ఆన్‌లైన్ చేయాలని అన్నారు. గ్రామైక్య సంఘాల పుస్తకాల నిర్వహణ, మొబైల్ బుక్‌కీపింగ్‌పై అవగాహన కల్పించారు. సమావేశంలో సీసీలు యూసూఫ్, రాజమ్మ, నాగన్న, దాస్ పాల్గొన్నారు.

మద్యం దుకాణాల మూసివేత

ఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నిక 23న జరుతుండడంతో మద్యం దుకాణాలను మూసివేసినట్లు ఎక్సైజ్ సీఐ జానకీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన పట్టణంలోని మద్యం దుకాణాలను మూసివేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 23న జరిగే నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నిక సందర్భంగా ఆత్మకూరు, పాములపాడు, వెలుగోడు, కొత్తపల్లి, సున్నిపెంట ప్రాంతాల్లో వున్న అన్ని మద్యం దుకాణాలను సోమవారం సాయంత్రం నుంచి మూసివేయించినట్లు చెప్పారు. ఎన్నిక ముగిసిన అనంతరం 23న సాయంత్రం దుకాణాలను నిర్వహించాలని ఇప్పటికే ఆయా దుకాణాల నిర్వాహకులకు సూచించారు. నిబంధనలు అతిక్రమించి మద్యం విక్రయాలకు పాల్పడితే దుకాణాల అనుమతులను రద్దు చేస్తామని హెచ్చరించారు. వీరి వెంట ఆత్మకూరు ఎక్సైజ్ ఎస్ఐ శిరీషాదేవి, సిబ్బంది ఉన్నారు.

'చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం'

ఆత్మకూరురూరల్: మండలంలోని బాపనంతాపురం ఎస్సీ కాలనీ సమీపంలో చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో శశికళ పేర్కొన్నారు. సోమవారం కాలనీవాసుల ఫిర్యాదు మేరకు గ్రామంలోని ఎస్సీ కాలనీని ఆమె సందర్శించారు. కాలనీకి సమీపంలో గోదాం నుంచి వెలువడుతున్న వ్యర్థాల వల్ల క్రిమికీటకాలు ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీవాసులు ఎంపీడీవోకు వివరించారు. ఈ విషయంపై ఎంపీడీవో స్పందిస్తూ.. డీవార్మింగ్ చేపట్టి చెత్తను తొలగించి కాలనీలో పరిశుభ్రత నెలకొనేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి దేవభూషణానికి ఆదేశించారు. ఈమె వెంట ఈవోఆర్డీ కవిత తదితరులు ఉన్నారు.

'నాణ్యత ప్రమాణాలు పాటించాలి'

పాములపాడు: నిప్పులవాగు విస్తరణ పనుల్లో భాగంగా ఇరువైపుల నిర్మిస్తున్న రక్షణ గోడల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జల వనరులశాఖ క్వాలిటీ కంట్రోల్ ఈఈ ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని వేంపెంట గ్రామంలో నిప్పులవాగు విస్తరణలో చేపట్టిన పనులను ఆయన తనిఖీ చేశారు. నిప్పులవాగు 5.07కిమీ నుంచి 8.01కిమీ వరకు దాదాపు రూ.3.60 కోట్ల నిధులతో విస్తరణ పనులు, రక్షణ గోడల నిర్మాణం చేపడుతున్నట్లు కేసీ కెనాల్ అధికారులు ఈఈ ప్రసాద్‌కు వివరించారు. నాణ్యత ప్రమాణాలు లేనిపక్షంలో బిల్లుల్లో కోత విధిస్తామని హెచ్చరించారు. ఈయన వెంట డీఈ వెంకటసుబ్బారెడ్డి, కేసీ కెనాల్ డీఈ చెన్నపురెడ్డి, ఏఈలు మురళీకృష్ణ, బ్రహ్మారెడ్డి ఉన్నారు.

'గులాబిరంగు కాయ తొలుచు పురుగు పట్ల జాగ్రత్తలు అవసరం'

ఆత్మకూరు: పత్తిసాగు చేసిన రైతులు గులాబిరంగు కాయతొలుచు పురుగు పట్ల జాగ్రత్తలు అవసరంగా వ్యవహరించాలని మండల వ్యవసాయాధికారి హేమలత పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో పత్తి రైతులకు ఆమె అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పొలంలో గులాబిరంగుకాయ తొలుచు పురుగు వల్ల సేకరించిన 10 పత్తికాయల్లో రెండు కాయలు దెబ్బతిన్నట్లయితే నష్టపరిమితి స్థాయిగా నిర్ధారించుకోవచ్చునని చెప్పారు. వీటి నివారణకు పంటమార్పిడి పద్ధతులను రెండు, మూడేళ్లకోసారి పాటించాలన్నారు. బిటీ పత్తిని విత్తేటప్పుడు ప్రతి ఐదు వరుసలకు ఒక నాన్‌బీటీ విత్తనాలను విత్తు వరుస వేయడం వల్ల తెగుళ్లను నివారించవచ్చునని తెలిపారు.

పాడి పరిశ్రమకు ప్రోత్సాహమేదీ?



- పశుసంవర్ధకశాఖలో అమలు కాని రాయితీ పథకాలు
- ఇబ్బందుల్లో పాడి రైతులు పట్టించుకోని అధికారులు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం



రాయితీ పథకాల అమలు గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ప్రస్తుతం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఊరూరా పశుగ్రాసం క్షేత్రాలు పథకం కింద ప్రతి గ్రామ పంచాయతీ ఐదు ఎకరాల్లో గడ్డి పెంపకానికి చేయూతనిస్తున్నాం. అలాగే దూడలకు సునందిని కింద బీమా, క్షీరసాగరం కింద పాడిపశువులకు రాయితీపై దాణా సరఫరా చేస్తున్నాం.

- భాస్కర్, పశువైద్యాధికారి, పాములపాడు



పాములపాడు: గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాల సంరక్షణకోసం రాష్ట్ర ప్రభుత్వం పశువైద్యకేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే పశుసంవర్ధకశాఖలో రాయితీ పథకాలు అమలుకు నోచుకోవడం లేదు. దీంతో మండలంలో పాడి అభివృద్ధి కుంటుపడుతోంది. మండలంలో పాములపాడు, వేంపెంట, మిట్టకందాల గ్రామాల్లో పశువైద్యకేంద్రాలు ఉన్నాయి. పాములపాడు పశువైద్య కేంద్రం పరిధిలో లింగాల, చెలిమిల్ల, రుద్రవరం, జూటూరు, పాములపాడు, మిట్టకందాల పశువైద్య కేంద్రం పరిధిలో మద్దూరు, వానాల, వేంపెం ట పశువైద్యకేంద్రం కింద భానుముక్కల, కొత్తభానకచర్ల, ఎర్రగూడూరు, ఇస్కాల, పాతబానకచర్ల, గుండాలనట్టు, శాంతి నిలయం గ్రామాలు వస్తాయి. 2012 పశుగణన ప్రకారం మండలంలో ఎడ్లు, ఆవులు 3549, పాడిగేదెలు 6559, గొర్రెలు 14వేలు, కోళ్లు 15,3 00, మేకలు 3200 ఉన్నట్లు పశుసంవర్ధకశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. పాడిపరిశ్రమ అభివృద్ధిలో భా గంగా గేదెల యూనిట్లను అర్హులైన రైతులకు మం జూరు చేయాల్సి ఉంది. గతంలో పశుక్రాంతి పథకం కింద ప్రభుత్వం 50 శాతం బ్యాంక్ రుణంతోపాటు 50 శాతం రాయితీని అందించేవారు. ప్రస్తుతం ఈ పథకం గత నాలుగేళ్లుగా అమలుకు నోచుకోవడం లేదని పాడిరైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 2013 నుంచి ఇంతవరకు పశువసంవర్ధకశాఖలో రాయితీ పథకాలు మంజూరు కావడంలేదని దీంతో పశు సంక్షేమం అంటే ఇదేనా అని పాడిరైతన్నలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా గొర్రెల పెంపకానికి కూడా చేయూత కరువైందని గొర్రెల పెంపకందారులు వాపోతున్నారు. ఉ న్నత విద్యను చదివిన యువత పాడిపరిశ్రమపై మక్కువ చూపుతున్న తరుణంలో సంబంధిత శాఖ చేయూత కరువై ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు చేసి పశుపోషణకు పాటుపడుతున్నారు. దీంతో పాడిరైతులకు పశుపోషణ భారంగా మారింది. కేవలం 2015-16 గానూ.. 25 మందికి కోళ్లను రాయితీపై పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. 2016-17, 2017-18 గానూ.. మండలంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రాయితీ పథకాలు మంజూరు కాలేదు. ఇప్పటికైనా.. పాడిరైతుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకుని పశుసంవర్ధకశాఖ ఉన్నతాధికారులు రాయితీ పథకాల అమలు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

'వినాయక ఉత్సవానికి సహకరించండి'



కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం



పాములపాడు తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న కమిటీ సభ్యులు

ఆత్మకూరు: పట్టణంలో 25న జరిగే వినాయక ఉత్సవానికి సహకరించాలని ఆత్మకూరు వినాయక ఉత్సవ సమితి నిర్వాహకులు చిట్యాల రమణారెడ్డి, వాసుదేవరెడ్డి, శ్రీధర్‌గుప్తా, వాల్మీకినాగరాజు, ఓబులేసు, ఆది, సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబును, విద్యుత్‌శాఖ ఏఈ రమేష్‌ను కలిసి ఉత్సవానికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్‌శాఖ తరపున పట్టణంలో ఏర్పాటు చేసే ఆయా వినాయక మంటపాల వద్ద పారిశుధ్యచర్యలు చేపట్టి సున్నం కొట్టించేలా చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే 27న జరిగే నిమజ్జన మహోత్సవంలో పట్టణ సుందరీకరణకు సహకరించాలని విన్నవించారు. అదేవిధంగా విద్యుత్‌శాఖ ఏఈ రమేష్‌తో మాట్లాడి ఈ నెల 25, 26వ తేదీల్లో ఆయా మంటపాల వద్ద విద్యుత్ అలంకరణకు సహకరించాలని అన్నారు. మంటపాల వద్ద విద్యుత్‌సరఫరాలో ప్రమాదాలను గుర్తించేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయాశాఖల అధికారులు వినాయక ఉత్సవ సమితి నిర్వహణకు తమశాఖల తరపున సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు.

పాములపాడు: వినాయక పర్వదినాన్ని పురష్కరించుకొని జరిగే ఉత్సవ కార్యక్రమానికి తమ సహకారాన్ని అందించాలని తహసీల్దార్ నాగేంద్రరావుకు ఆత్మకూరు వినాయక ఉత్సవ సమితి నిర్వాహకులు చిట్యాల రమణారెడ్డి, వాసుదేవరెడ్డి, ఓబులేసు, శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ, ఆదిలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం తహసీల్దార్‌ను కలిసి ఉత్సవ నిర్వహణ గురించి వివరించారు. ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలను పాములపాడు మండలంలోని నీటినిల్వ ప్రదేశాల్లో నిమజ్జనం చేయనున్నట్లు వివరించారు. నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు తాగునీరు, అల్పాహార సదుపాయాలను కల్పించాలని కోరారు. ఇందుకు స్పందించిన తహసీల్దార్ నాగేంద్రరావు మండలంలో జరిగే వినాయక నిమజ్జనానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

రహదారి కోసం.. వినూత్న నిరసన



రుద్రవరం రహదారిపై మొక్కలు నాటి నిరసన తెలుపుతున్న దృశ్యం

పాములపాడు: మండలంలోని రుద్రవరం గ్రామంలో చినుకుపడితే ప్రధాన రహదారులు చిత్తడిచిత్తడిగా మారుతున్నాయి. అధికారులకు, పాలకులకు ఎన్నోమార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో గ్రామస్థులు సోమవారం వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. రుద్రవరంలోని బురద రహదారులపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామస్థులు జ్వాలకృష్ణుడు మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన రహదారులు బురదమయంగా మారడంతో పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి గ్రామంలో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కొత్తపల్లి: మండలంలోని 42 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 3750 మంది విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసినట్లు ఎంఈవో శ్రీరాములు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఒక్కో విద్యార్థికి రెండు జతల చొప్పున 7500 జతల దుస్తులను పంపిణీ చేశామన్నారు. అలాగే ఇంకా 300 మంది విద్యార్థులకు దుస్తులు రావాల్సి ఉందని చెప్పారు. వీటి కోసం విద్యాశాఖాధికారులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

బేతంచెర్ల: పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో నివాసం ఉంటున్న గోకారి కాశింబీ (70)అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్‌ఐ తిరుపాలు తెలిపారు. కాశింబీ గత కొంత కాలంగా ఆస్తమా వ్యాధితో బాధపడుతుండేదని, ఆదివారం రాత్రి కింద పడి తలకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిందని ఎస్‌ఐ తెలిపారు.

'ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై దాడులు అమానుషం'






బనగానపల్లెలో ధర్నా చేస్తున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు, బేతంచెర్ల, కోవెలకుంట్లలలో అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బనగానపల్లె: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై జరుగుతున్న దాడులు అమానుషమని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరు హరినాథ్ రెడ్డి అన్నారు. సోమవారం బనగానపల్లె పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ, ధర్నా నిర్వహించారు. పట్టణంలోని పొట్టిశ్రీరాముల కూడలి నుంచి మార్కెట్‌రోడ్డు, ఎస్‌బీఐ రోడ్డు, ఆస్థానం రోడ్డు, సర్కిల్ స్టేషన్ మీదుగా పెట్రోల్‌బంక్, పోలీస్‌స్టేషన్, తహసీల్దారు కార్యాలయం వరకు నోటికి నల్లగుడ్డ కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలులోని కట్టమంచి పాఠశాలలో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటనలో తల్లిదండ్రులను పరామర్శించేందుకు కర్నూలు ఆస్పత్రికి వచ్చిన ప్రైవేటు విద్యా సంస్థల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, ఇతర నాయకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కమల్‌తేజారెడ్డి, హరికృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, కేశర్లింగ్, కొండారెడ్డి, సుధాకర్, బేగ్, జిలానీబాషా, అబ్బాస్, ప్రసాద్, సుబ్బారెడ్డి, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్‌కు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాకేష్‌కు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు.

కొలిమిగుండ్ల: కర్నూలులో కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్ అధినేతపై జరిగిన దాడికి నిరసనగా కొలిమిగుండ్లలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సోమవారం బంద్ నిర్వహించారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాల, రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం, ఆజాద్ పబ్లిక్ స్కూల్, మదర్‌ల్యాబ్, పాఠశాల, సరస్వతీ విద్యామందిరం కరస్పాండెంట్లు తమ పాఠశాలను మూసి వేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు రమణ, కార్యదర్శి రమణయ్య, డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: ప్రైవేటు పాఠశాలల కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని కోవెలకుంట్ల మండల ప్రైవేటు పాఠశాలల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్ తెలిపారు. సోమవారం శ్రీనివాస రెడ్డిపై దాడికి నిరసనగా ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించి ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 19న కర్నూలులోని కట్టమంచి లింగారెడ్డి పాఠశాలలో విద్యార్థినీ ఆత్మహత్య చేసుకోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించడానికి వెళ్లిన శ్రీనివాస రెడ్డి, పుల్లయ్యలను విద్యార్థి సంఘాల నాయకులు దాడిచేసి కొట్టడం దారుణమన్నారు. అనంతరం తహసీల్దారు కార్యాలయ ఆర్‌ఐ బాషాకు వినతిపత్రం అందజేశారు. నాగేశ్వరరెడ్డి, గురుస్వామి, సుధాకర్ రెడ్డి, సుబ్బారావు, గురువయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

బేతంచెర్ల: కర్నూలులో కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్ అధినేతపై దాడి అమానుషమని బేతంచెర్ల పట్టణ ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు దాడి చేయడం దారుణమన్నారు. అనంతరం తహసీల్దారు అంజనాదేవికి వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విజయనాగరాజు, రామ్మోహన్, నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ ఉద్యోగుల సమ్మె



బేతంచెర్లలో నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

బనగానపల్లె: ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో బనగానపల్లె ప్రధాన పోస్టాఫీసు కార్యాలయం ఎదుట సిబ్బంది చేస్తున్న సమ్మె సోమవారానికి ఐదో రోజుకు చేరుకుంది. కమలేష్ చంద్ర కమిటీ సిఫారుసు మేరకు అమలు చేయాలని వారు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జయన్న, జగదీష్, వెంకటరామిరెడ్డి, దస్తగిరి, మధు, రమణారెడ్డి, కైప హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: గ్రామీణ తపాలా ఉద్యోగులు దీక్షలో భాగంగా సోమవారం నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉద్యోగులను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయించుకొని కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను ఆపే ప్రసక్తే లేదని అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసులు, సభ్యులు విజయ్‌కుమార్, పరమేష్, మధు, శివరామయ్య, రవి, ఖలీల్, లలితమ్మ, రంగమ్మ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని

అంబేద్కర్ విగ్రహానికి వినతి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బేతంచెర్ల: మండలంలో ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కమిటీల పిలుపు మేరకు విద్యాసంస్థల బంద్‌ను సోమవారం చేశారు. అనంతరం ప్రజాస్వామ్యాన్ని కాపాడలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం ఏఐవైఎస్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు భార్గవ్, విజయకుమార్, మండల నాయకులు నాగసురేష్, షేక్షావలి, మధుకిరణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు కట్టమంచి పాఠశాలలో మృతిచెందిన ప్రీతిబాయి కుటుంబానికి న్యాయం చేసి రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా తక్షణమే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. బంద్‌లో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివుడికి ప్రత్యేక పూజలు



శివుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బేతంచెర్ల: శ్రావణ మాసం పురస్కరించుకొని బేతంచెర్ల పట్టణంలోని పూదోట మఠంలోని బేతేశ్వర స్వామి సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

బ్రహ్మనందచారిని సత్కరించిన పీఠాధిపతి

బనగానపల్లె: మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన జేకేఆర్ సంక్షేమ సంఘం బ్రహ్మనందచారిని మంత్రాలయం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు సోమవారం ఘనంగా సత్కరించారు. బ్రహ్మనందచారి గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న సేవలను గుర్తించి సత్కరించారు. కార్యక్రమంలో ప్రపంచ తెలుగు రికార్డ్స్ అధ్యక్షుడు చింతపట్ల వెంకటాచారి పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి

ఏపీజీబీ రీజియన్ ఛైర్మన్ శివశంకర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్నశివశంకర్ రెడ్డి

కోవెలకుంట్ల: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీబీ రీజియన్ ఛైర్మన్ శివశంకర్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక రోటరీక్లబ్‌లో గృహ రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ స్థలానికి డాక్యుమెంట్లపై, ఇళ్ల నిర్మాణానికి, పాత గృహాలకు, ఇతర చోట్ల స్థలాలు ఉన్న వారికి రూ.7.50 లక్షల నుంచి రూ.75లక్షల వరకు రుణాలు అందిస్తామన్నారు. ఇప్పటి వరకు రూ.800 కోట్లు వ్యవసాయం, ఇతర వాటికి రుణాలు అందించామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ప్రదీప్, జిల్లా వైద్యుల సం ఘం అధ్యక్షుడు డాక్టర్ రామిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ వీర నాగయ్య, ఫీల్డు ఆఫీసర్ ప్రసాద్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

'గిరిజన హక్కుల సాధన కోసం తరలిరండి'



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన నాయకులు

అవుకు: గిరిజన హక్కుల సాధన కోసం ఈనెల 28న కర్నూలులో జరిగే మహాధర్నాకు గిరిజనులు భారీగా తరలిరావాలని ఆంధ్రపదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రాముడు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణానాయక్ ఆధ్వర్యంలో గిరిజనులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. పదేళ్లుగా ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయలేదని, 500 జనాభా గల తండాలను మార్చి ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చే ప్రతిపాదనను విరమించుకోవాలని అన్నారు. కర్నూలులో గిరిజన భవనాన్ని నిర్మించి కార్పొరేషన్ల ద్వారా గిరిజనులకు రుణాలు అందించాలన్నారు. ఈకార్యక్రమానికి గిరిజనులు భారీగా తరలిరావాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్

బనగానపల్లె: కర్నూలులోని కట్టమంచి రామలింగా రెడ్డి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ప్రీతిబాయి ఆత్మహత్యకు కారకులైన యాజమాన్యాన్ని శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి అమర్‌నాథ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించారు. ప్రభుత్వం మృతి చెందిన ప్రీతిబాయి కుటుంబీకులను ఆదుకోవాలని, యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రసాద్, లోకేష్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగేడులో తాగునీటి కష్టాలు తీరేనా ?



ఊరకుంట నీటిని తీసుకెళ్తున్న మహిళలు

సంజామల: మండలంలోని ముదిగేడు గ్రామానికి తాగునీటి కష్టాలు తీరేట్లు లేవు. గ్రామస్థులు ఏళ్ల తరబడి ఊరకుంట నీటినే తాగునీటిగా ఉపయోగించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. గ్రామంలోని భూగర్భజలాల్లో ఎక్కడ మంచినీరు పడకపోవడం గ్రామస్థుల పాలిట శాపంగా మారింది. గ్రామానికి రక్షిత మంచినీటిని అందిచేందుకు ఏర్పాటు చేసిన సీపీడబ్ల్యూ స్కీమ్ నీరు సరఫరా కాకపోవడంతో గ్రామస్థులు కుంట నీటినే తాగునీటి కోసం వినియోగిస్తున్నారు. ఎన్నికల సమయాల్లో ఎందరో నాయకులు గ్రామానికి రావడం, మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారే గానీ ఏ ఒక్కరు అమలు చేయలేదని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యర్థపదార్థాలతో వర్మీకంపోస్టు తయారు చేయాలి: డీపీవో పార్వతి

కోవెలకుంట్ల: వ్యర్థ పదార్థాలతో వర్మీకంపోస్టు తయారు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి పార్వతి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ భారత్‌పై శుభ్రత, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీవో పార్వతి మాట్లాడుతూ ప్రజలు శుభ్రత, పరిశుభ్రత పాటించాలని, చెత్తాచెదారాన్ని మురికి కాలువలో వేయరాదన్నారు. తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా సేకరించాలన్నారు. పట్టణంలోని సంతపేట, బాబానగర్‌లో ఇంటింటికి వెళ్లి పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ నిర్మల, ఎంపీడీవో రామకృష్ణ, రీసోర్స్ పర్సన్, ఈవోపీఆర్డీ ఉమామహేశ్వర రావు, ఈవో నూర్బావలి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాబుసాహెబ్ పాల్గొన్నారు.

యాగంటిలో కాటసాని దంపతుల పూజలు



పూజలు నిర్వహిస్తున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి దంపతులు

బనగానపల్లె రూరల్: మండలంలోని యాగంటిలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఉమామహేశ్వరమ్మ దంపతులు సోమవారం ఉమామహేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో హోమం నిర్వహించారు.

ముగిసిన శ్రావణ మాసం వేడుకలు

అవుకు: శ్రావణ మాసం వేడుకలు సోమవారంతో ముగిశాయి. చివరి వారంలో అమావాస్య కలిసి రావడంతో శివాలయాల్లో పూజలు చేసేందుకు ఉదయం నుంచే భక్తులు బారులు తీరారు. పట్టణంలో వెలిసిన కాశీవిశ్వనాథ స్వామి ఆలయంలో అర్చకులు శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు రావి చెట్టుకు పూజలు నిర్వహించారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సీవీఆర్‌కే ప్రసాద్‌రావు మృతికి సంతాపం

కొలిమిగుండ్ల: సమరసత సేవా ఫౌండేషన్ నిర్వాహకుడు సీవీఆర్‌కే ప్రసాద్‌రావు మృతి హైందవ సంఘాలకు తీరని లోటు అని ఆ ఫౌండేషన్ మండల ధర్మప్రచారక్ శ్రీనివాసులు తెలిపారు. ప్రసాదరావు అనారోగ్య కారణాలతో మృతి చెందారని, ఆయన హిందూ ధర్మ పరిరక్షణకు ఎనలేని కృషి చేశారన్నారు. ఈసందర్భంగా కుటుంబసభ్యులకు శ్రీనివాసులు సానుభూతి తెలిపారు. కార్యక్రమలో సుబ్బయ్య, చంద్రశేఖర్, జయరాముడు, నాయక్, లక్ష్మయ్యశెట్టి పాల్గొన్నారు.

తాత్కాలిక అధ్యాపక పోస్టుకు ఆహ్వానం : ప్రిన్సిపాల్

సంజామల: సంజామల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న బొటనీ తాత్కాలిక అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సోమవారం తెలిపారు. రిటైర్డ్ అధ్యాపకులు, ఉపాధ్యాయులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. గంటకు రూ.150 ప్రకారం నెలకు రూ.10వేల లోపు వేతనం సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు.

గుండెపోటుతో విలేఖరి మృతి

కోవెలకుంట్ల: గుండెపోటుతో ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరి గౌరీశంకర్ (42) సోమవారం సాయంత్రం మృతి చెందాడు. సంజామల మండలం లింగందిన్నె గ్రామానికి చెందిన గౌరీశంకర్ గత 10 సంత్సరాలుగా కోవెలకుంట్లలో నివాసం ఉండేవాడు. ప్రింట్ మీడియాలో 3 సంవత్సరాలు పనిచేసి గత రెండు సంవత్సరాల నుంచి ఓ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.

భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం

బేతంచెర్ల: మండలంలోని హెచ్ కొట్టాల గ్రామానికి చెందిన శ్రీధర్, అనిత అనే భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ముందుగా భార్య అనిత గుళికలు మింగిన తరువాత శ్రీధర్ గుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది ప్రసాద్, పైలెట్ సుధాకర్ రెడ్డి చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు

నందవరంలో మంత్రి ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

బనగానపల్లె రూరల్: మండలంలోని నందవరం చౌడేశ్వరీదేవి ఆలయాన్ని పరిశ్రమల శాఖామంత్రి అమర్‌నాథ్ రెడ్డి సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆలయ ఛైర్మన్ కుమార్ రెడ్డి ఈవో రామానుజన్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి శ్రీచక్రం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

టీడీపీ నాయకుడికి పరామర్శ



రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో డాక్టర్ గురురాజ

కోవెలకుంట్ల: టీడీపీ రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డిని ప్రవాసాంధ్రుడు డాక్టర్ గురురాజ, జిల్లా వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ రామిరెడ్డి పరామర్శించారు. రామకృష్ణారెడ్డికి రెండు మోకాళ్ల ఆపరేషన్ చేయడంతో సోమవారం పలువురు టీడీపీ నాయకులు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో గురురాజా సోదరులు రిటైర్డ్, ఆర్టీసీ డీఎం రాజేంద్ర ప్రసాద్, సుధాకర్, టీడీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, గురురాజా మిత్ర మండలి సభ్యులు గఫార్, ఓబన్న, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు నారాయణ శెట్టి, సహకార సంఘం అధ్యక్షుడు గువ్వల సుబ్బారెడ్డి, డెంటిస్టు డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, కామిని వేణుగోపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లింగన్న పాల్గొన్నారు.

'405 మంది పిల్లలకు టీకాలు'

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్లలో 5 అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం 405 మంది పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేసినట్లు డాక్టర్ ముక్తార్ పాషా తెలిపారు. ఈ టీకాలు వేయడం వలన పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చిన్నకంబయ్య, మార్తమ్మ, పీహెచ్ఎన్ సరోజమ్మ, ఆరోగ్య కార్యకర్తలు రామలక్ష్మి, దానమ్మ, మాధవి, రోజమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పద్మావతి, అనితమ్మ, ఆశా వలెంటీర్లు నాగేశ్వరమ్మ, బయమ్మ, లక్ష్మీదేవి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బేతంచెర్ల: తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు వేస్తున్న ఎంఆర్ టీకాలు 350 మందికి వేసినట్లు హెల్త్ సూపర్‌వైజర్ మహబూబ్ బాషా తెలిపారు. మండలంలోని హెచ్ కొట్టాల, గోర్లగుట్ట, బేతంచెర్ల పట్టణంలోని బైటిపేట, జంగాలపేటల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ టీకాలు వేసినట్లు తెలిపారు.

'గ్రామీణ తపాలా ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి'



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

కోవెలకుంట్ల: గ్రామీణ తపాలా ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగులు రామసుబ్బారెడ్డి, జబ్బార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పోస్టాఫీసు వద్ద అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. దేశంలో 1.30 లక్షల పోస్టాఫీసుల్లో 2.72 లక్షల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులుగా పనిచేస్తున్నారన్నారు. జీడీఎస్‌లకు 8 గంటల పని కల్పించి వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఆందోళనలు చేసినా కేంద్ర ప్రభు త్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పోస్టాఫీసు కార్మికులు పాల్గొన్నారు.

'ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి'

డోన్(రూరల్): అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని డోన్ అగ్నిమాపక కేంద్రం అధికారి మధులేటి అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో గ్యాస్ ప్రమాదాలపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ వినియోగంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: ఆనందోబ్రహ్మ
శ్రీనివాస : ఫిదా

'రైతుల అర్జీలను పరిష్కరించాలి'

డోన్: మీ ఇంటికి - మీ భూమిలో రైతులు ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని డోన్ తహసీల్దార్ మునిక్రిష్ణయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మునిక్రిష్ణయ్య మాట్లాడుతూ గ్రామాల నుంచి రైతుల నుంచి వస్తున్న సమస్యలను వీఆర్వోలు వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. మీ ఇంటికి - మీ భూమిలో వచ్చిన అర్జీలను రెండు రోజుల్లో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరాజు, ఆర్ఐ మధు, వీఆర్వోలు రామక్రిష్ణారెడ్డి, క్రిష్ణమూర్తి, భాస్కర్‌నాయుడు, రాజు, ప్రహ్లాద, మద్దిలేటి, వెంకటరాముడు, గోవిందు పాల్గొన్నారు.

'ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా'

ప్యాపిలి: ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని ఆవోపా అధ్యక్షుడు బి.సి.విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం ప్యాపిలి అమ్మవారిశాలలో ఆవోపా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా బి.సి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో అనేక పేద కుటుంబాలున్నాయన్నారు. వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

'చెరువులకు నీళ్లు నింపాలి'

ప్యాపిలి: మండలంలోని అన్ని చెరువులకు నీళ్లు నింపి రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల మండలంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే కరువు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది వర్షాలు లేకపోవడం వల్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. అనంతరం తహసీల్దార్ గోవింద్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగన్న, రామాంజనేయులు, శ్రీనివాసులు, పెద్దన్న పాల్గొన్నారు.

'రైతులను ఆదుకోవాలి'

డోన్(రూరల్): వర్షాభావ పరిస్థితులతో నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో డోన్‌ను కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ తహసీల్దార్ మునిక్రిష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ ప్రాంతంలోని చెరువులను హంద్రీ-నీవా నీటితో నింపి రైతులకు సాగునీరు అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నక్కిశ్రీకాంత్, శివప్రసాద్ పాల్గొన్నారు.

24న వైసీపీ నవరత్నాలపై శిక్షణ శిబిరం

డోన్: పట్టణంలోని ఎమ్మెల్యే బుగ్గన రాజారెడ్డి స్వగృహంలో 24న వైసీపీ ప్రకటించిన నవరత్నాలపై శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు డోన్ జడ్పీటీసీ శ్రీరాములు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో నవరత్నాల పోస్టర్లను వైసీపీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శ్రీరాములు మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బుగ్గన ఆధ్వర్యంలో బూత్‌కమిటీ కార్యకర్తలకు శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామక్రిష్ణారెడ్డి, ఎ.సి.పుల్లారెడ్డి, పోస్టుప్రసాద్, మల్లెంపల్లి రామచంద్రుడు, హనుమన్న, సుధాకర్‌యాదవ్, కటికె వేణు, నాగరాజు, చంద్రశేఖర్‌నాయుడు, రఫి పాల్గొన్నారు.

'చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడుదాం'

డోన్(రూరల్): ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైద్యసేవల ద్వారా చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడుదామని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుగుణమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని చిగురుమానుపేట 25, 26వ అంగన్‌వాడి కేంద్రాల్లో తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణలో భాగంగా చిన్నారుల కు ఎంఆర్ టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీకాలు చిన్నారులకు తప్పనిసరిగా వేయించి ప్రభుత్వ ఆశయ సాధనకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మెబాటలో గ్రామీణ డాక్‌సేవక్‌లు

- స్తంభించిపోయిన పోస్టల్ కార్యకలాపాలు
- వారంరోజులుగా నిలిచిపోయిన బట్వాడా
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్యాపిలి: గ్రామీణ డాక్ సేవక్(గ్రామీణ తంతితపాలా) సమ్మె బాట పట్టారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్ల సాధన కోసం వారు గత 8రోజులుగా ఉద్యమంలో పాల్గొంటున్నారు. దీంతో తంతితపాలా శాఖ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి. గత వారం రోజులుగా ఉత్తరాల బట్వాడా నిలిచిపోయింది. దీంతో సమాచారం అందక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని ప్యాపిలి, జలదుర్గం తంతితపాలా కార్యాలయాల పరిధిలో దాదాపు 50మంది డాక్ సేవక్‌లు పనిచేస్తున్నారు. వీరిలో కొంతమంది దాదాపు 36ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. అయినప్పటి వారికి కేవలం ప్రభుత్వం రూ.10వేల వేతనాన్ని మాత్రమే చెల్లిస్తోంది. దీంతో గ్రామీణ తంతితపాలా ఉద్యోగులు దుర్భర జీవితం గడుపుతున్నారు. తమకు వేతనం పెంచడంతో పాటు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గతంలో పలుమార్లు ఉద్యమబాట పట్టారు. అయితే ప్రభుత్వం అప్పట్లో ఇచ్చిన హామీలను నెరవేర్చపోవడంతో మరోసారి డాక్‌సేవక్‌లు సమ్మెకు దిగారు. దీంతో మండలంలో ఉత్తరాల బట్వాడా నిలిచిపోయింది.




మూతపడిన కార్యాలయం

డాక్‌సేవక్‌ల డిమాండ్లు ఇవే:

- సీనియారిటీ ప్రకారం వేతనాలు పెంచాలి.
- ప్రతి ఉద్యోగికి కనీస వేతనం రూ.20వేలు అందజేయాలి.
- సీడీఎస్‌లకు 8గంటలు పని కల్పించి ఉద్యోగాన్ని రెగ్యులర్ చేయాలి.
- కోర్టు తీర్పు ప్రకారం డాక్‌సేవక్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
- టార్గెట్‌ల పేరుతోనే జీడీఎస్‌లను బలవంతం చేయడం మానుకోవాలి.

సీనియారిటీ ప్రకారం వేతనం చెల్లించాలి: రంగప్ప, డాక్‌సేవక్, ప్యాపిలి.



35సంవత్సరాలుగా తంతితపాలా శాఖలో పనిచేస్తున్నా. అయినప్పటికీ ప్రభుత్వం రూ.10వేలు వేతనం మాత్రమే అందిస్తోంది. దీని వల్ల కుటుంబ పోషణ భారంగా మారింది. కాబట్టి సీనియారిటీ ప్రకారం వేతనాలు పెంచి ఆదుకోవాలి.

పెన్షన్ సౌకర్యం కల్పించాలి: రామదాసు, డాక్‌సేవక్, ప్యాపిలి.



తాను 36ఏళ్లుగ డాక్‌సేవక్‌గా పనిచేస్తున్నా. రూ.100 జీతం నుంచి విధులు నిర్వహిస్తున్నా. రెండు నెలల్లో పదవీ విరమణ పొందుతున్నా. అయినప్పటికీ ప్రభుత్వం తనకు రూ.10వేలు వేతనం ఇస్తోంది. పదవీ విరమణ తర్వాత తనకు పెన్షన్ సౌకర్యం కల్పించకపోతే కుటుంబం రోడ్డున పడుతుంది. కాబట్టి ప్రభుత్వమే ఆదుకోవాలి.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

డోన్(రూరల్): కట్టమంచి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం సోమవారం విజయవంతమైంది. విద్యార్థిని ప్రీతిబాయి మృతికి కారణమైన కట్టమంచి విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు పులిశేఖర్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రంగన్న, శివన్న, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు జయరాముడు, శివశంకర్, బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థిఖ సమాఖ్య అధ్యక్షుడు లక్ష్మణసాయి మాట్లాడుతూ ప్రీతిభాయి మృతికి కారణమైన వారిని శిక్షించేంతవరకు తమ పోరాటాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు విశ్వనాథ్, వీరాంజి, హరి, పవన్, పురుషోత్తం, రవి, అబ్దుల్‌రఫి, పృధ్వీ పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

అదే విధంగా వైహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కట్టమంచి విద్యాసంస్థలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం జిల్లా కార్యదర్శి రాగుల రాముడు తహసీల్దార్ మునిక్రిష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు.

భౌతిక దాడులు బాధాకరం

డోన్(రూరల్): విద్యార్థి సంఘాల నాయకులు భౌతిక దాడులకు దిగడం బాధాకరమని ఒనైరో స్కూల్ డైరెక్టర్స్ మురళీకృష్ణగౌడ్, కోట్రికె ఫణిరాజ్, శ్రీసుధ విద్యాసంస్థల డైరెక్టర్ వేణుగోపాల్, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకరావాలని, భౌతిక దాడులు అరికట్టాలని ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించారు. పట్టణం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ మునిక్రిష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నలంద స్కూల్ కరస్పాండెంట్ హరిశంకర్, విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ అక్బర్‌పాష, అక్షర స్కూల్ కరస్పాండెంట్ రామక్రిష్ణ, రాధాక్రిష్ణ స్కూల్ కరస్పాండెంట్ పురుషోత్తం పాల్గొన్నారు.

నేడు బ్యాంకులు బంద్

డోన్: యునైట్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ తలపెట్టిన సమ్మె కారణంగా నేడు పట్టణంలో బ్యాంకులు బంద్ పాటించనున్నాయి. కంపెనీల మొండి బకాయిల వసూలు కోసం పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫారసులను కాదని బకాయిలను రద్దు చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని బ్యాంక్ ఉద్యోగ సంఘాలు సమ్మె నిర్వహిస్తున్నారు. పట్టణంలోని బ్యాంకులు మంగళవారం మూతపడనున్నాయి.

ఘనంగా కేఈ జయన్న జన్మదిన వేడుకలు


కేఈ జయన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

డోన్: పట్టణంలోని కేఈ స్వగృహంలో మాజీ జడ్పీటీసీ కేఈ జయన్న జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు ఆలంకొండ నబిసాహెబ్, మర్రి శ్రీరాములు, కటారుకొండ వెంకటేశ్వర రెడ్డి, గుమ్మకొండ రంగస్వామి, శేఖర్‌గౌడ్, బొంతిరాళ్ళ రఫి, కటారుకొండ వెంకటరాముడు తదితరులు కేఈ జయన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త కోటశ్రీను, గోవిందరెడ్డి, హరిశంకర్‌గౌడ్, ఆలంకొండ మస్తాన్, కటారుకొండ రవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు కోసం ప్రత్యేక పూజలు

డోన్(రూరల్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలవాలని కోరుతూ సోమవారం డోన్ పట్టణంలో ప్రత్యేక పూజలు చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.ఇ.నాగరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని యల్లమాంబేశ్వరిదేవి ఆలయంలో ఈ పూజలు జరిగాయి. అమ్మవారికి కుంకుమార్చన, జ్యోతిర్లింగేశ్వర స్వామి వారికి జలాభిషేకం చేశారు.


పూజలు చేస్తున్న దృశ్యం

'ఆధ్యాత్మిక భావన పెంచుకోవాలి'

వెల్దుర్తి: ప్రజలు ఆధ్యాత్మిక భావనను పెంచుకోవాలని సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు మూర్తి అన్నారు. ఒడిశా రాష్ట్రంలోని రాయగడ్ జిల్లా నుంచి ప్రారంభమైన సత్యసాయి రథయాత్ర సోమవారం వెల్దుర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా రం మూర్తి మాట్లాడుతూ ఈ రథయాత్ర పుట్టపర్తికి సాగుతుందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త తిరువీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో రథయాత్రకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు సురేష్ యాదవ్, వెంకన్న పాల్గొన్నారు.

కరువును జాతీయ విపత్తుగా పరిగణించాలి: సీపీఐ

కర్నూలు(సీ.క్యాంప్): జిల్లాలో నెలకొన్న కరువును జాతీయ విపత్తుగా పరిగణించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కరువుతో అల్లాడుతున్న జిల్లాను కరువు ప్రాంతంగా విమర్శించారు. జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోకపోతే రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ ధర్నాలో సీపీఐ నాయకులు మహేష్, మద్దిలేటి, సుంకయ్య, చంద్రశేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


గమనిక: ఫోటో - సీ.క్యాంప్-03

కేంద్ర ప్రభుత్వం స్పందించాలి

● గ్రామీణ ఉద్యోగుల యూనియన్

కర్నూలు(న్యూసిటీ): గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16 నుంచి దేశవ్యాప్తంగా 2.75 లక్షల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నారని తెలిపారు. ప్రధాన తపాలా కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు దాదాపు 1500 మంది ఉద్యోగులతో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లక్ష్మీకాంత రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించామన్నారు. ఉద్యోగుల జీతభత్యాల కోసం కమలేష్ చంద్రకమిటీ ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో పీ-3 యూనియన్ నాయకులు శ్రీనివాసరెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, వరప్రసాదరావు, ఈశ్వరయ్య, జీడీఎస్ యూనియన్ కార్యదర్శి లక్ష్మికాంత్, కోశాధికారి సి.నగేష్, జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్రాంచు పోస్టుమాస్టర్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

సీ.క్యాంప్ రైతు బజార్

సోమవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	30
వంకాయ	30-34
బెండ	12
పచ్చిమిర్చి	16-20
కాకర	16
బీర	12
క్యాలీఫ్లవర్	30
క్యారెట్	60
క్యాబేజీ	24
బీన్స్	56
దొండ	10
ఆలు	20
ఉల్లి	16-20
చౌలేకాయలు	16
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	12
చిక్కుడు	34
బీట్‌రూట్	36
ముల్లంగి	18
సీమవంకాయ	30
మునగ(1)	3
నిమ్మ(1)	2.00
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

'సమస్యలను పరిష్కరించండి'

కర్నూలు (కలెక్టరేట్): జిల్లాలో రజక సొసైటీలకు రుణాలు ఇవ్వాలని, సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నాగరాజు, గురుశేఖర్ మాట్లాడారు. జిల్లాలో 40 వేల మందికి పైగా వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. జిల్లాలో 600 సొసైటీలకు పైగా ఉండగా.. కేవలం 68 సొసైటీలకు మాత్రమే రుణాలు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే బ్యాంకులకు సంబంధం లేకుండా 90 శాతం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దోబీ ఘాట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ధర్నాలో గౌరవాధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సహకార్యదర్శి హనుమంతు, నగర అధ్యక్షురాలు జయమ్మ, నగర కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న రజకులు

24న జిల్లా స్థాయి క్రీడాపోటీలు

కర్నూలు(స్పోర్ట్స్): జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ఈనెల 24న డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో అంతర్ పాఠశాలల బాలబాలికలకు కబడ్డీ, పుట్‌బాల్, సెపక్‌తక్రా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కే.జగన్నాథరెడ్డి సోమవారం తెలిపారు. ఆసక్తిగల పాఠశాలల జట్టు ఆ రోజు 9 గంటలకు ఆయా క్రీడా సంఘాల సమక్షంలో హాజరు కావాలని ఆయన కోరారు.

కార్పొరేషన్ మా ఊపిరి

● ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి అధ్యక్షుడు టీజీ భరత్

కర్నూలు(కార్పొరేషన్): ఆర్యవైశ్య కార్పొరేషన్ తమ ఊపిరి అని ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి అధ్యక్షుడు టీజీ భరత్ అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నగరంలోని మౌర్యాఇన్‌లో సాధన సమితి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు చంద్రబాబు ఇచ్చిన హామీ ఎన్నటికీ మరువలేనిదన్నారు. ఇది ఆర్యవైశ్యుల తొలి విజయమని భరత్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇల్లూరు లక్ష్మయ్య మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా ఆర్యవైశ్యులు సేవలు అందిస్తున్నారని తెలిపారు. సమితి జిల్లా అధ్యక్షుడు ఇల్లూరు సుధాకర్ మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సమితి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో హక్కుల సాధన సమితి నేతలు సోమిశెట్టి నీవన్, తిరుపాలుబాబు, శమంతకమణి, జ్ఞానేశ్వరి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీజీ భరత్

'విచారణ జరిపించాలి'

కర్నూలు(న్యూసిటీ): నగరంలోని ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ ఆస్తులను బినామీ పేర్లతో వాడుకుని మోసం చేసిన మాజీ సీఈవో చాంద్‌బాషాపై సీబీసీఐడి విచారణ జరిపించాలని సంఘం సీఈవో షకీలా డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సంఘం సభ్యులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రగతి సంస్థ ఎత్తిపోయిందని కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని, అలాంటి అపోహలను నమ్మవద్దని కోరారు. సంఘం మాజీ సీఈఓ చాంద్‌బాషా, కుటుంబ సభ్యులతో కలిసి దాదాపు రూ.3.27 కోట్లు సంస్థ డబ్బులు వాడుకున్నారని డీసీఓ విచారణలో తేల్చారన్నారు. సంస్థ సభ్యులకు న్యాయం చేయాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. సంస్థకు పూర్వవైభవం తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని, దానికి సభ్యులు కూడా సహకరించాలని ఆమె కోరారు. అనంతరం ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేశారు. ధర్నాలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు రమీజాబి, డైరెక్టర్లు షేక్ రహ్మద్‌బి, టి.రాములమ్మ, ఎల్.రేణుకాబాయి, బి.లలితశంకర్,బి.మణి, బి.పాతిమాబి, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలపై అవగాహన

కర్నూలు(ఎడ్యుకేషన్): రనామచంద్ర నగర్ శ్రీసాయి కృష్ణ డిగ్రీ కళాశాలలో సోమవారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటర్ విద్యాఅర్హతతో టీఎన్ఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ వెలువడుతోందని అకడమిక్ సలహాదారు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. పోటీ పరీక్షల్లో నెగ్గాలంటే సిలబస్‌తో పాటు జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రోసిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న గోవర్ధన్ రెడ్డి

'టీడీపీ విజయం తథ్యం'


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కర్నూలు(కార్పొరేషన్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమని పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్‌గౌడ్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ చౌదరి అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం వారు విలేఖరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల ఎన్నికల ప్రచారంతో నంద్యాలలో టీడీపీ బలం రెండితలు అయిందని అన్నారు. బుధవారం జరగనున్న పోలింగ్‌లో నంద్యాల ఓటర్లు టీడీపీకి అనుకూలంగా తీర్పు ఇస్తారని వారు తెలిపారు. సమావేశంలో నాయకులు హేమంత్‌గౌడ్, మహానంది, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విభాగానికి ప్రత్యేక కార్యాలయం

కర్నూలు(అగ్రికల్చర్)

జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక విభాగాన్ని నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి కార్యాలయాన్ని కేటాయించారు. గతంలో ఉద్యానవన శాఖ ఏడీఏకు కేటాయించిన భవనంలో ప్రకృతి వ్యవసాయం విభాగాన్ని ఏర్పాటు చేశారు. డీపీఎం నాగరాజు, ఏవో శేషాద్రి, వారి సిబ్బంది ఈ కార్యాలయంలో రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని అధికారులు తెలిపారు.

జిల్లా హాకీ పాట్రన్‌గా విల్సన్ అగస్టీన్

కర్నూలు(స్పోర్ట్స్): జిల్లా హాకీ సంఘం పాట్రన్‌గా ఇండస్‌గా పాఠశాల హాస్టల్ ఇన్‌చార్జ్ విల్సన్ అగస్టీన్ ఎంపికయ్యారని జిల్లా హాకీ సంఘం కార్యదర్శి సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా హాకీ సంఘం కార్యవర్గ సభ్యులు ఇండస్ పాఠశాలలో ఆయనను సోమవారం సత్కరించారు. విల్సన్ 2021 వరకు పదవీలో కొనసాగుతారు. కార్యక్రమంలో ట్రెజరర్ వెంకటేశ్వర్లు, ఈసీ మెంబర్స్ క్రిష్ణమూర్తి, పీఈటీలు రామ్మోహన్, మనోహర్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.


విల్సన్ అభినందిస్తున్న జిల్లా హాకీ సంఘం ప్రతినిధులు

నేడు బస్సులో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సులో		నాన్ ఏ/సీ బస్సులో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	100	29	246	168
బెంగళూరు	22	26	189	169
చెన్నై	0	30	59	26
విజయవాడ	0	00	245	145

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

'వేతనాల పెంపులో వివక్ష'

కర్నూలు(ఎడ్యుకేషన్): సర్వశిక్ష అభియాన్‌లో దివ్యాంగులకు చదువు చెబుతున్న ఐఈఆర్ రిసోర్స్ టీచర్లకు వేతనాల పెంపులో వివక్ష చూపారని ఐఈఆర్ రిసోర్స్ టీచర్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మలబాబు సోమవారం విమర్శించారు. ప్రాజెక్టు బడ్జెట్ ఎప్రోవల్ బోర్డు(పీఏబీ) ఆమోదం ప్రకారం ఐఈఆర్ రిసోర్స్ టీచర్స్ వేతనం రూ.29630 ఉందని, అయితే ప్రభుత్వం కేవలం రూ.17,500 మాత్రమే పెంచిందని అన్నారు. పీఏబీ ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.


ఉత్సవాలకు హాజరైన భక్తులు


పూజలు నిర్వహిస్తున్న పండితులు

నందికోల ఉత్సవం

కల్లూరు ఈశ్వర, వీరభద్రస్వామి దేవస్థానంలో శ్రావణమాస నందికోల ఉత్సవం చివరి సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. మేలుకొలుపు సేవ, పంచామృతాభిషేకం, ఆకుపూజ, నందికోలల గంగపూజ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం గ్రామంలోని చెన్నకేశవస్వామి, కాళభైరవస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాలకు బాజాభజంత్రీలతో వెళ్లి నైవేద్యం సమర్పించారు. 11 గంటలకు మంగళహారతి ఇచ్చిన అనంతరం వీరశైవ లింగాయత్ సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు చంద్రశేఖరప్ప, ఆలయ కార్యనిర్వాహణఅధికారి మురళీమనోహర్‌కృష్ణ, మాజీ సర్పంచు ఈశ్వరప్ప, టీడీపీ నాయకుడు ఎన్‌వీ రామకృష్ణ, వైసీపీ నాయకుడు ఫిరోజ్, భక్తులు పాల్గొన్నారు.

- కర్నూలు(న్యూసిటీ)

వర్షాల కోసం ప్రార్థించండి: ఖాద్రీ

కర్నూలు(న్యూసిటీ): నగరంలో తాగునీటి సమస్యలేకుండా అల్లాహ్‌ని ప్రార్థించాలని రోజా దర్గా పీఠాధిపతి సయ్యద్‌షా దాదా బాషా ఖాద్రి సూచించారు. రోజా దర్గావీధిలోని ఓ ఫంక్షన్‌హాలులో నగరంలోని దర్గాల పీఠాధిపతులతో సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ముస్లింలందరూ కలిసి వర్షాలు కురవాలని అన్ని దర్గాలు, మసీదులలో అల్లాను ప్రార్థించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సనావుల్లా సాహెబ్, అజీజ్‌ఖాన్, ఖజామొయిద్దీన్, వకీల్ ఇర్ఫాన్, ముక్తార్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రోజా దర్గా పీఠాధిపతి సయ్యద్‌షా

జిల్లా కార్యవర్గం ఎన్నిక



గమనిక: ఫోటో రాజ్‌విహార్ -01: ఏఐటీయూసీ సమావేశంలో

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏపీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జిల్లా ఇన్‌చార్జ్ పి.ప్రభాకర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా ఎస్‌ఏ చిన్నరహమాన్, ఉపాధ్యక్షులుగా చాటప్ప, మజీద్, ఓబయ్య, అమనమ్మ, సూర్యచంద్రలు, అరుణ్‌రహిమాన్‌లు ఎన్నికయ్యారు. అంతేకాకుండా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహులు, సహాయ కార్యదర్శులుగా షెక్షావలి, సాయిబాబ, పుష్పరాణి, శ్రీరాములు, రామచంద్ర, సురేంద్ర, కోశాధికారిగా డీసీ రహమాన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న వారికి గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

నాటు సారా కేసులో
ఇద్దరికి జైలు

కర్నూలు(లీగల్): నాటుసారా కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరికి ఏడాది జైలు, రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ కర్నూలు ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ కే.బాలకోటేశ్వరరావు సోమవారం తీర్పు చెప్పారు. కల్లూరు మండలం బస్తీపాడు గ్రామ పొలిమేరలో 2015 ఆగస్టు 24న మద్దిలేటి, నాగేశం అనే వ్యక్తుల వద్ద 200 నాటుసారా ప్యాకెట్లను కర్నూలు ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. కోర్టులో నిందితులపై నేరం రుజువు కావడంతో జడ్జి సోమవారం తీర్పు ప్రకటించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ భాస్కర్‌రావు వాదించారు.

పరిశోధనలు చేయాలి: వీసీ


వీసీ నుంచి ఒప్పంద పత్రం అందుకుంటున్న కంపెనీ ప్రతినిధి

కర్నూలు(ఎడ్యుకేషన్): 3డీ ప్రింటింగ్ టెక్నాలజీపై పరిశోధనలను ముమ్మరం చేయాలని రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వై. నరసింహులు అధ్యాపకులు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాయలసీమ యూనివర్సిటీలో 3డీ ప్రింటింగ్ స్కానింగ్ యాడెడ్ ఇంజనీరింగ్ సంస్థ, జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల సోమవారం పరస్పర ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 2025 నాటికి ప్రపంచ వ్యాప్తంగా స్వతహాగా నడిచే వాహనాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమర్‌నాథ్, యాడెడ్ ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధి జయంత్, జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్, వర్సిటీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కన్వీనర్ కృష్ణారెడ్డి, విజయలక్ష్మీ, మహమ్మద్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

దాడి అమానుషం: ఏబీవీపీ

కర్నూలు(ఎడ్యుకేషన్): కట్టమంచి పాఠశాల విద్యార్థిని ప్రీతీబాయి మృతికి కారణాలను తెలుసుకోవడానికి ఆసుపత్రికి వెళ్లిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నాయకులు దాడి చేయడం అమానుషం అని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మహేంద్ర అన్నారు. సెంట్రల్‌ప్లాజాలోని ఏబీవీపీ కార్యాలయంలో సోమవారం కార్యకర్తల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతీబాయి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నాయకుల అవగాహన లోపం, సామాజిక స్పృహ లేని కారణంగా విద్యార్థి సంఘాలు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. దాడిచేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి గణేష్ రాజు, గోపి, హర్ష, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి: వ్యకాసం

కర్నూలు(న్యూసిటీ): కట్టమంచి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని ప్రీతీబాయి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేవీ నారాయణ, యం.నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలను నడుపుతున్నాయని, సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్నాయని వారు ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

నిజ నిర్ధారణ కమిటీ వేయాలి

విద్యార్థిని మృతిపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలని రాయలసీమ మహిళా సంఘ్ అధ్యక్షురాలు శకుంతల డిమాండ్ చేశారు. మృతికి ఖచ్చితమైన కారణాలు వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై నిర్భయ చట్టం కేసులతోపాటు హత్యకేసు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రభుత్వాలు కళ్లు తెరవాలి: పీపీసీ


సమావేశంలో మాట్లాడుతున్న బసవరాజు

కర్నూలు(సీ.క్యాంప్): గోరఖ్‌పూర్‌లో జరిగిన చిన్నపిల్లల మరణాలపై ప్రభుత్వాలు కళ్లు తెరవాలని ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ కన్వీనర్ బసవరాజు అన్నారు. కార్మిక కర్షక భవన్‌లో గోరఖ్‌పూర్ శిశు మరణాలపై వివిధ ప్రజా సంఘాలతో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీపీసీ కన్వీనర్ బసవరాజు మాట్లాడుతూ ఆక్సిజన్ అందక పసిపిల్లలు చనిపోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోరాజు మాట్లాడుతూ గోరఖ్‌పూర్ విషాద ఘటనపై సరియైన నివేదిక ఇవ్వకుండా యూపీ ప్రభుత్వం ఘటనను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. వైద్యులపై తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమని అన్నారు. వైద్యంలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ జపాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు సత్యనారాయణ, రఘుబాబు, శేషసాయి, ఎల్లాగౌడ్, జగన్, బసవరాజు, కోటేశ్వరరావు, షెక్షావలి, ప్రసాద్, శర్మ, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.


నీటిలో జపం చేస్తున్న పండితుడు

వరుణ యాగం

కర్నూలు (కల్చరల్): జిల్లాలో వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించారు. కేసీ కెనాల్ ఘాట్‌లో డాక్టర్ మామిళ్లపల్లి నాగమణి శాస్త్రి నేతృత్వంలో సోమవారం ఉదయం 10 గంటలకు యాగం ప్రారంభించారు. నలుగురు రుత్వికులు జలాధివాసం చేస్తూ వరుణ జపం చేస్తుండగా, మరో నలుగురు రుత్వికులు వర్షపాశుపతహవనం చేస్తూ యాగం కొనసాగించారు. ఋష్యశృంగునికి వరుణ సూక్త పారాయణం చేస్తూ పాయసంతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ యాగంలో గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యాధ్యక్షుడు కపిలేశ్వరయ్య, జిల్లా కార్యాధ్యక్షుడు కె.కృష్ణన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, నగర ప్రధాన కార్యదర్శి రంగస్వామి, జిల్లా కోశాధికారి సందడి సుధాకర్, నగర కోశాధికారి రమేశ్, నగర సంఘటన కార్యదర్శి హరీశ్‌బాబు, నగర కార్యదర్శి కాళింగి నరసింహవర్మ, సందడి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


యాగం నిర్వహిస్తున్న రుత్వికులు



బట్వారా పుస్తకం ఆవిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న ఎస్పీ సింగ్ ఒబేరి తదితర ప్రముఖులు

కర్నూలు(ఎడ్యుకేషన్): నగరంలోని మౌర్యఇన్‌లో సోమవారం డాక్టర్ అబ్దుల్ హక్ ఆలీ ఆంగ్లం నుంచి ఉర్దూలోకి అనువదించిన బట్వారా పుస్తకాన్ని అపెక్స్ జెవోప్ కంపెనీ చైర్మన్ ఎస్పీ సింగ్ ఒబేరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ యూనివర్సిటీని సందర్శించడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఉర్దూ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ముజుఫర్ అలీ వర్సిటీ అభివృద్ధికి విశేషంగా కృషి చేయడం అభినందనీయం అన్నారు. వర్సిటీ అభివృద్ధిలో పాలు పంచుకుంటానని అన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా ప్రేమను పంచడంలో ఉన్న ఆనందం ఎందులోనూ ఉండదని అన్నారు. యూనివర్సిటీ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను తన సొంత నిధులతో కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఉప కులపతి ముజుఫర్ అలీ మాట్లాడుతూ తాను ఆంగ్లం నుంచి అనువాదం చేసిన పుస్తకం ఎస్పీ సింగ్ ఒబేరి తండ్రి జీవిత చరిత్ర ఆధారితమని అన్నారు. ఈ పుస్తకం ఐక్యమత్యం, స్నేహభావానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ యూనివర్సిటీ వీసీ రామలీల్‌సింగ్, డా.సురేంద్రపాల్ సింగ్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎస్ఏ సత్తార్ సాహెబ్, ప్రిన్సిపాల్ ఖాసీంవలి ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నగర సుందరీకరణే ధ్యేయం

● కమిషనర్ హరినాథ్ రెడ్డి



పనులు పరిశీలిస్తున్న కమిషనర్ హరినాథ్ రెడ్డి

కర్నూలు(కార్పొరేషన్): నగర సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. మద్దూర్‌నగర్‌లో జాతీయ రహదారి సుందీకరణ పనులు ఆయన సోమవారం పరిశీలించారు. సెంట్రల్ మీడియన్‌లో నాటుతున్న మొక్కలు నగరానికి శోభనిస్తాయని అన్నారు. మొక్కలు ఏపుగా పెరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విశ్వేశ్వరయ్య కూడలి, గుత్తిరోడ్డులోని సెంట్రల్‌మీడియన్ నిర్మాణం పనులు తనిఖీ చేశారు. డాక్టర్స్ కాలనీలో పార్కు అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించారు. సిల్వర్‌జూబ్లీ కళాశాల వద్ద నిల్వ ఉన్న మురుగునీటిని పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పనులు చేపట్టాలని పారశుధ్య నిర్వహణ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరు రమణమూర్తి, డీఈ రాధాకృష్ణ, శానిటరీ సూపర్‌వైజర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

‘పోస్టాఫీసులో ఉచితంగా ఏటీఎం కార్డు’



ఖాతాదారునికి పాస్‌బుక్, ఏటీఎం కార్డు అందజేస్తున్న సుబ్బారావు

కర్నూలు(న్యూసిటీ): పోస్టాఫీసుల్లో కనీసం రూ.50తో పొదుపు ఖాతా ప్రారంభించిన వారికి ఉచితంగా ఏటీఎం కార్డును అందజేస్తామని కర్నూలు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు తెలిపారు. ప్రధాన తపాలా కార్యాలయంలో ఖాతా ప్రారంభించిన రాఘవేంద్ర శర్మకి పాస్‌బుక్‌తో పాటు ఏటీఎం కార్డును ఆయన సోమవారం అందజేశారు. ఏటీఎం కార్డుద్వారా పోస్టాఫీసు, బ్యాంకు ఏటీఎంలలో డబ్బులు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. బ్యాంక్ ఏటీఎంలు ఉన్న వారు పోస్టాఫీసు ఏటీఎంలలో డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చని, ఎటువంటి సర్వీసు చార్జీలు వర్తించవని, ఉచితంగా ఎస్ఎంఎస్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. పీఎంఎస్‌బీవై పథకంలో నమోదు చేసుకున్న వారికి రూ.2 లక్షల బీమా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మధురిమ పాల్గొన్నారు.

తహసీల్దార్, సర్వేయరుకు వారెంట్లు

అరెస్టు చేయాలని ఆదేశించిన వినియోగదారుల ఫోరం

కర్నూలు(లీగల్): తమ ఆదేశాలను బేఖాతరుచేసిన ఆలూరు తహసీల్దారు, మండల సర్వేయరుకు జిల్లా వినియోగదారుల ఫోరం సోమవారం అరెస్టు వారెంట్లు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు ఎస్.నజీరున్నిసా, సభ్యుడు శర్మ ఆదేశాలు జారీచేశారు. ఆలూరు పట్టణంలోని భాస్కర్ నగర్‌కు చెందిన సయ్యద్ సుల్తానా తన భర్త పేరు మీద ఉన్న పొలాలను సర్వే చేసి సర్వే ధ్రువపత్రం ఇవ్వాలని గతంలో రెవెన్యూ అధికారులను కోరింది. కాని అధికారులు సర్వే చేయకపోవడంతో ఆమె జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసు దాఖలు చేసింది. దీంతో స్పందించిన ఫోరం.. ఫిర్యాదికి సర్వే సర్టిఫికెటును జారీ చేయాలని తహసీల్దారు, సర్వేయరును ఆదేశిస్తూ ఈ ఏడాది మే 5వ తేదీన ఆదేశాలు జారీ చేసింది. అయితే వారు ఫోరం ఆదేశాలను పాటించలేదు. విషయాన్ని బాధితురాలు ఫోరం దృష్టికి తెచ్చింది. దీంతో ఫోరం వారికి అరెస్టు వారెంట్లు జారీ చేసింది.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

కర్నూలు(కల్చరల్): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వెంకట రమణ కాలనీలోని కోట్ల విజయభాస్కర రెడ్డి మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్పించారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చే విధానాన్ని, బెయిలు పొందే విధానాన్ని వివరించారు. సమాచార హక్కు చట్టం, వినియోగదారుల చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆదినారాయణ రెడ్డి, తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయిని సరోజ, ఉపాధ్యాయులు సుధీర్‌బాబు, దేవనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎంఏ సోమశేఖర్

‘బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి’

కర్నూలు(రూరల్): రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో రద్దుచేసిన సర్వీసులను పునరుద్ధరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజినల్ కార్యదర్శి మద్దిలేటి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కర్నూలు రీజినల్ మేనేజర్ శ్రీనివాసులుకు సోమవారం ఎన్ఎంయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం కార్మికల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా నేటికీ పరిష్కార మార్గం చూపడం లేదని అన్నారు. కొంత మంది అధికారులు సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. దూర ప్రాంత డ్రైవర్లకు సౌకర్యవంతమైన విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్ఎంను కలిసిన వారిలో జోనల్ జాయింట్ సెక్రటరీ ఫకృద్దిన్, కర్నూలు -1, 2 డిపో కార్యదర్శులు, అధ్యక్షులు ఉన్నారు.

‘ఉద్యోగులుగా గుర్తించాలి’

కర్నూలు(న్యూసిటీ): ఆర్‌పీలను మెప్మా ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు రాముడు, అంజిబాబు డిమాండ్ చేశారు. ఇల్లూరులో జరిగిన ఆర్‌పీల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంలో ఆర్‌పీలు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. సర్వేలు చేయడం, గ్రూపుల అకౌంట్లు తదితర కార్యక్రమాలను చేస్తున్న వారిని మెప్మా ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు రూ.5000 ఇవ్వాలని, సాంఘిక భద్రత కల్పించి హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఝాన్సీ, కుమారి పాల్గొన్నారు.

రేపు మట్టి విగ్రహాల పంపిణీ

కర్నూలు(కల్చరల్): పతంజలి సాయి నాథ్ యోగశిక్షణ కేంద్రం, భారత్ వికాస్ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను బుధవారం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు రేగూరు బాలక్రిష్ణ బీవీ బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. విద్యానగర్‌లోని సత్యసుమ మార్కెటర్స్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు పంపిణీ చేస్తామని, 24న వెంకటరమణ కాలనీలోని లక్ష్మివెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఉదయం 7 గంటలకు పంపిణీ ఉంటుందని తెలిపారు.

విజేతలకు ప్రశంసాపత్రాలు

టీటీడీ ధర్మప్రచార పరిషత్, ధర్మప్రచార మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సోమవారం ప్రశంసా పత్రాలు, నగదు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి మల్లు వెంకట రెడ్డి, టీటీడీ కళ్యాణ మండపం మేనేజర్ సౌజన్య పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న వెంకటరెడ్డి తదితరులు

పూర్వ విద్యార్థుల విరాళం

కర్నూలు(స్పోర్ట్స్): బీ క్యాంప్ ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రహరీ నిర్మాణానికి పూర్వ విద్యార్థులు విరాళాలు అందించారు. తైక్వాండో కార్యదర్శి శోభన్‌బాబు రూ.10 వేల చెక్కు, 1985-86 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు రూ.25 వేల నగదు, మాజీ కార్పొరేటర్ సురేంద్ర కొంత నగదు హెచ్‌ఎం సుందరమ్మకు సోమవారం అందజేశారు. పూర్వ విద్యార్థులు ప్రహరీ నిర్మాణానికి సాయపడాలని కోరారు.



చెక్కు అందజేస్తున్న సురేంద్ర, శోభన్

కరువు నుంచి రక్షించండి: వ్యకాసం



ధర్నాలో ప్రసంగిస్తున్న శేఖర్

కర్నూలు(సి.క్యాంప్): కరువు పరిస్థితుల నుంచి వ్యవసాయ కూలీలను కాపాడి వలసలను నివారించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట వ్యవసాయ కార్మికులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. కరువు పరిస్థితులను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో విఫలమైందని విమర్శించారు. నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు నివారణ చర్యల్లో భాగంగా చౌక డిపోల ద్వారా నిత్యావసర సరుకులు అందజేయాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేసి సాగు, తాగునీరు ఇవ్వాలన్నారు. ధర్నాలో సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమలింగప్ప, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణలు సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు మద్దిలేటిశెట్టి, తిమ్మయ్య, రమేష్‌బాబు, భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

సి.బెళగల్: మండలంలోని కంబందహాల్, పలుకు దొడ్డి గ్రామాల్లో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ఎంపీడీవో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిద్ధలింగమూర్తి మాట్లాడుతూ సి.బెళగల్ మండలానికి వ్యక్తిగత మరుగుదొడ్లు రూ. 7 వేలు మంజూరు అయ్యాయన్నారు. అందులో 600 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. మిగతా వాటి పనులు వేగవంతం చేస్తామన్నారు. సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్లు కిశోర్, రామశంకర్, ఈసీ మల్లికార్జునగౌడ్, ఈవోఆర్డీ సుమిత్రమ్మ ఉన్నారు.

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి

చిన్నటేకూర్‌లో విజయాబ్యాంకును ముట్టడించిన కౌలు రైతులు

కర్నూలు(న్యూసిటీ): 2011 కౌలుదార్ల చట్టాన్ని అమలు చేసి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ.కృష్ణా డిమాండ్ చేశారు. సోమవారం కౌలు రుణాలు ఇవ్వాలని కోరుతూ చిన్నటేకూరులోని విజయాబ్యాంకును రైతులతో కలిసి ముట్టడించారు. వ్యవసాయ కార్మిక సంఘం పాణ్యం డివిజన్ కార్యదర్శి కే.వెంకట్రాముడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కౌలు రైతులకు స్కేల్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇచ్చి ఆత్మహత్యలు చేసుకోకుండా కాపాడతామని హామీ ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. కలెక్టర్ బ్యాంకర్ల సమావేశంలో కౌలు రైతులకు రుణాలు ఇచ్చేలా బ్యాంకు అధికారులను ఆదేశించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బస్తిపాడు, బొల్లవరం, చిన్నకొట్టాల,, దూపాడు గ్రామాల రైతులు హరిబాబు, మాధవస్వామి, మహేష్, రంగన్న, మధు, కృష్ణుడు, సుదర్శనం, ఫక్కీరయ్య పాల్గొన్నారు.



విజయాబ్యాంకును ముట్టడించిన కౌలు రైతులు

'ఓర్వకల్లును కరువు మండలంగా ప్రకటించాలి'

ఓర్వకల్లు: ఓర్వకల్లును కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం తహసీల్దార్ శ్రీనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు పంటలు సాగుచేసి రెండు నెలలు కావస్తున్నా సరైన వర్షాలు లేక కంది, మొక్కజొన్న, ఆముదం, పత్తి తదితర పంటలు వాడుముఖం పడుతున్నాయన్నారు. ఓర్వకల్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రైతులు స్వాములు, అయ్యన్న, సుబ్బయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

ఆంజనేయస్వామికి అమావాస్య పూజలు

ఓర్వకల్లు: మండలంలోని కొమ్ము చెరువు, కాల్వ, బైరాపురం ఆంజనేయస్వామి ఆలయాల్లో సోమవారం అమావాస్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి ఆకుపూజ, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. కొమ్ముచెరువులో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

బైరాపురం ఆంజనేయస్వామికి భక్తులు కాయాకర్పూరాలు సమర్పించారు. చెక్కభజనలు, భజనలతో పాటు నందికోళసేవ భక్తులను ఆకట్టుకున్నాయి.



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

30లోగా రీసర్వే పూర్తి చేయండి

కర్నూలు(రూరల్): మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇళ్ల రీసర్వే ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని ఈఓఆర్డీ రఘునాథ్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మండలాలలో 19,734 ఇళ్లు ఉండగా ఇప్పటివరకు 12,913 ఇళ్లను సర్వే చేశామన్నారు. దాదాపు 60 శాతం పూర్తి అయిందన్నారు. మిగిలిన ఇంటి రీసర్వే ఈ నెల చివరిలోపు పూర్తిచేయాలని ఆదేశించారు. అందుకు ఒక ఇంటిని సర్వే చేస్తే మీ.8 ప్రకారం పారితోషికం ఇస్తామన్నారు. గ్రామాల్లో మండలంలో డ్రైన్స్ ఎన్ని వున్నాయో వాటిలో ఎన్నింటిని శుభ్రం చేశారో కూడా నివేదికను ఐవీఆర్ఎస్ కింద ప్రభుత్వానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి'

కోడుమూరు(రూరల్): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా థామస్ మ్యాథ్స్ లెక్చరర్ల పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఘురామశర్మ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ 50 శాతం ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈనె 25వ తేదీలోగా తమ దరఖాస్తులను కళాశాలలో అందించాలని ఆయన కోరారు.

'లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టాలి'

కోడుమూరు(రూరల్): లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వెంటనే మొదలుపెట్టాలని జిల్లా హౌసింగ్ ఈఈ సత్యప్రసాద్‌రెడ్డి సూచించారు. మండలంలోని గోరంట్ల, అమడగుంట్ల, వర్కూరు గ్రామాల్లో లబ్దిదారులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఇళ్ల మంజూరుదారులు వీలైనంత త్వరగా గృహ నిర్మాణాలను ప్రారంభించాలని, బిల్లుల చెల్లింపు జరుపుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రీ ఎన్టీఆర్ గృహాలకు రూ.25 వేలు అదనంగా ప్రభుత్వం మంజూరు చేయిస్తుందని ఆయన కోరారు. ఆయన వెంట ఏఈ ఫారూక్‌హుసేన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాష ఉన్నారు.

'కట్టమంచి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి'

ఓర్వకల్లు: కట్టమంచి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ప్రీతిబాయి అనే విద్యార్థిని మృతికి కారణమైన వారిపై కేసులు నమోదు చేసి పాఠశాల గుర్తింపు రద్దుచేయాలని సోమవారం ఓర్వకల్లులో ఏఐఎస్ఎఫ్, ఆర్‌వీఎఫ్ ఆధ్వర్యంలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలను బంద్‌చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు రమేష్, ఆర్‌వీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై అర్ధగంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే కట్టమంచి గుర్తింపు రద్దు చేసి యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతిబాయి కుటుంబానికి రూ. 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్, సుమన్, సురేంద్ర, మనోహర్, గోపాల్, నాగార్జున, జగదీశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

కోడుమూరు(రూరల్): కర్నూలు కట్టమంచి రెసిడెన్షియల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని ప్రీతిబాయి మృతి చెందిన సంఘటనపై ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా కమిటి పిలుపుమేరకు ప్రభుత్వ సంస్థల బంద్ పాటించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల నుంచి ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మహేష్‌కుమార్ నేతృత్వంలో విద్యార్థులు ర్యాలిగా తరలివెళ్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. శోచనీయమని అన్నారు. ఈ మధ్య కాలంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల మరణాలు పట్ల ప్రభుత్వం స్పందించాలని కట్టమంచి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు సూరిబాబు, మహేష్, రంగస్వామి, రవి పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు

'భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయం'

ఓర్వకల్లు: నంద్యాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధే భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపిస్తాయని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, జడ్పీ చైర్మన్ రాజశేఖర్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా గత 15 రోజులుగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి నంద్యాలలో 32, 33 వార్డుల్లో మాజీ మంత్రి కేఈ ప్రతాప్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గోస్పాడు మండలంలో జడ్పీ చైర్మన్ రాజశేఖర్, టీడీపీ డోన్ ఇన్‌చార్జ్ కేఈ ప్రతాప్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



ప్రచారం చేస్తున్న కేడీసీసీబీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

'ఉల్లి విత్తే యంత్రంతో ఖర్చు ఆదా'

కోడుమూరు(రూరల్): ఉల్లి విత్తేయంత్రంతో ఖర్చు ఆదా అవుతుందని హార్టికల్చర్ అధికారిణి విజయలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ సాధారణంగా రైతులు ఉల్లిపంట సాగుకు ముందుగా విత్తులు నారుగా పోసుకొని అది పెరిగిన తర్వాత తిరిగి పొలంలో నాటుకుంటన్నారని, దీనివల్ల సమయం, ఖర్చు దుబారా అవుతాయని హార్టికల్చర్ అధికారిణి విజయలక్ష్మి పేర్కొన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా ఉల్లి విత్తు నాటే యంత్రం అందుబాటులోకి వచ్చిందని ఆమె చెప్పారు. ప్రస్తుతం గూడూరు మండలంలో రైతులు యంత్రాన్ని వినియోగిస్తున్నారని తెలిపారు. ఎకరాకు 4 కిలోల ఉల్లి విత్తులు సరి పోతాయని తెలిపారు. విత్తులు సాలు వెంట సమాన స్థాయిలోపడాలంటే ఒక భాగం సజ్జలు వేయించి కలుపుకుంటే ఉల్లివిత్తు కోవాలన్నారు. సజ్జలు మొలకెత్తే అవకాశంలేదని, దీనివల్ల ఉల్లి పంట మాత్రమే సమానంగా మొలకెత్తుతుందని వివరించారు. ఉల్లి విత్తునాటే యంత్రం కావాల్సిన రైతులు తమను సంప్రదిస్తే 40 శాతం సబ్సిడీతో ఇస్తామని, వివరాలకు ఆఫీసులో సంప్రదించాలని కోరారు.

'పశుగ్రాసాన్ని పెంచుకోవాలి'

సి.బెళగల్: రైతులు పశుగ్రాసాన్ని పెంచుకోవాలని పశువైద్యాధికారి రవిప్రకాశ్‌రెడ్డి సూచించారు. మండలంలోని బురాన్‌దొడ్డి గ్రామంలో సోమవారం ఆనంద్ నాయుడు రైతు పొలంలో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ రమేష్, ఎంపీడీఈఏ రామకృష్ణ, గోపాల మిత్ర రైతులు ఉన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లు త్వరగా పూర్తిచేయండి'

ఓర్వకల్లు: 20 గ్రామ పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో మాధవీలత పంచాయతీ కార్యదర్శులను కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలానికి 3,100 మరుగుదొడ్లు మంజూరయ్యాయనీ, అందులో 1,165 పూర్తి అయ్యాయనీ, మిగిలిన వాటిని త్వరగా పూర్తిచేయాలన్నారు. పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ తిమ్మక్క, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో మాధవీలత

'భూ సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదు'

గూడూరు: భూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ శివశంకర్‌నాయక్ వీఆర్వోలకు సూచించారు. సోమవారం గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యల పరిష్కారంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా రైతుల నుంచి దాదాపు 318 భూ సమస్యల దరఖాస్తులు వచ్చాయనీ, అందులో ఇప్పటి వరకు 100 సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. ఈ సమావేశంలో ఆర్ఐ రామలక్ష్మి, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆ కళాశాలపై చర్యలు తీసుకోండి- ఏఐఎస్ఎఫ్

కోడుమూరు(రూరల్): 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను తిరగేసి ఆవిష్కరించిన సత్యసాయి డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు శివశంకర్, మధు, మహేష్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఆంధ్రజ్యోతి
మంత్రాలయం
5
కర్నూలు ● మంగళవారం 22 ఆగస్టు 2017
మంత్రాలయం । పెద్దకడుబూరు । కోసిగి । కౌతాళం

'రైతుల ఇంటి వద్దకే కరెంట్'

కోసిగి: రైతుల ఇంటి వద్దకే కరెంట్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాన్స్‌కో డీఈ చెంచన్న పేర్కొన్నారు. సోమవారం రైతులతో సమావేశమయ్యారు. పాత మోటర్లను అప్పగిస్తే కొత్త మోటార్లను ఇచ్చి ఇంటివద్ద నుంచే స్విచ్ ఆన్ చేసి పొలంలో పంటలకు నీళ్లు కట్టే విధంగా కనెక్షన్లు ఇస్తామన్నారు.

పెద్దకడుబూరులో..

రైతన్నలు ఐఎస్ఐ గుర్తింపుగల విద్యుత్ మోటర్లను వాడి విద్యుత్‌ను ఆదా చేయాని డీఈ చెంచన్న అన్నారు. సోమవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ నందు వివిధ గ్రామాల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆగ్రికల్చర్ డిమాండ్ సైడ్ మెయింటనెన్స్ పథకం కింద రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పంచాయతీ కార్యదర్శుల కొరత

● నియోజకవర్గంలో కార్యదర్శుల కొరత.. ● పంచాయతీలు:72, కార్యదర్శులు: 20

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలన్నా.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్నా కార్యదర్శులదే కీలక బాధ్యత. అయితే మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 72 పంచాయతీలు ఉంటే 20మందే కార్యదర్శులు ఉన్నారు. కోసిగి మండలంలో ముగ్గురే ఉన్నారు. దీంతో పనులు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కోసిగి: మంత్రాలయం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో కార్యదర్శుల కొరతతో అభివృద్ధి కుంటుపడింది. నియోజకవర్గంలో 2.20లక్షల జనాభా ఉంది. 82 గ్రామాలు, 72 పంచాయతీలు ఉన్నాయి. అయితే కార్యదర్శులు మాత్రం 20మందే ఉన్నారు. ఏళ్లు గడుస్తున్నా పోస్టులు భర్తీకాక గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన సవ్యంగా సాగడం లేదు.


జుమ్మాలదిన్నెలో పేరుకపోయిన మరుగు..


జంపాపురంలో తాగునీటి కొళాయి వద్ద ఉన్న తాగునీరు

కోసిగి మండలంలో ముగ్గురు మాత్రమే..

కోసిగి మండలంలో కేవలం ముగ్గురు మాత్రమే పనిచేస్తున్నారు. మేజర్ పంచాయతీకి ఒకరు, మిగిలిన 16 పంచాయతీలకు ఇద్దరే ఉండటంతో పనిభారం అధికంగా ఉంటోంది. గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోంది. అలాగే ప్రజలు తమ పనులు చేయించుకోవాలంటే ఇబ్బందికరంగా ఉంది. ఒక్కొక్కరు 8 పంచాయతీలు చొప్పున విధులను నిర్వహిస్తున్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు, విద్యార్థులు సంతకాల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

కుంటుపడిన అభివృద్ధి పనులు

కార్యదర్శుల కొరతతో మండలానికి 5 పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. ప్రభుత్వం ఒక్కో భవనానికి రూ.15 లక్షల నిధులు మంజూరు చేసింది. అయితే భవనాలు నిర్మించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో నిధులు మూలుగుతున్నాయి. పంచాయతీ భవన నిర్మాణానికి గ్రామంలో స్థలం చూపించే నాధుడు కూడా లేడు. ప్రతి నెల ఫించన్ల పంపిణీకి కార్యదర్శులు లేకపోవడంతో వీఆర్వోలు, సాక్షరభారత్ కో ఆర్డినేటర్లు, ఐకెపీ సిబ్బంది పంపిణీ చేస్తున్నారు.

మండలం	పంచాయతీలు	కార్యదర్శులు
మంత్రాలయం	17	7
పెద్దకడుబూరు	15	6
కౌతాళం	23	4
కోసిగి	17	3
మొత్తం	**72**	**20**

కొత్తగా పింఛన్ కావాలంటే అంతే..

కార్యదర్శుల కొరత ఉండటంతో దివ్యాంగులు, వృద్ధులు కొత్త ఫించన్ల కోసం ఎవరికి దరఖాస్తు చేసుకోవాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. పారిశుధ్య నిర్వహణ కుంటుపడి దుర్వాసన వెదజల్లుతోంది. అలాగే 16 గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కార్యదర్శుల పోస్టులను భర్తీచేయాలని ప్రజలు కోరుతున్నారు.

కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయాలి



కార్యదర్శులు అందుబాటులో లేకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి పంచాయతీకి ఒక కార్యదర్శిని నియమించి గ్రామాలు అభివృద్ధి చెందేలా చూడాలి. జిల్లా అధికారులు స్పందించి పోస్టులను భర్తీ చేయాలి.

- గోపాల్, సీపీఐ నాయకుడు

పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు

మండలంలో 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో పాలన కుంటుపడకుండా చూస్తాం.

- అయ్యన్న, ఈవోపీఆర్డీ, కోసిగి

'కట్టమంచి యాజమాన్యంపై చర్య తీసుకోవాలి'


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మంత్రాలయం: కర్నూలు కట్టమంచి పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ప్రీతి బాయి మృతి నేపథ్యంలో జనార్ధన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ తాలుకా కార్యదర్శి తాయప్ప డిమాండ్ చేశారు. సోమవారం జూనియర్ కళాశాల, హైస్కూల్ విద్యార్థులచే కలిసి విద్యాసంస్థల అధినేత దిష్టిబొమ్మను దహనం చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల విద్యార్థి బలైందన్నారు. ప్రీతిబాయి కుటుంబానికి రూ. 10లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. థామస్, వీరేష్, రహీమాన్, రఘు, ప్రాణేష్, రాము, నరసింహరెడ్డి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడుబూరులో..

కర్నూలులోని కట్టమంచి విద్యాసంస్థలను సీజ్ చేసి, అధినేత జనార్ధన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి నరసింహ, నాగిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పెద్దకడుబూరులోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించిన అనంతరం తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. రాజేంద్ర, ఈరన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డిని తొలగించాలి'


అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

మంత్రాలయం: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణరెడ్డిని వెంటనే మంత్రిపదవి నుంచి తొలగించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు దానయ్య, కర్రెన్న, అనుమన్న, బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఉన్నత స్థానంలో ఉండి దళితుల పట్ల అసభ్యకరంగా మాట్లాడటం తగదన్నారు. వెంటనే దళితులకు క్షమాపణ తెలపాలన్నారు. లేనిచో పెద్ద ఎతుతత్న అందోళన చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ వసుంధరకు వినతిపత్రం అందజేశారు. రాజేష్, బూషన్ తదితరులు పాల్గొన్నారు.

'చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేయాలి'



చేనేత వీధిలో ప్రచారం చేస్తున్న చేనేత నాయకులు

ఎమ్మిగనూరు: నూలు, సిల్కు, జరీ చేనేతకు అవసరమైన రంగులు, రసాయనాలు, ఉత్పత్తులపై విధించిన జీఎస్టీ పన్నును పూర్తిగా రద్దు చేయాలని చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మోహన్‌రావు డిమాండ్ చేశారు. చేనేత ఉత్పత్తులపై విధించిన 18 శాతం జీఎస్టీని రద్దు చేయాలని కోరుతూ 17న చీరాలలో చేపట్టినర నిరసన సోమవారం ఎమ్మిగనూరుకు చేరుకుంది. చేనేత జన సమాఖ్య, ఫెడరేషన్ ఆఫ్ హ్యాండ్ లూమ్ ఆర్గనైజేషన్ నాయకుడు వీరనాగేశ్వరరావు, అనుమంతరావు, బండారు కనకసుందరం, శ్రీనివాసరావు, దాశరథి, పరమేష్, మల్లికార్జున, శంకరన్న పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

కౌతాళం: మండలంలో సోమవారం విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. కర్నూలులోని కట్టమంచి పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలను బంద్ చేశారు. మరో వైపు ప్రైవేట్ స్కూల్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాసరెడ్డి జరిగిన దాడిని ఖండిస్తూ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ పిలుపు మేరకు పాఠశాలలను మూసివేశారు. దీంతో మండలంలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది.

శ్రీమఠంలో అమావాస్య పూజలు


ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు


ప్రదక్షిణలు చేస్తున్న తిక్కారెడ్డి

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి మఠంలో సోమవారం అమావాస్య పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి నిజ బృందావనానికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. అదేవిధంగా ప్రహ్లాద రాయలకు కనకాభిషేకం, పాదపూజ వంటి విశేష పూజలు చేశారు. సంస్థాన పూజల్లో భాగంగా మూల రాముల వారికి మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు విశేష పూజలు నిర్వహించారు. స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనాన్ని ఊరేగించారు. రాత్రి ప్రహ్లాదరాయల ఉత్సవాల్లో భాగంగా స్వామి వారిని విశేషంగా అలంకరించి నవరత్న, స్వర్ణ, చెక్క, రజిత రథాలపై అధిష్ఠించి అశేష భక్తుల నడుమ అలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. స్వామి దర్శనార్థం ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలి వచ్చారు.

రాఘవుడి సన్నిధిలో తిక్కారెడ్డి

రాఘవేంద్ర స్వామి మూలబృందావన దర్శనార్థం సోమవారం అమవాస్యలో భాగంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి మంత్రాలయానికి వచ్చారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకొని కుంకుమ అర్చన, మహా మంగళహారతి పూజలు చేశారు.

కన్నుల పండువగా పల్లకీ మహోత్సవం


తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు చేస్తున్న దృశ్యం

కౌతాళం: శ్రావణమాసం చివరి సోమవారం ఉరుకుంద ఈరన్నపల్లకి మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. మేళతాళాల నడుమ తెల్లవారుజామునే స్వామి పల్లకి ఉరుకుంద నుంచి కోసిగి మండలం కందుకూరు వద్ద గల తుంగభద్ర నదికి చేరుకుంది. నదిలో స్వామి మూలవిరాట్‌కు తుంగా జలాలతో అర్చకులు శాస్త్రబద్ధంగా అభిషేకాలు నిర్వహించారు. నది ఒడ్డున స్వామి పల్లకికి పూజలు చేశారు.

ఉరుకుందకు పోటెత్తిన భక్తజనం

అమావాస్య రోజైన సోమవారం భక్తజనం పోటెత్తారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ నెలకొనింది. అర్చకులు సుప్రభాత సేవ, దీపారాధన, ఆకుపూజ, మహాగణరాధన, మంళహారతి వంటి పూజలను శాస్త్రబద్ధంగా నిర్వహించారు. ఉచిత, ప్రత్యేక, శీఘ్ర దర్శన కూలైన్లలో భక్తులు నిండిపోయారు. పాలక మండలి ఛైర్మన్ చెన్నబసప్ప, ఈవో మల్లికార్జున ప్రసాద్, పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేశ్వర రావు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

కుమార్‌గౌడ్‌కు నివాళి

కౌతాళం: తెలుగుదేశం నాయకుడు కుమార్‌గౌడు అకాల మృతి పట్ల రౌడూరు గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు నివాళులర్పించారు. సర్పంచ్ వీరేష్, ఎంపీటీసీ నరసమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ మారెప్ప, మండల టీడీపీ నాయకులు బుడదొడ్డి, జెట్టప్పలు నివాళ్లు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ మజీద్

పగిడ్యాల: ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రాతకోట గ్రామానికి చెందిన అబ్దుల్ మజీద్ ఎంపికయ్యారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం డోన్‌లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడిగా ఉంటూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేసిన ఆయనను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేయడంతో భవన నిర్మాణ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నూర్ అహ్మద్, దౌలత్‌బాషా, కలాంబాషా, ఖాజా ఉన్నారు.

'మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలి'


కళా ప్రదర్శన ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్: పర్యావరణ పరిరక్షణకు చవితికి మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించారు. నియంత్రణ మండలి నిర్వాహకులు శ్రీనివాసులు, విజయ్, మహేష్ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని కళారూపాల్లో ప్రదర్శించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడి నీటిలో కరిగిపోకుండా వాతావరణం దెబ్బతింటుందని కళల రూపంలో ప్రదర్శన నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేశారు. జీవకోటి మనుగడకు నీటిలో కరిగే మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పండుగను జరుపుకోవాలన్నారు.

'కట్టమంచి జనార్దన్‌రెడ్డిని అరెస్టు చేయాలి'



పటేల్‌సెంటర్‌లో ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నందికొట్కూరు టౌన్: విద్యార్థిని ప్రీతిబాయి మృతికి కారణమైన కట్టమంచి స్కూల్ యజమాన్యాన్ని, కట్టమంచి జనార్దన్‌రెడ్డిని అరెస్టు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శుల ఆధ్వర్యంలో పట్టణంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. పటేల్‌సెంటర్‌లో జనార్దన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన దాహానికి బలైనా ప్రీతిబాయి కుటుంబానికి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతి పట్ల సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల గుర్తింపు రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు. ప్రీతిబాయికి న్యాయం జరిగేంత వరకు విద్యార్థి సంఘాలు పోరాటం చేస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం కార్యదర్శులు సురేష్, శ్రీనివాసులు, నాగార్జున, నవీన్, నాయకులు మద్దిస్వామి, భానుప్రకాష్, కార్తీక్, అశోక్ పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

పంట మార్పిడితో తెగుళ్ల నివారణ


మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న సరళమ్మ

పగిడ్యాల: మండలంలోని లక్ష్మాపురం గ్రామ సమీపంలో సాగు చేసిన మొక్కజొన్న పంట తెగుళ్ల సోకి ఎండిపోతుండడంతో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త సరళమ్మ సోమవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన పాండు అనే రైతు బోరు కింద 7ఎకరాల్లో రెండు నెలల క్రితం మొక్కజొన్న సాగుచేశారు. పైరు ఏపుగా పెరిగి కంకి దశకు చేరుకున్న సమయంలో మొక్కలు ఎండిపోతుండడంతో సమస్యను వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో శాస్త్రవేత్తలు పంట పొలాన్ని పరిశీలించారు. రైతు సాగు చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంటకు కాండం కుళ్లు, ఎండు తెగుళ్ల బారిన పడడంతో ఎండిపోతున్నట్లు నిర్ధారించారు. ఎండుతెగులు నివారణకు బవిస్టిన్, బోనోవిన్ ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని రైతుకు సూచించారు. తెగుళ్ల బారిన పడిన పంటకు పారిన నీరు ఇతర పొలాలకు పారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండు తెగుళ్ల నివారణకు రైతులు పంట మార్పిడి పద్ధతులను పాటించాలన్నారు. గతంలో మినుము సాగు చేసిన తరువాత మొక్కజొన్న సాగు చేస్తే ఎండు తెగుళ్ల బారిన పడుతాయన్నారు. కొర్ర, వేరుశనగ, నువ్వుల పంటలను సాగు చేసుకోవడం వల్ల ఎండు, వేరుకుళ్లు తెగుళ్ల బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. పొలంలో ఎండిపోయిన మొక్కలను తొలగించాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చంద్రమోహన్‌రెడ్డి, జేడీఏ కార్యాలయ అధికారి ఉమా మహేశ్వర్‌రెడ్డి, ఏడీఏ వీరారెడ్డి, ఏవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో పార్వతి ఉన్నారు.

చవితికి సిద్ధంగా గణనాథులు

కొనుగోళ్లతో కిక్కిరిసిన నందికొట్కూరు పట్టణం


విక్రయానికి గణనాథుల విగ్రహాలు

నందికొట్కూరు టౌన్: వినాయక చవితి ఉత్సవాలకు గణనాథులు సిద్ధమయ్యారు. భక్తులచే పూజలందుకొని వారి కోరికలను తీర్చేందుకు మండపాల వద్ద కొలువు తీరనున్నాడు. ప్రజలు భక్తిని చాటుకునేందుకు మేళతాళాల నడుమ నిమజ్జన యాత్ర సాగించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధమవుతున్నారు. పండుగ మరో రెండు రోజులు ఉండగానే గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు నందికొట్కూరు పట్టణానికి చేరుకుని విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. నందికొట్కూరు పట్టణంలోని కోర్టు సమీపంలో అన్నవరానికి చెందిన కళాకారులు విగ్రహాలను తయారు చేసి సిద్ధం చేశారు. పలు రకాల రంగులు, ప్రతిమలతో దారి వెంట వచ్చి వెళ్లే చూపర్లను కట్టి పడవేస్తున్నాయి. విగ్రహాన్ని బట్టి ధర నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. మిడుతూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల, నందికొట్కూరు మండలాల నుంచి ప్రజలు విగ్రహాలను కొనుగోలు చేయడానికి పట్టణానికి తరలివస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విగ్రహాలను నిమజ్జన సమయంలో నీటిలో కరిగిపోయే విధంగా తయారు చేసినట్లు వారు తెలిపారు.

ఈ ఏడాది రేట్లు తగ్గాయి



వ్యాపారం గతేడాది కంటే ఈ ఏడాది సగానికి సగం పడిపోయింది. శ్రమకు తగ్గ ధర పలకకపోవడంతో విగ్రహాలను అమ్మేస్తున్నాం. పండగకు రెండు రోజుల గడువు మాత్రమే ఉండడంతో వచ్చిన వ్యాపారాన్ని వెనక్కి పంపకుండా విగ్రహాలను ఇచ్చి వేస్తున్నాం. కూలీలకు ఈ ఏడాది డబ్బులు కట్టలేని పరిస్థితి నెలకొంది.

– మహేష్, అన్నవరం, విగ్రహాల తయారుదారు

'బయోమెట్రిక్ అమలు'

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం నుంచి ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం అమలు చేసినట్లు సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసరావు తెలిపారు. విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగి ఉదయం, సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో వేలిముద్రలు వేయాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగులందరూ సక్రమంగా విధులకు హాజరయ్యేందుకు ప్రభుత్వం ఈ విధానం అమలు చేస్తుందన్నారు.

పొలం గట్ల వెంట కొబ్బరి మొక్కలు నాటిన అధికారులు


కొబ్బరి మొక్కలను నాటుతున్న దృశ్యం

పగిడ్యాల: పగిడ్యాలలో రైతుల పొలం గట్ల వెంట ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో కొబ్బరి మొక్కలను సోమవారం నాటారు. ప్రభుత్వం హార్టికల్చర్ కార్యక్రమంలో భాగంగా పొలం గట్ల వెంట కొబ్బరి మొక్కలను పెంచేందుకు ముందుకు రావడంతో కొబ్బరి మొక్కలను నాటామన్నారు. మొక్కలను నాటుకున్న రైతులు వాటిని సంరక్షిస్తే ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరవుతాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 24ఎకరాల్లో కొబ్బరి చెట్లను పెంచేందుకు రైతులు ముందుకు వచ్చారని, ఒక్కొక్క ఎకరాలో 60మొక్కలు నాటుతామని వెలుగు ఏపీఎం అంబమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జయంతి, వెలుగు సీసీలు, రైతులు పాల్గొన్నారు.

'జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి'


రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

నందికొట్కూరు రూరల్: తీవ్ర అనావృష్టి పరిస్థితులు నెలకొనడం వల్ల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాలుకా కార్యదర్శి రఘురామమూర్తి మాట్లాడుతూ మూడేళ్లుగా వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు వర్షం లేక ఎండిపోయి దున్నేసుకుంటున్నారని తెలిపారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేల పరిహారం ఇవ్వాలని, రబీ పంటల సాగుకు వందశాతం సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల, మిడుతూరు మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. వేదవతి, గుండ్రేవుల, సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం ఆర్ఐ బాషాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, మాసుం బాషా, నాగస్వాములు, పుల్లయ్య, ఖాజా మొహిద్దీన్ పాల్గొన్నారు.

దొంగలు అరెస్టు

నందికొట్కూరుటౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో, జూపాడుబంగ్లాలోని ఎన్ఎస్‌పీ క్వాటర్స్‌లో ఇళ్ల తాళాలను పగలగొట్టి దొంగతనాలకు పాల్పడిన నిందితులను నందికొట్కూరు సర్కిల్ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో విలేఖర్ల ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ షేక్షావలి, దావీదు ఇద్దరు కలిసి పలు దొంగతనాలు చేశారని, షేక్షావలిపై స్టేషన్లలో పాత కేసులు ఉన్నాయన్నారు. ఇంటికి తాళం పడితే రాడ్‌తో పగలగొట్టి సొమ్మును ఊడాయించడం వీరి ప్రత్యేకత అన్నారు. మార్చి నెలలో జూపాడుబంగ్లాలో జరిగిన చోరీ, నందికొట్కూరులో జరిగిన దొంగతనాల్లో నిందితులన్నారు. వీరి నుంచి మూడు జతల బంగారు కమ్మలు, నల్లపూసల దండ, ఆరు ఉంగరాలు, వెండి పట్టీలు, వెండి కడియాలు, విలువైన స్మార్ట్‌ఫోన్, రూ.1000 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమారు రూ.1.82 లక్షలను గుర్తించామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో కీలక పాత్ర వహించిన జూపాడుబంగ్లా ఎస్ఐ అశోక్, సిబ్బంది బషీర్, ఆచారి, శివ, గోవిందనాయక్‌లకు సీఐ ప్రోత్సాహక రివార్డును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మిడుతూరు ఎస్ఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఉన్నారు.

కొత్తూరు దేవస్థాన హుండీ ఆదాయం రూ.15.12 లక్షలు

పాణ్యం: కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ హుండీని సోమవారం అధికారులు లెక్కించారు. ఆలయ ఈవో రామకృష్ణ, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రవికిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిపిన హుండీ లెక్కింపులో రూ. 15,12,421 ఆదాయం చేకూరినట్లు తెలిపారు. బంగారు, వెండి ఆభరణాలను లెక్కించాల్సి ఉంది. హుండీ లెక్కింపు కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసేవారిని గెలిపించండి

● స్వార్థపరులకు ఓటమి తప్పదు: రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ

గోస్పాడు: నంద్యాల అభివృద్ధికి పాటు పడుతున్న టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించి, స్వార్థపరుడైన శిల్పా మోహన్‌రెడ్డిని ఓడించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం దీబగుంట్ల గ్రామంలో ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఆమంచి కృష్ణమోహన్, బీసీ జనార్థన్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 13 సంవత్సరాలు అధికారంలో ఉన్న శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాల అభివృద్ధిని మరిచి సొంత వ్యాపారాలు చక్కబెట్టుకున్నారని, ఎమ్మెల్యే పదవి కోసం టీడీపీని వీడీ వైసీపీలోకి చేరారని, ఇలాంటి వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. నంద్యాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు రూ.1500 కోట్లు కేటాయించి నందనవనంగా మారుస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధి జరగడం లేదని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె అన్నారు. 2014 ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం అమలు చేస్తున్నారని నంద్యాల ప్రజలు అభివృద్ధి వైపుగా నడవాలని అన్నారు. శిల్పా మోహన్‌రెడ్డి గెలిస్తే అభివృద్ధి 30 ఏళ్ల వెనక్కు వెళ్తుందని, మళ్లీ ప్రజలను మోసం చేస్తున్నారని, తన స్వార్థ వ్యాపారాలే తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన శిల్పా మోహన్‌రెడ్డి లేదన్నారు. నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయమని తేలడంతో వైసీపీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి సీఎం చంద్రబాబు నాయుడును తీవ్ర పదజాలంతో దూషిస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నంద్యాలలో టీడీపీ జెండా ఎగురుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏరాసు చంద్రశేఖర్‌రెడ్డి, శీలం భాస్కర్‌రెడ్డి, ఇసుకపల్లె ఈశ్వర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అఖిల ప్రియ, మంత్రి సోమిరెడ్డి

టీడీపీ గెలుపు అభివృద్ధికి మలుపు: ఎమ్మెల్యే బుడ్డా

నంద్యాల రూరల్: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపు నంద్యాల అభివృద్ధికి మలుపు అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని కొత్తపల్లె మజరా గ్రామమైన అబాండంతండాలో ఉప ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయన వెంట నారాయణాపురం టీడీపీ నాయకుడు కంచర్ల సురేష్‌రెడ్డి ఉన్నారు. ఈ ప్రచారంలో గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

రాయలసీమవాదాన్ని వినిపిద్దాం: బైరెడ్డి

నంద్యాల రూరల్: ఆంధ్రరాష్ట్రమంతా రాయలసీమ వాదం వినిపించాలంటే నంద్యాల ఉప ఎన్నికలో రాయలసీమ పోరాట సమితి అభ్యర్థిని గెలిపించాలని ఆర్‌పీఎస్ అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కోరారు. సోమవారం ప్రచారం ఆఖరి రోజు కావడంతో ఉదయం 8 గంటలకు మండలంలోని పుసులూరు గ్రామంలో ఆయన ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారంలో ఆయన గ్రామంలోని ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచుతూ టీడీపీ, వైసీపీలు రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచాయన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, ప్రతిపక్షపాత్ర పోషించాల్సిన ప్రతిపక్ష నాయకుడు జగన్ చతికిల పడ్డడంతో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. రెండు పార్టీల నాయకులు నంద్యాల ఉప ఎన్నికలో పోటాపోటీగా ప్రచారం చేసేరేగానీ రాయలసీమ సాగునీటి ప్రాజెక్టు, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ విషయం ఎత్తకపోవడంలోనే వారి వంచన, కోస్తా భజన బయటపడిందన్నారు. ఈ ప్రచారంలో అభ్యర్థి భవనాశి పుల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

ఈ డబ్బుతో సిద్ధేశ్వరం అలుగు పూర్తి చేయవచ్చు

రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి

గడివేముల: నంద్యాల ఉప ఎన్నికలో ప్రధాన పార్టీలు ప్రచారానికి పెడుతున్న ఖర్చుతో రాయలసీమ జీవననాడి అయిన సిద్ధేశ్వరం అలుగు పూర్తి చేయవచ్చని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన నంద్యాలలో ఆయన విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ మౌలిక అంశాలపై ప్రధాన పార్టీలు స్పష్టమైన ప్రకటనలు చేయలేదన్నారు. ఎన్నికలో ఖర్చు పెట్టే డబ్బును చందాలుగా ఇచ్చినా సిద్ధేశ్వరం అలుగు పూర్తి అయ్యేదన్నారు. ఈ సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం వల్ల రాయలసీమలో వ్యవసాయ ఉత్పాదన పెరిగి ప్రత్యేకంగా, రైతులు, రైతుకూలీలు, కౌలు రైతులు లాభం చేకూరలేదన్నారు. దీని వల్ల ఈ ప్రాంతంలో వ్యాపారాలు వృద్ధి చెంది ప్రభుత్వానికి ఆదాయం చేకూరేదన్నారు. రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలో చేసిన తప్పిదాన్ని రాబోయే సాధారణ ఎన్నికల్లో చేయకుండా ఆ నిధులతో రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం: కోట్ల సుజాతమ్మ

గోస్పాడు: రాష్ట్రంలో ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జిల్లెల్ల, గోస్పాడు, యాళ్లూరు గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్, చంద్రబాబు నాయుడు బీజేపీకి తొత్తుగా మారి ప్రత్యేక హోదా సాధించలేకపోతున్నారని, 2019 సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టుతుందని, ఆ వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఓటుకు నోటు కేసులో ఇరుక్కొని నరేంద్ర మోదీ వద్ద మోకరిల్లారని, జగన్ తన కేసులను మాఫీ చేయించుకోవడానికి బీజేపీకి బేషరతుగా మద్దతు తెలిపారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించి టీడీపీకి, వైసీపీకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆళ్ళగడ్డ ఇన్‌చార్జి పుల్లయ్య, పాణ్యం ఇన్‌చార్జి భూపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కోట్ల సుజాతమ్మ

మోహన్ రెడ్డిని గెలిపించండి

శిల్పా కూతురు ఇంటింటి ప్రచారం

నంద్యాల రూరల్: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కుమార్తె శిల్పా ప్రజలను కోరారు. సోమవారం పట్టణంలోని 18వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు శిల్పా మోహన్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. శిల్పా సేవా సమితి, శిల్పా సహకార్ బ్యాంక్, శిల్పా సహకార్ ద్వారా నిత్యావసర వస్తువులను అందిస్తున్నారని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వివిధ సేవా కార్యక్రమాలు శిల్పా మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు, నంద్యాల అభివృద్ధికి కృషి చేసేందుకు శిల్పా మోహన్‌రెడ్డికి ఓట్లు వేసి భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా కుటుంబ సభ్యులు

'అభివృద్ధిని కోరుకునేవారంతా టీడీపీని గెలిపించాలి'

నంద్యాల: అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) అధ్యక్షుడు సతీష్‌వేమన అన్నారు. సోమవారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, అభిరుచి సేవా సమితి వ్యవస్థాపకుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో టీడీపీకి మద్దతుగా పలువురు ప్రముఖులను తానా అధ్యక్షుడు సతీష్‌వేమన కలిశారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని కలిసి ఎన్నికలో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. ఇందుకు తమవంతుగా అమెరికాలో ఉన్న తెలుగు వారి కుటుంబ సభ్యులు నంద్యాల నియోజకవర్గంలో ఉన్నారని, వీరి సహకారం కూడా అందే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా టీడీపీ ప్రభుత్వం

కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా

నంద్యాల: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు టీడీపీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అనంతపురం జిల్లా కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా అన్నారు. సోమవారం ఉప ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా సలీంనగర్ ప్రాంతంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని అన్నారు. టీడీపీతోనే మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యం లభించిందన్నారు. ఉప ఎన్నికలో నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సలాముల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలని వినతి

మద్దికెర: తమ కాలనీలో నీటి సమస్య పరిష్కరించాలని ఎం.అగ్రహారం గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు కోరారు. ఎంపీడీవో సుధాకర్‌రాజుకు సోమవారంవినతిపత్రం అందజేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ పంచాయతీ వారు అన్ని కాలనీలకు నీరు వదలడం వల్ల తమకు నీటి సరఫరా ఏర్పడిందని తెలిపారు. అంతేకాక మా కాలనీకి నీరు సరఫరా అయ్యే సమయంలో కొంతమంది మోటర్లను అమర్చుకోవడం వల్ల తమకు నీరు రావడం లేదని ఆరోపించారు. ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి

● రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి ● విద్యార్థి సంఘాల డిమాండ్ ● బంద్ ప్రశాంతం



పత్తికొండలో మాట్లాడుతున్న విద్యార్థి నాయకులు



దేవనకొండలో..

పత్తికొండటౌన్: కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. స్కూల్ యజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జిల్లా సమితి పిలుపులో భాగంగా పత్తికొండలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేపట్టారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, నాయకులు హనుమేష్, సురేంద్ర మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యకు యాజమాన్యమే కారణమని ఆరోపించారు. విద్యార్థి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి కరస్పాండెంట్ రామలింగారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఖాజాహుసేన్, రాజశేఖర్, రంగస్వామి, సిద్ధలింగప్ప, ఉపేంద్ర, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్యలపై ప్రభుత్వం విచారణ జరిపించి మృతి చెందిన విద్యార్థి కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్దన్, మండల నాయకుడు మధు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని పి.కోటకొండ, తెర్నేకల్లు గ్రామాలతో పాటు మండల కేంద్రమైన దేవనకొండ గ్రామాల్లో సోమవారం బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ర్యాలీగా వచ్చి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. కట్టమంచి రామలింగారెడ్డి యజమాన్య దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చైనా వస్తువులను బహిష్కరించాలి: ఎస్ఎఫ్‌డీ



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

పత్తికొండటౌన్: చైనా వస్తువులను బహిష్కరించాలని ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ కరణం నరేష్ పిలుపునిచ్చారు. పట్టణంలో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో చైనా డ్రాగన్ దిష్టిబొమ్మను వీధుల గుండా ఊరేగించి నాలుగు స్తంభాల కూడలిలో దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ భారత భూభాగాలను చైనా తమ భూభాగాలుగా ప్రకటిస్తుండడం దారుణమన్నారు. ఐక్యరాజ్యసమితి భారతదేశ సభ్యత్వాన్ని పొందేందుకు ప్రయత్నిస్తుంటే చైనా వ్యతిరేకిస్తుందని వారు ఆరోపించారు. మన దేశ భద్రతకు వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ మీదుగా ఎకనామిక్ క్యారిడార్ నిర్మాణం చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రంగాగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బ్రహ్మయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మణరావు, నాయకులు రామాంజనేయులు, ఏబీవీపీ నాయకులు సోమన్న, బాబ్జీగౌడ్, గోవింద్, రవి, ఆర్ఎస్ఎస్ నాయకులు నరసింహ, నాగేష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మద్దికెరలో..

చైనా వస్తువులు వాడకూడదంటూ బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఐకమత్యం ముందకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నాగాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



నాగుల పుట్ట అలంకరణ

మద్దికెర: మండల కేంద్రంలోని శివారులో వెలసిన నాగాంజనేయస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నాగాంజనేయస్వామితో పాటు శ్రావణమాసం ఆఖరి సోమవారం కావడంతో నాగులపుట్టను అలంకరించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం నాగాంజనేయస్వామి చిత్రపటాన్ని వీధుల గుండా ఊరేగించారు.

కిక్కిరిసిన ఆలయాలు

దేవనకొండ: మండలంలోని దేవనకొండ, తెర్నేకల్లు, కుంకనూరు, పి.కోటకొండ, గుండ్లకొండ, పాలకుర్తి, నెల్లిబండ తదితర గ్రామాల్లో నాగుల చవితి అమావాస్య పూర్తైన సందర్భంగా సోమవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

'కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్'

పత్తికొండ: లోక్‌అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం సులభతరం అవుతుందని మేజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ అన్నారు. సెప్టెంబరు 9న జరిగే మెగా లోక్‌అదాలత్‌కు సంబంధించి ఆయన సోమవారం పత్తికొండ బార్ కౌన్సిల్ కార్యాలయంలో న్యాయవాదులు, పోలీసులతో మాట్లాడారు. దీర్ఘకాలింగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఆస్తి తగాదాలు, భార్యభర్తలకు సంబంధించిన కేసుల, అన్నదమ్ముళ్ల వివాదాలు భూ తగాదాలు వంటివి పరిష్కారం కావడానికికృషి చేయాలని కోరారు. న్యాయవాదులు తమ క్లైంట్స్‌తో మాట్లాడి రాజీ మార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకునేలా సూచించాలని, పోలీసులు మాత్రం వివాదాలకు సంబంధించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీమార్గాన్ని సూచించాలని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు: ఎస్ఐ

తుగ్గలి: వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలని, అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ కేశవ్‌యాదవ్ హెచ్చరించారు. విగ్రహ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ నియమ నిబంధనల సూచనల పత్రాలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల దగ్గర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానితులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలను, వాహనాలను మండపం చుట్టుపక్కల నిలపకూడదని సూచించారు.

నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

● సీపీఐ, ఏపీ రైతు సంఘం డిమాండ్ ● పత్తికొండ, తుగ్గలి తహసీల్దార్లకు వినతిపత్రాలు



పత్తికొండలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు



తుగ్గలిలో..

పత్తికొండటౌన్: నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుదాసు, మండల కార్యదర్శి కారన్న, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్ కోరారు. తహసీల్దార్ పుల్లయ్యకు సోమవారం వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా వరుసగా కరువుఛాయలు నెలకొని రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు, సాగుకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు, పశుగ్రాసం అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు నర్సారావు, రామచంద్ర, రంగన్న, శివలింగడు, నాగరాజు, బొజ్జప్ప, వెంకటేశ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి నబీరసూల్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తహసీల్దార్ గోపాల్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్, సీపీఐ నాయకులు మల్లన్న, రామిరెడ్డి, మాబు తదితరులు పాల్గొన్నారు.

మద్దికెరలో ..

మద్దికెరను కరువు మండలంగా ప్రకటించాలంటూ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు మద్దికెరలో సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి నబీరసూల్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.20వేలు పంటనష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నెట్టికంఠయ్య, బసప్ప, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

సప్త భజనలు ప్రారంభం

పత్తికొండటౌన్: వరుణదేవుడి కరుణ కోసం పుచ్చకాయలమాడ గ్రామంలో సోమవారం గ్రామస్థులు సప్త భజనలు నిర్వహించారు. వర్షం కోసం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సప్తభజనలను ప్రారంభించారు. ఈ సప్తభజనలను ఏడు రోజుల పాటు శివాలయంలో నిరాటకంగా శివనామస్మరణతో భజనలు చేస్తూ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. సప్త భజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో సర్పంచ్‌కు గాయాలు

మద్దికెర: మండలంలోని ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన సర్పంచ్ గంపలవెంకటేశ్వర్లుకు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. సోమవారం పని నిమిత్తం ద్విచక్రవాహనంలో మద్దికెర నుంచి పత్తికొండకు వెళ్తుండగా మార్గమధ్యలో కుక్క అడ్డురావడంతో కింద పడ్డాడు. చికిత్స నిమిత్తం గుంతకల్లు ఆస్పత్రికి తీసుకెళ్లారు.

దోమలపై దండయాత్ర

మద్దికెర: మండల కేంద్రంలో గ్రామసచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో దోమలపై దండయాత్ర కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సర్పంచ్ సుధాకర్, గ్రామ కార్యదర్శి నాగభూషణం ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని వీధుల్లో కాలువల్లో దోమలు నిలువ ఉండకుండా దోమల మందు చల్లించారు. వారు మాట్లాడుతూ నీటిని రోడ్లపై పోయవద్దని కోరారు. కార్యక్రమంలో మేస్త్రి కిష్టన్న, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలని వినతి

మద్దికెర: తమ కాలనీలో నీటి సమస్య పరిష్కరించాలని ఎం.అగ్రహారం గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు కోరారు. ఎంపీడీవో సుధాకర్‌రాజుకు సోమవారంవినతిపత్రం అందజేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ పంచాయతీ వారు అన్ని కాలనీలకు నీరు వదలడం వల్ల తమకు నీటి సరఫరా ఏర్పడిందని తెలిపారు. అంతేకాక మా కాలనీకి నీరు సరఫరా అయ్యే సమయంలో కొంతమంది మోటర్లను అమర్చుకోవడం వల్ల తమకు నీరు రావడం లేదని ఆరోపించారు. ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి

● రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి ● విద్యార్థి సంఘాల డిమాండ్ ● బంద్ ప్రశాంతం



పత్తికొండలో మాట్లాడుతున్న విద్యార్థి నాయకులు



దేవనకొండలో..

పత్తికొండటౌన్: కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. స్కూల్ యజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జిల్లా సమితి పిలుపులో భాగంగా పత్తికొండలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేపట్టారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, నాయకులు హనుమేష్, సురేంద్ర మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యకు యాజమాన్యమే కారణమని ఆరోపించారు. విద్యార్థి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి కరస్పాండెంట్ రామలింగారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఖాజాహుసేన్, రాజశేఖర్, రంగస్వామి, సిద్ధలింగప్ప, ఉపేంద్ర, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్యలపై ప్రభుత్వం విచారణ జరిపించి మృతి చెందిన విద్యార్థి కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్దన్, మండల నాయకుడు మధు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని పి.కోటకొండ, తెర్నేకల్లు గ్రామాలతో పాటు మండల కేంద్రమైన దేవనకొండ గ్రామాల్లో సోమవారం బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ర్యాలీగా వచ్చి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. కట్టమంచి రామలింగారెడ్డి యజమాన్య దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చైనా వస్తువులను బహిష్కరించాలి: ఎస్ఎఫ్‌డీ



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

పత్తికొండటౌన్: చైనా వస్తువులను బహిష్కరించాలని ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ కరణం నరేష్ పిలుపునిచ్చారు. పట్టణంలో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో చైనా డ్రాగన్ దిష్టిబొమ్మను వీధుల గుండా ఊరేగించి నాలుగు స్తంభాల కూడలిలో దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ భారత భూభాగాలను చైనా తమ భూభాగాలుగా ప్రకటిస్తుండడం దారణమన్నారు. ఐక్యరాజ్యసమితి భారతదేశ సభ్యత్వాన్ని పొందేందుకు ప్రయత్నిస్తుంటే చైనా వ్యతిరేకిస్తుందని వారు ఆరోపించారు. మన దేశ భద్రతకు వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ మీదుగా ఎకనామిక్ క్యారిడార్ నిర్మాణం చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రంగాగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బ్రహ్మయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మణరావు, నాయకులు రామాంజనేయులు, ఏబీవీపీ నాయకులు సోమన్న, బాబ్జీగౌడ్, గోవింద్, రవి, ఆర్ఎస్ఎస్ నాయకులు నరసింహ, నాగేష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మద్దికెరలో..

చైనా వస్తువులు వాడకూడదంటూ బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఐకమత్యం ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నాగాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



నాగుల పుట్ట అలంకరణ

మద్దికెర: మండల కేంద్రంలోని శివారులో వెలసిన నాగాంజనేయస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నాగాంజనేయస్వామితో పాటు శ్రావణమాసం ఆఖరి సోమవారం కావడంతో నాగులపుట్టను అలంకరించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం నాగాంజనేయస్వామి చిత్రపటాన్ని వీధుల గుండా ఊరేగించారు.

కిక్కిరిసిన ఆలయాలు

దేవనకొండ: మండలంలోని దేవనకొండ, తెర్నేకల్లు, కుంకనూరు, పి.కోటకొండ, గుండ్లకొండ, పాలకుర్తి, నెల్లిబండ తదితర గ్రామాల్లో నాగుల చవితి అమావాస్య పూర్తైన సందర్భంగా సోమవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

‘కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్’

పత్తికొండ: లోక్‌అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం సులభతరం అవుతుందని మేజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ అన్నారు. సెప్టెంబరు 9న జరిగే మెగా లోక్‌అదాలత్‌కు సంబంధించి ఆయన సోమవారం పత్తికొండ బార్ కౌన్సిల్ కార్యాలయంలో న్యాయవాదులు, పోలీసులతో మాట్లాడారు. దీర్ఘకాలింగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఆస్తి తగాదాలు, భార్యభర్తలకు సంబంధించిన కేసుల, అన్నదమ్ముళ్ల వివాదాలు భూ తగాదాలు వంటివి పరిష్కారం కావడానికికృషి చేయాలని కోరారు. న్యాయవాదులు తమ క్లైంట్స్‌తో మాట్లాడి రాజీ మార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకునేలా సూచించాలని, పోలీసులు మాత్రం వివాదాలకు సంబంధించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీమార్గాన్ని సూచించాలని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు: ఎస్ఐ

తుగ్గలి: వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలని, అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ కేశవ్‌యాదవ్ హెచ్చరించారు. విగ్రహ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ నియమ నిబంధనల సూచనల పత్రాలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల దగ్గర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానితులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలను, వాహనాలను మండపం చుట్టుపక్కల నిలపకూడదని సూచించారు.

నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

● సీపీఐ, ఏపీ రైతు సంఘం డిమాండ్ ● పత్తికొండ, తుగ్గలి తహసీల్దార్లకు వినతిపత్రాలు



పత్తికొండలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు



తుగ్గలిలో..

పత్తికొండటౌన్: నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుదాసు, మండల కార్యదర్శి కారన్న, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్ కోరారు. తహసీల్దార్ పుల్లయ్యకు సోమవారం వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా వరుసగా కరువుఛాయలు నెలకొని రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు, సాగుకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు, పశుగ్రాసం అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు నర్సారావు, రామచంద్ర, రంగన్న, శివలింగడు, నాగరాజు, బొజ్జప్ప, వెంకటేశ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి నబీరసూల్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తహసీల్దార్ గోపాల్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్, సీపీఐ నాయకులు మల్లన్న, రామిరెడ్డి, మాబు తదితరులు పాల్గొన్నారు.

మద్దికెరలో ..

మద్దికెరను కరువు మండలంగా ప్రకటించాలంటూ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు మద్దికెరలో సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి నబీరసూల్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.20వేలు పంటనష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నెట్టికంఠయ్య, బసప్ప, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

సప్త భజనలు ప్రారంభం

పత్తికొండటౌన్: వరుణదేవుడి కరుణ కోసం పుచ్చకాయలమాడ గ్రామంలో సోమవారం గ్రామస్థులు సప్త భజనలు నిర్వహించారు. వర్షం కోసం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సప్తభజనలను ప్రారంభించారు. ఈ సప్తభజనలను ఏడు రోజుల పాటు శివాలయంలో నిరాటకంగా శివనామస్మరణతో భజనలు చేస్తూ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. సప్త భజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో సర్పంచ్‌కు గాయాలు

మద్దికెర: మండలంలోని ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన సర్పంచ్ గంపలవెంకటేశ్వర్లుకు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. సోమవారం పని నిమిత్తం ద్విచక్రవాహనంలో మద్దికెర నుంచి పత్తికొండకు వెళ్తుండగా మార్గమధ్యలో కుక్క అడ్డురావడంతో కింద పడ్డాడు. చికిత్స నిమిత్తం గుంతకల్లు ఆస్పత్రికి తీసుకెళ్లారు.

దోమలపై దండయాత్ర

మద్దికెర: మండల కేంద్రంలో గ్రామసచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో దోమలపై దండయాత్ర కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సర్పంచ్ సుధాకర్, గ్రామ కార్యదర్శి నాగభూషణం ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని వీధుల్లో కాలువల్లో దోమలు నిలువ ఉండకుండా దోమల మందు చల్లించారు. వారు మాట్లాడుతూ నీటిని రోడ్లపై పోయవద్దని కోరారు. కార్యక్రమంలో మేస్త్రి కిష్టన్న, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూలచింతలో అమవాస్య పూజలు

నందవరం: పూలచింత గ్రామంలోని బండెగురు స్వామి ఆలయంలో సోమవారం అమవాస్య పూజలు ఉప పీఠాధిపతి బండెగురు స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయమే స్వామి వారికి రుద్రాభిషే కంతో పాటు ఆకుపూజ లాంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'మద్యం తాగి వాహనాలు నడపొద్దు'

ఎమ్మిగనూరు టౌన్: మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ గుణశేఖర్ పేర్కొన్నారు. సోమవారం శివ సర్కిల్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్నశ్రీనివాస్ అనే చోదకున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

నందవరంలో కళాశాల ఏర్పాటయ్యేనా..?

నందవరంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఏడాదిగా విద్యార్థులు, నాయకులు ఆందోళన చేస్తున్నారు. నిరాహార దీక్ష కూడా చేశారు. అయితే కళాశాల ఏర్పాటయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చి దీక్ష విరమింపచేశారు. కానీ నేటికీ కళాశాల ఏర్పాటు కాలేదు.. దీంతో విద్యార్థులకు నిరాశ తప్పలేదు.



నిరహార దీక్ష చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



విరమింప చేస్తున్న ఎమ్మెల్యే (ఫైల్)

నందవరం: మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కావాలన్న స్థానికుల డిమాండ్ నేటికీ కలగానే మారింది. ప్రభుత్వాలు మారినా, ప్రజా ప్రతినిదులు, మంత్రులు ఎందరు వచ్చినా మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామన్న హామీ అమలుకు నోచుకోవటం లేదు.

- **జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని..**
- **ఏడాదిగా విద్యార్థి సంఘాల ఆందోళన సంతకాల సేకరణ**
- **హామీ ఇచ్చి మరిచిన ప్రజా ప్రతినిధులు**

హామీలు నీటి మూటలేనా..?

నందవరం మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రజా ప్రతనిధులు ఇచ్చిన హామీ నీటిమూటగానే మిగిలిపోయాయి. రెండేళ్ల క్రితం నాగలదిన్నెను దత్తత తీసుకున్న ఎంపీ బుట్టారేణుక నాగలదిన్నె గ్రామంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఏడాదిన్నర గడిచిపోయింది. అయితే ఏడాది క్రితం ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపామని, నిధులు కూడా త్వరలో వస్తాయని బహిరంగ సభలో పేర్కొన్నారు. అయితే ఇంకా ఏర్పాటు కాలేదు. విద్యా సంత్సరం ప్రారంభం కాకముందే ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వీజేంద్ర ఆధ్వర్యంలో అందోళన చేపట్టడమే కాకుండా నిరాహార దీక్షలు సైతం చేపట్టారు. నిరాహార దీక్షలో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చి వెంటనే కళాశాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని దీక్షను విరమింప చేశారు.

మళ్లీ మొదలైన ఉద్యమం

విద్యార్థి సంఘాలు మళ్లీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోనిగ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంతకాల సేకరణతో పాలకులను, అధికారులను కదిలించాలని ఊరురా కలియదిరిగారు. అయినా కళాశాల ఏర్పాటుపై ఇంతవరకు స్పందన లేకపోవటంతో అది కలగానే మిగిలిపోతుందా అని స్థానికులు నిరాశ చెందుతున్నారు.

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో నందవరం మండలమే గాక నాగలదిన్నె చుట్టూ పక్కల గ్రామాల విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య అభ్యసించాలంటే 20 కిలోమీటర్లు ప్రయాణించి కళాశాలకు వెళ్లాల్సిందే. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళ్లాలంటే విద్యార్థినులకు ఇబ్బందిగా ఉంటోంది. గురుజాల, పెద్దకొత్తిలి, చిన్నకొత్తిలి, కనకవీడు , తదితర గ్రామాల నుంచి రావాలంటే దాదాపు 12 నుంచి 20 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయాల్సిందే. ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి నందవరంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు.

కళాశాల ఏర్పాటులో పాలకులు విఫలం



నందవరంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమయ్యారు. ఎన్నిసారుక్లొ ఆందోళనలు, దీక్షలు చేసినా కంటి తడుపు మాటలు చెప్పి దాట వేస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి కళాశాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.
- వీజేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు

ఆదర్శం..మట్టి వినాయకుడు


మట్టి వినాయకుడు

ఎమ్మిగనూరు టౌన్: పర్యావరణాన్ని కాపాడేందుకు యువకులు ఆదర్శంగా ఉండాలనే లక్ష్యంతో ఏకంగా రూ. 45వేలతో కోలకత్తా కళాకారులచే మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠ చేసేందుకు సిద్ధమయ్యారు. లక్ష్మీపేటలో ఈ ఏడాది మట్టితో తయారు చేయించిన విగ్రహాన్ని ప్రతిష్ఠ చేస్తున్నామన్నారు. నిర్వాహకులు భరత్ సాగర్, రంగనాథ్, హర్షద్, శ్రీకాంత్, ఆంజి, గిరిబాబు, ప్రకాష్, వీరేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు తయారు చేయించామని తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతం

ఎమ్మిగనూరు: ప్రైవేట్ పాఠశాలల యజమాన్య సంఘం నాయకులపై విద్యార్థి సంఘాల నాయకులు దాడిని నిరసిస్తూ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతమైంది. సంఘం నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం గౌరవ అధ్యక్షుడు మహనందయ్య, అధ్యక్ష, కార్యదర్శులు ఉరుకుంద, భాస్కర్ శర్మలు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించేందుకు వెళ్లిన పుల్లయ్య, శ్రీనివాసరెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. యజమాన్యం తప్పు చేసి ఉంటే చట్టాన్ని ఆశ్రయించాలే గానీ భౌతికదాడులు చేయడం సరైంది కాదన్నారు. సుధాకర్ రావు, రాజేశ్వరయ్య, గుల్లప్ప, మహాదేవప్ప పాల్గొన్నారు.

గోనెగండ్లలో వైన్‌షాపు సీజ్.. ఉప సర్పంచ్ వాగ్వాదం


ఎక్సైజ్ సీఐతో వాగ్వావాదానికి దిగిన ఉప సర్పంచ్

గోనెగండ్ల: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన తులసి వైన్‌షాపును సోమవారం జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు పత్తికొండ సీఐ శేఖర్ సీజ్ చేశారు. సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ అనుమతి పొందిన షాపును ఎలా సీజ్ చేస్తారంటూ ఉప సర్పంచ్ రవికుమార్ నాయుడు, మరికొందరు ఎక్సైజ్ సీఐ, సిబ్బందితో వాగ్వావాదానికి దిగారు. దీనిపై కోర్టులో పోరాటం చేస్తామన్నారు. యజమాని, సిబ్బంది లేని సమయంలో సీజ్ చేయకూడదన్నారు. అయితే ఇక్కడి మద్యం షాపును సీజ్ చేయాలని ప్రజలు ఆందోళన, రస్తారోకో చేసిన విషయం తెలిసిందే.

కరువు మండలంగా ప్రకటించాలి: సీపీఐ

నందవరం / గోనెగండ్ల: నందవరంను కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ మండల కార్యదర్శి పంపన్నగౌడు డిమాండ్ చేశారు. సోమవారం నందవరంలో సీపీఐ ఆధ్వర్యంలో కరువు మండలంగా ప్రకటించాలంటూ ధర్నా చేపట్టారు. అధికారులు పొలాలను పరిశీలించి నందవరంను కరువు మండలంగా ప్రకటించే విధంగా చూడాలని కోరారు. అనంతరం తహసీల్దార్ ఈరన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. చంద్రగౌడు, జలాల్, జగదీష్, విజయ్‌కుమార్, ప్రభాకర్, రాముడు పాల్గొన్నారు.

గోనెగండ్లలో..

గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మిగనూరు-కర్నూలు రహదారిలో రాస్తారోకో నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి వీవీ మద్దిలేటి నాయుడు, జంగం శంకరయ్య పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వరస్వామి పల్లకోత్సవం


పల్లకోత్సవం నిర్వహిస్తున్న గ్రామస్థులు


ఆలంకరణలో బసవేశ్వర స్వామి

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని కొటేకల్లులో బసవేశ్వరస్వామి పల్లకో త్సవాన్ని గ్రామస్థులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పూజారి మల్లయ్య, ఈరన్నల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం నుండే జలాభిషేకం, పుష్పార్చన, మహాగణరాధన, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి పల్లకోత్సవాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'విద్యార్థి మృతిపై సీఐడీ విచారణ జరిపించాలి'


ఎమ్మిగనూరులో ఆందోళన చేస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు టౌన్: కట్టమంచి పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న ప్రీతి బాయి మృతిపై సీఐడీచే విచారణ జరిపించాలని ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఆర్‌పీఎస్ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఆర్‌వీపీఎస్ విద్యార్థి నాయకులు వీరేష్ యాదవ్, ఉసేని, నరసన్న, మహేంద్రబాబు, నల్లారెడ్డి, ఖాజ, లక్ష్మన్న, వీరేంద్ర డిమాం డ్ చేశారు. సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు.

గోనెగండ్లలో: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తరగతులను బహిష్కరించి ఆరగంట ధర్నా నిర్వహించారు. నాయకుడు ఆశోక్‌నాయుడు, నరేంద్రగౌడు ఫయాజ్, సతీష్, వీరన్న, రామకృష్ణ, షఫి, నందికుమార్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో మోస్తరు వర్షం


ఎమ్మిగనూరులో కురుస్తున్న వర్షం

ఎమ్మిగనూరు: పట్టణంతో పాటు గ్రామాల్లో సోమవారం మోస్తరు వర్షం కురిసింది. కొన్ని రోజులుగా అడపాదడపా చిన్న పాటి వర్షాలు కురుస్తున్నప్పటికీ రైతులు సాగు చేసిన పంటలకు ఆ వర్షం ఏ మాత్రం సరిపోవడం లేదు. అంతేగాక పగలంతా ఎండ తీవ్రత ఉంటంతో పైరు వాడుముఖం పట్టింది. సోమవారం సాయంత్రం కురిసిన వర్షంతో పంటలకు ఉపశమనం లభించినట్లైంది. వర్షాలు వారంపాటు కురిస్తే వంకలు, వాగులు, చెరువులు నండే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.

'గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత'


గోనెగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ఈవోఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు

గోనెగండ్ల: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత అందరి బాధ్యత అని ఈవోపీఆర్డీ సందీప్, సతీష్, జిల్లా రీసోర్స్ పర్సన్ జేమ్స్, రవిచంద్ర పేర్కొన్నారు. సోమవారం గోనెగండ్లలో ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందవరం, గోనెగండ్ల మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్డీ, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. చెత్త నుంచి సంపద తయారీపై ఈనెల 21నుంచి 26 వరకునాలుగు మండలాల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోనెగండ్లలో డంపింగ్‌యార్డును పరిశీలించారు. అంతకముందు అధికారుల ఆధ్వర్యంలో గ్రామంలోని వీదుల్లో ర్యాలీ నిర్వహించారు.

పూలచింతలో అమవాస్య పూజలు

నందవరం: పూలచింత గ్రామంలోని బండెగురు స్వామి ఆలయంలో సోమవారం అమవాస్య పూజలు ఉప పీఠాధిపతి బండెగురు స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయమే స్వామి వారికి రుద్రాభిషే కంతో పాటు ఆకుపూజ లాంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'మద్యం తాగి వాహనాలు నడపొద్దు'

ఎమ్మిగనూరు టౌన్: మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ గుణశేఖర్ పేర్కొన్నారు. సోమవారం శివ సర్కిల్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్నశ్రీనివాస్ అనే చోదకున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

నందవరంలో కళాశాల ఏర్పాటయ్యేనా..?

నందవరంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఏడాదిగా విద్యార్థులు, నాయకులు ఆందోళన చేస్తున్నారు. నిరాహార దీక్ష కూడా చేశారు. అయితే కళాశాల ఏర్పాటయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చి దీక్ష విరమింపచేశారు. కానీ నేటికీ కళాశాల ఏర్పాటు కాలేదు.. దీంతో విద్యార్థులకు నిరాశ తప్పలేదు.



నిరహార దీక్ష చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



విరమింప చేస్తున్న ఎమ్మెల్యే (ఫైల్)

నందవరం: మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కావాలన్న స్థానికుల డిమాండ్ నేటికీ కలగానే మారింది. ప్రభుత్వాలు మారినా, ప్రజా ప్రతినిదులు, మంత్రులు ఎందరు వచ్చినా మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామన్న హామీ అమలుకు నోచుకోవటం లేదు.

- జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని..
- ఏడాదిగా విద్యార్థి సంఘాల ఆందోళన సంతకాల సేకరణ
- హామీ ఇచ్చి మరిచిన ప్రజా ప్రతినిధులు

హామీలు నీటి మూటలేనా..?

నందవరం మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రజా ప్రతనిధులు ఇచ్చిన హామీ నీటిమూటగానే మిగిలిపోయాయి. రెండేళ్ల క్రితం నాగలదిన్నెను దత్తత తీసుకున్న ఎంపీ బుట్టారేణుక నాగలదిన్నె గ్రామంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఏడాదిన్నర గడిచిపోయింది. అయితే ఏడాది క్రితం ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపామని, నిధులు కూడా త్వరలో వస్తాయని బహిరంగ సభలో పేర్కొన్నారు. అయితే ఇంకా ఏర్పాటు కాలేదు. విద్యా సంత్సరం ప్రారంభం కాకముందే ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వీజేంద్ర ఆధ్వర్యంలో అందోళన చేపట్టడమే కాకుండా నిరాహార దీక్షలు సైతం చేపట్టారు. నిరాహార దీక్షలో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చి వెంటనే కళాశాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని దీక్షను విరమింప చేశారు.

మళ్లీ మొదలైన ఉద్యమం

విద్యార్థి సంఘాలు మళ్లీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోనిగ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంతకాల సేకరణతో పాలకులను, అధికారులను కదిలించాలని ఊరురా కలియదిరిగారు. అయినా కళాశాల ఏర్పాటుపై ఇంతవరకు స్పందన లేకపోవటంతో అది కలగానే మిగిలిపోతుందా అని స్థానికులు నిరాశ చెందుతున్నారు.

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో నందవరం మండలమే గాక నాగలదిన్నె చుట్టూ పక్కల గ్రామాల విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య అభ్యసించాలంటే 20 కిలోమీటర్లు ప్రయాణించి కళాశాలకు వెళ్లాల్సిందే. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళ్లాలంటే విద్యార్థినులకు ఇబ్బందిగా ఉంటోంది. గురుజాల, పెద్దకొత్తిలి, చిన్నకొత్తిలి, కనకవీడు , తదితర గ్రామాల నుంచి రావాలంటే దాదాపు 12 నుంచి 20 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయాల్సిందే. ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి నందవరంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు.

కళాశాల ఏర్పాటులో పాలకులు విఫలం



నందవరంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమయ్యారు. ఎన్నిసారుక్లా ఆందోళనలు, దీక్షలు చేసినా కంటి తడుపు మాటలు చెప్పి దాట వేస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి కళాశాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.
- వీజేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు

ఆదర్శం..మట్టి వినాయకుడు


మట్టి వినాయకుడు

ఎమ్మిగనూరు టౌన్: పర్యావరణాన్ని కాపాడేందుకు యువకులు ఆదర్శంగా ఉండాలనే లక్ష్యంతో ఏకంగా రూ. 45వేలతో కోలకత్తా కళాకారులచే మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠ చేసేందుకు సిద్ధమయ్యారు. లక్ష్మీపేటలో ఈ ఏడాది మట్టితో తయారు చేయించిన విగ్రహాన్ని ప్రతిష్ఠ చేస్తున్నామన్నారు. నిర్వాహకులు భరత్ సాగర్, రంగనాథ్, హర్షద్, శ్రీకాంత్, ఆంజి, గిరిబాబు, ప్రకాష్, వీరేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు తయారు చేయించామని తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతం

ఎమ్మిగనూరు: ప్రైవేట్ పాఠశాలల యజమాన్య సంఘం నాయకులపై విద్యార్థి సంఘాల నాయకులు దాడిని నిరసిస్తూ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతమైంది. సంఘం నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం గౌరవ అధ్యక్షుడు మహనందయ్య, అధ్యక్ష, కార్యదర్శులు ఉరుకుంద, భాస్కర్ శర్మలు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించేందుకు వెళ్లిన పుల్లయ్య, శ్రీనివాసరెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. యజమాన్యం తప్పు చేసి ఉంటే చట్టాన్ని ఆశ్రయించాలే గానీ భౌతికదాడులు చేయడం సరైంది కాదన్నారు. సుధాకర్ రావు, రాజేశ్వరయ్య, గుల్లప్ప, మహాదేవప్ప పాల్గొన్నారు.

గోనెగండ్లలో వైన్‌షాపు సీజ్.. ఉప సర్పంచ్ వాగ్వాదం


ఎక్సైజ్ సీఐతో వాగ్వావాదానికి దిగిన ఉప సర్పంచ్

గోనెగండ్ల: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన తులసి వైన్‌షాపును సోమవారం జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు పత్తికొండ సీఐ శేఖర్ సీజ్ చేశారు. సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ అనుమతి పొందిన షాపును ఎలా సీజ్ చేస్తారంటూ ఉప సర్పంచ్ రవికుమార్ నాయుడు, మరికొందరు ఎక్సైజ్ సీఐ, సిబ్బందితో వాగ్వావాదానికి దిగారు. దీనిపై కోర్టులో పోరాటం చేస్తామన్నారు. యజమాని, సిబ్బంది లేని సమయంలో సీజ్ చేయకూడదన్నారు. అయితే ఇక్కడి మద్యం షాపును సీజ్ చేయాలని ప్రజలు ఆందోళన, రస్తారోకో చేసిన విషయం తెలిసిందే.

కరువు మండలంగా ప్రకటించాలి: సీపీఐ

నందవరం / గోనెగండ్ల: నందవరంను కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ మండల కార్యదర్శి పంపన్నగౌడు డిమాండ్ చేశారు. సోమవారం నందవరంలో సీపీఐ ఆధ్వర్యంలో కరువు మండలంగా ప్రకటించాలంటూ ధర్నా చేపట్టారు. అధికారులు పొలాలను పరిశీలించి నందవరంను కరువు మండలంగా ప్రకటించే విధంగా చూడాలని కోరారు. అనంతరం తహసీల్దార్ ఈరన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. చంద్రగౌడు, జలాల్, జగదీష్, విజయ్‌కుమార్, ప్రభాకర్, రాముడు పాల్గొన్నారు.

గోనెగండ్లలో..

గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మిగనూరు-కర్నూలు రహదారిలో రాస్తారోకో నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి వీవీ మద్దిలేటి నాయుడు, జంగం శంకరయ్య పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వరస్వామి పల్లకోత్సవం


పల్లకోత్సవం నిర్వహిస్తున్న గ్రామస్థులు


ఆలంకరణలో బసవేశ్వర స్వామి

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని కొటేకల్లులో బసవేశ్వరస్వామి పల్లకో త్సవాన్ని గ్రామస్థులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పూజారి మల్లయ్య, ఈరన్నల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం నుండే జలాభిషేకం, పుష్పార్చన, మహాగణరాధన, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి పల్లకోత్సవాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'విద్యార్థి మృతిపై సీఐడీ విచారణ జరిపించాలి'


ఎమ్మిగనూరులో ఆందోళన చేస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు టౌన్: కట్టమంచి పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న ప్రీతి బాయి మృతిపై సీఐడీచే విచారణ జరిపించాలని ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఆర్‌పీఎస్ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఆర్‌వీపీఎస్ విద్యార్థి నాయకులు వీరేష్ యాదవ్, ఉసేని, నరసన్న, మహేంద్రబాబు, నల్లారెడ్డి, ఖాజ, లక్ష్మన్న, వీరేంద్ర డిమాం డ్ చేశారు. సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు.

గోనెగండ్లలో: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తరగతులను బహిష్కరించి ఆరగంట ధర్నా నిర్వహించారు. నాయకుడు ఆశోక్‌నాయుడు, నరేంద్రగౌడు ఫయాజ్, సతీష్, వీరన్న, రామకృష్ణ, షఫి, నందికుమార్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో మోస్తరు వర్షం


ఎమ్మిగనూరులో కురుస్తున్న వర్షం

ఎమ్మిగనూరు: పట్టణంతో పాటు గ్రామాల్లో సోమవారం మోస్తరు వర్షం కురిసింది. కొన్ని రోజులుగా అడపాదడపా చిన్న పాటి వర్షాలు కురుస్తున్నప్పటికీ రైతులు సాగు చేసిన పంటలకు ఆ వర్షం ఏ మాత్రం సరిపోవడం లేదు. అంతేగాక పగలంతా ఎండ తీవ్రత ఉంటంతో పైరు వాడుముఖం పట్టింది. సోమవారం సాయంత్రం కురిసిన వర్షంతో పంటలకు ఉపశమనం లభించినట్లైంది. వర్షాలు వారంపాటు కురిస్తే వంకలు, వాగులు, చెరువులు నండే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.

'గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత'


గోనెగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ఈవోఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు

గోనెగండ్ల: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత అందరి బాధ్యత అని ఈవోపీఆర్డీ సందీప్, సతీష్, జిల్లా రీసోర్స్ పర్సన్ జేమ్స్, రవిచంద్ర పేర్కొన్నారు. సోమవారం గోనెగండ్లలో ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందవరం, గోనెగండ్ల మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్డీ, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. చెత్త నుంచి సంపద తయారీపై ఈనెల 21నుంచి 26 వరకునాలుగు మండలాల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోనెగండ్లలో డంపింగ్‌యార్డును పరిశీలించారు. అంతకముందు అధికారుల ఆధ్వర్యంలో గ్రామంలోని వీదుల్లో ర్యాలీ నిర్వహించారు.